
జ్ఞాన యోగం

కైవల్య నవనీత సార సంగ్రహము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్ధికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ వేంకట రంగానంద సద్గురుభ్యోనమః.

కైవల్యనవనీతసారసంగ్రహము.

ఇది,

కర్నూల్ నివాసులగు పోకల నారాయణస్వామినాయుని వారిచే

రచియింపబడి, వారిశిష్యుడగు

పాణెంతల్ బారాసంగుడే నివసించొంది,

———:O:———

మహాత్ములగు నిగ్రంథినిష్ఠశిష్యులైన రంబ్యాల్

నివాసులగు నిజానంద ఆశ్రములచే పరిశోధింపబడి,

ఆకంటిస్వరం

బి. మునిస్వామినాయుడు అను నన్ను,

స్వామి విలాస ముద్రాక్షరశాలయందు

ముద్రించి ప్రచురింపంబడియె.

మొదటికూర్పు 1,000 కాపీలు.

పోకల నారాయణస్వామినాయుడు.

1908 సంవత్సరం నవంబరు నెల

వెల రు. 1-0-0.

శ్రీ వేంకట రంగానంద సద్గురుభ్యో నమః.

కైవల్యనవనీతసారసంగ్రహము.

గణపతిస్తుతి.

ఉ॥ శ్రీగణనాథు వేదపరిశిష్టగుణైకసనాథు సంతతం । బాగమకోటిపూజ్యు
సముదంచిత తత్వకథైజ్యజ్ఞానసం । యోగనియోక్తృనేత్రికరణోద్ధతి
గొల్చెద దంతవక్త్రునిం । తేగురుభక్తికారణమతీశ్వరమైక్య సదుక్తి
రక్తినిన్ ॥

గురుస్తుతి.

ఉ॥ వంకరలేనినిత్య నిరవద్యనిజామల శుద్ధసత్వరూ । పాంకురమైనజ్ఞాన
విభవాభ్యుదయంబుగబుట్టినాకుని । శ్శంకశివైక్యబోధను వెసన్గనునట్టి
మతిన్నిగున్చశ్రీ । వేంకటరంగదేశికు నవీనపదాంబురుహంబు బూ
నెదన్ ॥

ప్రతిజ్ఞ.

మ॥ మును వేదాంతరహస్యమండలముఁ గంబూరంగనాథ్యుల్ సనా । తన
ధర్మజ్ఞులుగూర్చి పేర్చిరిటఁ దత్తాత్పర్యసంతృప్తినే । పునసేనీనవనీతసార
మురసస్ఫూర్తిప్రబంచింతు వే । కొనుడీసారరహస్య వేదులుముముక్షు
లు జన్మజాడ్యంబరన్ ॥

గర్వభంగ ప్రసంగము.

మ॥ జగతిన్నాకెనదైనకొండొకడు సద్జ్ఞానిప్రథన్దత్వావి । ద్యగనాకూరక
సర్వమేననడు వేదాంతంబువాక్కుల్ గ్రిమ్చ్చమేలుగ భూమిన్వహించు శేష
ఫణిచెల్వొంజూచి వర్షర్తువం దగుకర్తంబుల నెఱ్ఱియెత్తునటు మన్నుం
గాదె తర్కింపఁగన్ ॥

—(*) వైరాగ్య ప్రకరణము. (*)—

(పీఠిక.)

ఈ గ్రంథకర్త తానుబొందిన నిరతిశయానంద సాక్షాత్కార స్వానుభూతి ప్రత్యక్షమును ముముక్షులు కరతలామలకముగ దెలసి దానినిత్య తృప్తినొందుటకు గృపచేసి వైరాగ్య ప్రకరణము, ముముక్షు ప్రకరణము, ఉత్పత్తి ప్రకరణము, స్థితి ప్రకరణము, ఉపశాంతి ప్రకరణము, నిర్వాణ ప్రకరణము, అనంబరగు షట్ప్రకరణంబులచేత బ్రకాశించు నీగ్రంథము ను రచియించుట కారంభించి, పూర్వజన్మ సంస్కారఫలముచేత కించిదావరణ విలక్షణముబొంది యాత్మానాత్మ విచారణచేయ నుద్దేశించి వచ్చు శిష్యునకు బ్రపంచవైరాగ్య ప్రకరణమును బోధించుచున్నారు.

శ్లో॥ దేహఏవాత్మవిజ్ఞేయో । భోగప్రాప్తిస్తునిర్వృతిః ।
శరీరాపేక్షయామర్త్యా । మృతానాయాంతివిష్టపే ॥౧॥

మోహమేతాదృశంహిత్వా । ముక్తిమిచ్ఛంతియేనరాః।
తేధికందేవసదృశా । శాంతదాంతసమన్వితాః ॥౨॥

శ్లో॥ ఉత్పత్తిస్థితిలయాస్సంతి । మర్త్యానాంత్రిదివౌకసాం ।
ఏతేషుత్రిషుకాలేషు । దుఃఖయేవసుఖంనహి ।
అజ్ఞానాదేవంజీవస్యసంప్రాప్తావిషయానపి ।
ఉజ్ఝిత్వాశ్రీగురుంధ్యాత్వాసాహాయ్యంప్రాప్యసద్గురోః ।
ప్రసాదేననరోముక్తోభవరోగాన్వివర్జయేత్ ॥

—(*) వీనికి వివరము. (*)—

ప్రశ్న. దేహమేయాత్మయా ? బహిరంతరముననితరాత్మలేదా ?

ఉత్త. కరణములుండుటచేతనే దేహమేయాత్మయనిచెప్పకూడదు. బహిరంతరముననితరాత్మ వేరులేదు.

ప్రశ్న. మనస్సొకటియేకాని యితర కరణము లెవ్వియునులేవు. భోగములయందు స్త్రీసంయోగమేముక్తి, వారిసర్వదా మననము చేయుటయేవిద్య, సర్వకాలసర్వావస్థలయందు వారి విచారమువలని శరీరము శుష్కించుటయేతపస్సు, ఎల్లప్పుడు వారితో సరససల్లాపములు సలుపుచుండుటయే జీవన్ముక్తి, సదావారలకు నాలింగన సుఖలోలాయమానుడుగా నుండుటయే విదేహముక్తి, వారు ధరియించియుండు పుష్పసుగంధవాసనల నాఘ్రాణించుటయే స్వర్గభోగము, వారియధరపానమే యమృతపానము, యిట్టి సౌఖ్యములకు వేరైనవాడు నరకమునుబొందును, మఱియు గిట్టువారు పుట్టుటయే లేదు, అట్లుపుట్టినయెడల పూర్వపు వివేకమిపుడుండవలెను, ఆవిధముగా లేనందున దేహమే యాత్మయనియు, భోగమేమోక్షమనియు, గిట్టువారు మరల పుట్టరనియు, వచియించుటయే యదార్థమగునుగదా ?

ఉత్త. అది భ్రాంతిసుమా "సత్యంవదధర్మంచర స్వాధ్యాయాన్మామరః" అను న్యాయముండుటవలన సత్యములాడుచు ధర్మమార్గ ప్రవర్తకులైయుండవలయును. ఆమార్గము నవలంభింపక పశుపక్షులవలె వివేకశూన్యులై జిహ్వోపస్థ తత్పరులై వృథాకాలయాపనము చేయువారికి నరకమేగాక మోక్షముసిద్ధించనేరదు. అయితే మనము మృతినొందినవెనుక మనకుండు స్థలమెయ్యది ? మన

మెచటినుండి వచ్చిన వారము మనగతి యేదియని విచారించి గ్రహించక బుద్ధి శూన్యులై యుండుటయే యిట్టి యనర్ధములకు హేతువగును.

ప్రశ్న. అదియే ప్రకారము?

ఉత్త. దేహమే వివేకముగల యాత్మయని చెప్పెడి పక్షమున దేహముండు పర్యంతము వివేకముండవలయును, ఆలాగు కనపడదు. దేహము నశించినపుడు వివేకవంతమైన ప్రాణము దానిని విడిచి పోవుటచేత దేహములోని జ్ఞానస్వరూపుడైన దేహితా నొకడున్నాడనియు వాడు యీ దేహమును విడిచి యన్యదేహమునకు బోవుటవల్ల యీదేహము నిశ్చేతనమగు శవమైపడి యున్నదనియు, దేహమాత్మకాదనియు, జడమనియు, గ్రహించి సందేహమును తొలగించుకొనవలయును.

ప్రశ్న. స్త్రీభోగమే మోక్షమా ?

ఉత్త. అది మోక్షముకాదు.

ప్రశ్న. అది యేలాగు మోక్షముకాదు ?

ఉత్త. మలమును భుజియించుటకిచ్ఛయించి సంచరించు సూకరము తదితరులచే విసర్జింపబడిన యశుద్ధముల భక్షణమొనరించి ఉష్ణముచే తపింపుచు దారిలోని జలదారి బురదనుజూచి యందులో బడి పొరలి యాయశుద్ధ జలమున్ద్రావి నిజపరితాపంబును బాపుకొనిసుఖించుచుండునట్లు మూఢుడైనవాడు రక్త, మాంస, మల, మూత్ర, శోణిత, దుర్గంధములచే నిండి యనేక జన్మసంచితములగు పంచమహాపాతకముల నొకటిగాజేర్చి బ్రహ్మసృష్టించిన స్త్రీయంత్రమునుజూచి సుఖమనిభ్రాంతినొంది యాస్త్రీయధరపానం

బొనర్చి, స్తనరూపంబులగుమాంసఖండంబులకానక్షుద్ర యశుద్ధ యుక్తంబులగు దానిపాదంబుల కన్నుల నెత్తుకొని దానియోని కూపంబునంబడి, సదా యిదియే సుఖకరంబని యెంచి రమించు చుండును. పరిశుద్ధమైన మోక్షేచ్ఛగలవారలు శుద్ధుడు నిత్యుడు నగు పరమేశ్వరానుగ్రహమునొంది దాసోహమ్మని బిరుదువహిం చిన విజ్ఞుల నవలోకించి పూజించుచు వారివలన నిత్యసుఖదాయ కంబగు మోక్షసాంబ్రాజ్య సుఖమును బొందుదురు. ఆప్రకారము గా భోగముమోక్షమనివచింపగూడదు.

మరణమునొందినవారు పునర్జననము బొందుచున్నారను నదియే నిశ్చయము.

ప్రశ్న. అలాగుమృతిజెందినవారికిపునర్జన్మమే ప్రకారముగావచ్చుచున్నది?

ఉత్త. జాగ్రదవస్థయందు మనోరాజ్యముజేయునపుడు జీవుడుపేక్షించు పదార్థములు జాగ్రదవస్థనువిడచి స్వప్నావస్థయందు నిక్కముగా జూచి యనుభవించు రీతి యీజన్మములోని యాశక్తిలోనగు వా సనలేమరణానంతరము పునర్జన్మమునకు కారణభూతములై యందు కుదగిన స్థూలశరీరములను మరలధరించి వానిననుభవింపవలసినద వశ్యకమగును.

ప్రశ్న. మృతిజెందినవారు మరల నుద్భవించుట నిశ్చయమైతే పూర్వజన్మ జ్ఞానమిపుడుండవలయునుగదా?

ఉత్త. పూర్వమందు గతించిన పుత్రమిత్ర కళత్రాదులను జననీజనకులు స్వప్నావస్థయం దగుపడేకాలమందు వారలతో యదార్థముగా సం భాషించుచున్నపుడు మెవరును యిది మిథ్యయని యెందుకు దెలి సికొనలేదు! జాగ్రదవస్థలో వీరుమృతిజెందిరని యెరిగియుండిన

జీవుడే స్వప్నములో నిజమనియే వీక్షింపుచున్నాడు. గాని జా
గ్రదవస్థలో జరిగినకార్యములను విస్మృతిజెందుచున్నాడు.
ఈకారణముచేత గిట్టినవారు మరల పుట్టినను పూర్వజన్మవృత్తాం
తము యీ జన్మమందు కనపడదనునదియే నిశ్చయము.

ప్రశ్న. అలాగు కనపడకుండుటకు కారణమేమి?

ఉత్త. ఈజీవుడు స్థూలదేహముతోకూడి జాగ్రదవస్థయందు యింద్రియ
వ్యవహారములను జరిపి స్వప్నావస్థయందు స్థూలదేహమును వద
లి సూక్ష్మదేహమును అవలంభించినందువల్ల పూర్వావస్థ యం
దుండిన జ్ఞాపకములు స్వప్నావస్థయందగుపడుటలేదు. ఇదే ప్ర
కారముగా సప్తవిధములైన జన్మములందుండిన జ్ఞాపక శక్తులొక
శరీరమువిడచి మఱియొక శరీరమును ప్రవేశించు నపుడు జీవుడు
మరణావస్థలోబడు కష్టములచేత పూర్వజన్మజ్ఞానమును బొంద
లేడు. అట్లు బొందకున్నను పైకారణములనుబట్టి గతించినవా
నికి పునర్జన్మమున్నదనియే సిద్ధాంతమని యంగీకరించబడినది.

ప్రశ్న. అయితే కొందరు దేవభోగములనుగురించి యాగాది కర్మములు
జేయుచున్నారే అందుచేత సుఖములేదా?

ఉత్త. ఆదేవజన్మమునందును సుఖములేదు. ఏలాగనిన దేవయోనిలో
న్మించుసమయమందును దుఃఖముగలదు. జన్మించు కాలమందు
దుఃఖము స్థితిసమయమందు బ్రహ్మాదిదేవతలకున్ను ఋషీశ్వరుల
కున్ను సంభవించు యన్యోన్యశాపములచేతను ఒకరి భార్య నొక
రపహరించుటచేతను రాక్షసులు తమభోగభూమిని యుత్పాతనచేసి
కొనికొట్టి తరిమివేయుదురనే భయముచేతను దుఃఖములేతప్ప
కించిదపి సుఖములేదు. మరణ కాలములో పూర్వము చేసి

యుండిన యాగాదికర్మములచేత ౭౧ చతుర్యుగములానంద భోగ మనుభవించి తీరినపిదప అచ్చటయుండు దేవతలచేత పెట్టి త్రోయబడి నక్షత్రములై తలక్రిందుగా భూమిమీదనుండిపడినపుడు యీయానందమును విస్మృతి జెంది యనిత్యముగాబోవుటచేతను, పిమ్మటయుద్భవించుకాలములో పూర్వము పశుబంధనముఁ జేసిన పాప కర్మములచేత భువిలో నెట్టులు, క్రిములుగా జన్మించుటచేత దుఃఖము నుననదియే నిశ్చయము.

ప్రశ్న. మనుష్య జన్మమున సుఖములేదా ?

ఉత్త. ఈమనుష్యయోనులనుండి జన్మించుకాలమునందు జననియొక్క గర్భమునందు కట్టువడి ఆమెయొక్క మల, మూత్ర, క్రిములచేతను, జఠరాగ్నిచేతనుతపించి తల్లి యన్నపానాదులు తృప్తిగా భుజించియుండినపుడు దేహముసళియుటచేత శ్వాసముధారాళముగా విడుచుటకు కష్టపడుటచేతను ఆజననిభుజింపని యపుడు కలుగబడు జఠరాగ్నివలన దహింపబడు ప్రయాసముచేతను, ప్రసవకాలమునందు ప్రసూతవాయువుచేత త్రోయఁబడి గానిగెలోజిక్కిన యిక్షుతిలలచందంబున యోనిద్వారముగుండాసన్నమై పర్వతము మీదనుంచి తలక్రిందుగ త్రోయబడురీతి భూమిమీద శిశువుగాబడుటచేత దుఃఖము స్థితికాలమునందు శిశువుపర్వములో గ్రహదోషములు పక్షిదోషములాదిగాగల వానిచేతను, బాల్యావస్థలో కర్ణవేధజ్వరమాదిగాగల వ్యాధులచేతనొందు కష్టమునలన విద్య మొదలయిన కర్మలచేతను, ఉపాధ్యాయులు మొదలగువారు కలుగజేయు కష్టములచేతను, కౌమారపర్వములో ధనధాన్యములు సంపాదించవలెనను పెద్దవాంఛ మొహములచేతను, అధిక

ధనార్జనకు విఘ్నములు సంప్రాప్తమౌటచేతను విషయ భోగే
చ్ఛలచేతను, అహంకారముండుటచేతను, విద్యాభ్యాసము చేయ
కుండుటచేతను. “ విద్యావివాదాయధనంమదాయ। శక్తిఃపరే
షాంచనిపీడనాయ । ఖలస్యసాధోర్విపరీతమేతత్ । జ్ఞానాయదా
నాయచరక్షణాయ ” అను న్యాయమువలన విద్యనభ్యసించుట
జ్ఞానోదయ ప్రాప్తికొరకేగాక కుతర్కములవలన క్లేశసంప్రాప్త
మౌటచేతను, మఱియు, “ అంగంగళితం ఫలితంముండందశనవిహీ
నంజాతంతుండం। వృద్ధోయాతిగృహీత్వాదండంతదపినముంచత్యా
శాపిండం ” అను న్యాయమవలంబించి వృద్ధావస్థలోకూడా శరీర
మంత గళితమైనను శిరస్సంత తెల్లనివెంట్రుకలచేత నావృతమైనను
దంతములంతవదలినను దండహస్తుడై సంచరించినను “ ఆశాశా
పరమందుఃఖం ” బను న్యాయరీతిని అత్యాశవర్జించ కుండుటచేత
ను అనేకవ్యాధు లుద్భవించుట చేతను పుత్రమిత్ర కళత్రాదులకు
రోగములువచ్చుటచేతను దుఃఖము. ఇదియునుగాక ప్రాణాధార
ముగానుండిన పుత్రుడు మృతిజెందిన సమయములో గృహము వి
రిగిపడుట, కృషిచేయు వృషభములు మృతినొందుట, ఋణమి
చ్చినవారడ్డగించుట, యెప్పుడురాని బంధువులువచ్చుట, గేహమం
దు వకకాసైనను లేక యితర సదనమందప్పుడుగుట, వారలివ్వ
కుండా పూర్వము ఋణమిచ్చిన వారలాటంకపరచడము. ఈప్ర
కారము నానావిధములైన కష్టములచేతను, జలములో ప్రతిఫలిం
చిన చంద్రుడు వాయువుచేత చలించు చందంబున కష్టసంప్రా
ప్తమౌటచేతను, దుఃఖము, మరణకాలమందు వాత, పిత్త, జ్వర,
క్షయ, గుల్మ, శూల, మొదలైన యనేకరోగములచే వ్యాప్తమై

యంతఃకరణము శిథిలమౌటవలన కాలయమునివీక్షించిన కైనడివ చ్ఛుభయములచేతను ఊర్ధ్వశ్వాసములచేత శ్రమజెంది శ్లేష్మము లోకట్టుబడి ఆయాసమైన ప్రాణప్రయాణకాలములో ననుపడుదుః ఖములచేతను ఆవిధమున ప్రాణగమనసమయమున అజ్ఞేయునదిలో ను నరకములోను తప్తపాషాణములయందును; అసిపత్రవనములో ద్రోయబడి యమభటులచే శిక్షింపబడిన యాతనవల్ల దుఃఖము. ఈ రీతిగా దేహమానుషములైన ద్వివిధజన్మములుగలవారికే క ష్టమైతే జ్ఞానహీనములగు పశుపక్షిస్థావరాదులు దుఃఖసముద్రము లో మునిగి పాపకరమైన నరకములో బడుకష్టమింతయని వచించు టకు సాధ్యముకాదు. గనుక పునర్జన్మము రాకుండాపుండేమార్గమే దో దానినివిచారించి తెలిసికొనవలసినది యవశ్యకము. ఇందుకు వాక్యము, " పునరపిజననం పునరపిమరణం। పునరపిజననీజఠరే శ యనం । ఇహసంసారేబహుదుస్తారే । కృపయాపారేపాహిమురా రే " గనుక జననమరణరహితమైన పరమాత్మానుసంధానమార్గ విచారతత్పరుడౌట యవశ్యకము.

ప్రశ్న. విచారించి తెలుసుకొనుమార్గమేది ?

ఉత్త. నేను, నాది, యనుబంధములు విడిచెనేని జీవత్వం నశించును. ఈ నేను, నాది, యనుబంధములే జీవస్వరూపము. ఈరెండు వి ధబంధనములలో ముందు నాదియను బంధము విడువవలెను.

ప్రశ్న. అదియేది ?

ఉత్త. భార్య, బిడ్డలు, గృహము, భూమి, ధనము, ధాన్యము, నాదియని యభిమానించుట ఆత్మకు స్వభావముకాదు. అది యజ్ఞాన మోహాంధకారబుద్ధిచేత వచ్చినది.

ప్రశ్న. వానికి వివరమేమి ?

ఉత్త. భార్యయనునది, వక తల్లితండ్రులకు పుత్రికయైయుండుటయును, నీవొక జననీజనకులకు పుత్రుడుగానుండుటయును, భార్యదేవ్వారు, నీదియేవ్వారు, అని యీలాగు వేరుగానుండుటచేత ఆది నాభార్య యని నీకుసత్యమైనబుద్ధిరానచ్చునా, ఆభార్య నిన్నుత్యజించి పోవుచున్నది; నీవు దానిని విడలుచున్నావు; గనుక ఆదినీకు స్వాంతముకాదు. అట్టిభార్యనునాదియని చెప్పకూడదు. మఱియు బిడ్డనునాదియని చెప్పుచున్నావే ఆబిడ్డను నీవు కలుగజేసినావా లేక నీభార్యకలుగజేసినదా, లేక యితరులవల్ల కలిగినదా, యీప్రకారము వీరియెవరిచేతను కలుగజేయబడని శిశువును వృథాయాసించుట భ్రాంతియే, యిదిగాక స్వప్నావస్థలో వంధ్యశిశువు ప్రసవించినట్లైవడి యింద్రజాలుడు తనవిద్యను చూపించుటవలె బ్రహ్మసృష్టివల్ల వీరియిరువుర మధ్యనొక శిశువురీతి నగపడినదానిని నాబిడ్డయని యెట్లుచెప్పవచ్చును. వీధిలో గనబడు శిశువును నా బిడ్డయని యెవడుచెప్పును. దానివలె బ్రహ్మసృష్టివల్లవచ్చిన బిడ్డ తప్ప నీబిడ్డకాదు గనుక బాలను నాదియని చెప్పుట యుచితము కాదు. అలాగే గృహద్వారభూమిధనధాన్యాది సంపత్తులు సర్వమును. నీజనకువల్ల నార్జించబడినందువల్ల వివేకముచేత విచారించునపుడు నీవతనికి బిడ్డకానందువల్ల. నీవు వీనినాదియని నుడువుట యవశ్యముకాదు.

ప్రశ్న. ఆప్రకారముకాదు నేనేకష్టపడి ద్రవ్యముసంపాదించి ఆద్రవ్యమువలన గృహభూమిమొదలగు వానిని సంగ్రహించినానే ?

ఉత్త. ఆలాగైనప్పటికి ఆద్రవ్యములు నీవికావు.

ప్రశ్న. అదియేలాగు ?

ఉత్త. ద్రవ్యమంతయు రాజులకు స్వంతమైనందువలన ఆద్రవ్యములు కూడా నావియని చెప్పుటతగదు.

ప్రశ్న. ఐతే భార్య సంతానము ద్రవ్యములనెడు ఈషణత్రయములు నాది కాదనినను, ఈదేహమైనా నాదియని చెప్పవచ్చునా ?

ఉత్త. ఈదేహమునీది కాదు. నీవుఈదేహమును ఈశ్వరునివద్ద కార్యార్థముగాతీసుకొని వచ్చినావు.

ప్రశ్న. అదియేలాగు ?

ఉత్త. దీర్ఘకాలముగా జన్మించుట మృతిబొందుట ఈలాగైనదుఃఖములజెందితిర్యగాది స్థావరములుగాబుట్టి శ్రమజెంది ఆప్రయాసనుంతయు కించిద్వివేకముతో దెలుసుకొని ఈశ్వరునిగూర్చి ఈజన్మసాఫల్యమౌటకు నాకుమనుష్యశరీరము దయచేయవలయునని ప్రతిజన్మమందపేక్షించినందుచేత నీ ఈశ్వరుడు దయచేసి ఈమనుష్యశరీరమునిచ్చి నన్నుగూర్చినిష్కామ్య తపముచేసి నాయొక్క చరణసుఖముబొందుమని యాజ్ఞాపించియున్నాడు.

ప్రశ్న. ఆప్రకారమైతే ఎవ్వరున్ను యెందుకు ఆకారణమును దెలిసికొనలేదు ?

ఉత్త. గర్భమునందు కట్టుబడియుండినందుచేత జన్మించుకాలమందు ప్రసూతవాయువు త్రిప్పిత్రోయుటచేతను యోనిద్వారమిరుకు మొదలగు బాధలచేతను, ముందుండిన తలంపంతయు ఈజీవుడుస్మృతి జెంది కొంతకాలము కార్యార్థమీశ్వరునివల్ల తీసుకొన్న పాంచభౌతికమైన శరీరమును దానినిసత్యబుద్ధిచేసుకున్నందుచేత యెవ్వరును ఆకారణమును దెలిసికొనలేరు.

ప్రశ్న. ఐతే కార్యార్థమనుటకుపమానమేలాగు?

ఉత్త. ఒక పురుషు డొకకార్యమును చేయుటకు నుద్దేశించి ప్రక్కయింటివానివద్ద వక కత్తిని కొన్నిదినములు పుచ్చుకొనుటకుగాను తీసికొనివచ్చి తక్షణమే ఆకత్తిపైనవుంచబడిన ప్రియమోద ప్రమోదముచేత పరులది, యనునదిమఱచి స్వంతముగ వెత్తుంచుకొని దానివల్లతానుదలచినకార్యములను నెరవేర్చుకొనకవుండెను. అట్లుండగా కొన్నిదినములకు తర్వాత కత్తినిచ్చినవాడు శీఘ్రముగా వచ్చి తనకత్తినియ్యమని యడుగ వీడువానికత్తియనునదిన్ని తాను పరులదితీసికొనివచ్చినదిన్ని మఱచి తర్కించు సమయములో వాడుకోపముచేసుకొని వీనినికొట్టి కష్టపెట్టి కత్తినిలాగుకొని పోవుచున్నాడేగాని కత్తినివిడచిపోజాలడు. అప్రకారముగా నీవు ఈశ్వరునివద్ద యనేక జన్మములనుండీ వినయముగా నడిగి ఎరవలుగా తీసుకొన్న ఈ శరీరము నిపుడుబడిన ప్రసవమూర్ఛచేత విస్మృతిజెంది నేను, నాది, యనుసత్యబుద్ధిని స్వీకరించియున్నావు. ఇక నియమప్రకారము ఎరవలుగా యిచ్చిన వారువచ్చితీసుకొనిపోదురు. అపుడు పూర్వమువలెనే తిర్యగాది స్థావరముగా జన్మించి అయాసముజెంది ఆగమనము పూర్వముశరీరముండునపుడే సమీపాచీనతపమొనరించి మోక్షము బొందనైతినేయని దుఃఖించుచు నిలచియుండవలెనేకాని వేరేమియులేదు.

ప్రశ్న. అయితే పూర్వమువలెనే ఎరవలుతీసుకొనివచ్చి విస్మృతిజెందక మోక్షము బొందవచ్చునా?

ఉత్త. పునః ఈమనుష్యశరీరము నెత్తుట అరుదు.

ప్రశ్న. అది యేలాగు?

ఉత్త. ముందు కత్తిని ఎరవలుగాతీసుకొనివచ్చి తానుతలంచినకర్మను సంపూర్ణముచేయక, కత్తినిచ్చినవాడువచ్చి యడుగుకాలమందు తనస్వాంతమని తర్కముచేసినది విస్మృతిజెంది పునఃవానిసమీపమునకుబోయి యడిగిన హాస్యగాడని కొట్టి త్రోసి విడుచునేతప్ప యెప్పటికినికత్తినిమరల నివ్వడు. ఈరీతిగా ఈశ్వరుడు ఎరవలుగానిచ్చిన దేహమును నీవు, నేను, నాది, యనియభిమానించి యజ్ఞానముచేత అబద్ధము, హత్య, చోరత్వము, మద్యపానము, కామము, యీపంచమహాపాతకములలో మునిగి తిర్కించుచుండుటచేత మరియొకసారి ఈశరీరము చిక్కుటదుస్తరముగాన ఈశరీరము వివేకము, యీరెండువుండినపుడే ఎరవలుసొత్తని తెలిసి దేహాదిప్రపంచములోనుండు యభిమానములను వదలి నిష్కామ్యతచే మోక్షముబొందవలెనని తెలియుము.

ప్రశ్న. అయితే నేను, నాది, యను యభిమానము లేనియెడల వ్యవహారములంతయు నిద్రించువాని హస్తములోని ద్రవ్యముజారినటువలె జారిపడిపోవును గనుక యభిమానముండనిమ్ము అందువల్ల హాని యేమి?

ఉత్త. ఒక గృహస్థుడైన బ్రాహ్మణుడు భార్యతోడ వారణాసి యాత్ర బోవనుద్దేసించి యన్యగృహమందు కాపురముండు నొక బీదబ్రాహ్మణునిపిలిచి మేము వారణాసి యాత్రజేసివచ్చుపర్యంతము మీరు బాడుగలేక మాగృహములో కాపురముండి గృహపశ్వాదుల బదిలముగాసుంచుకొని మేము వచ్చినతోడనే మావద్దొప్పగించితివేని మాసమొకటికి యొక వరహా సంబళము యిచ్చెదనని చెప్పి యాబీదబ్రాహ్మణుని కాపురముంచి కాశ్యాదికన్యాకుమారిపర్యం

తము స్థితిదేవాలయపుణ్యస్థళ, తీర్థ, నిధుల, గ్రమముగా సవలో కించి కొన్ని దినములు గడచినపిమ్మట తనగృహమునకు భార్యతోడవచ్చి చేరినాడు. ఆబ్రాహ్మణుని వీక్షించి కాపురమున్నటువంటి బీద బ్రాహ్మణుడు మీ రెవరని యడుగ మేము నిన్న యీదినములో గాపురముంచి కాసియాత్రకుపోయిన వారము గదా యిపుడు మేము వచ్చిచేరినాము గాన మాగృహ పశ్వాదులన్నియు మాకప్పగించినీసంబళము తీసికొని పొమ్మనియడుగగా ఆవాక్యము విని కోపముచేసి గృహమనునది యెక్కడిది, కాపురము కూలికి పెట్టిపోవడ మనునదియేమి నీకేమైనా ఫున్మదావస్థయైనదాయని, ఘంటాఘోషముజేసి నీవుపూర్వమే యీగృహము విక్రయించి పోయినావే దానికి విక్రయసాధనమున్నదని యభిమానించి తిక్కించి సంభాషింప దానిని విని కాసియాత్ర జేసినవారు న్యాయస్థళమునకుబోయి మొర పెట్టగా యామొరనువినిన న్యాయాధిపతులు వంచకత్వముచేసిన బీద బ్రాహ్మణుని పట్టుకొరమ్మని పిలిపించి నీతడా న్యాయాధిపతుల వీక్షించి వీరు యాత్రకుబోవు సమయమందు విక్రయించి పోయినారే కాని నన్ను కాపురముంచి పోలేదని తప్పుసాధనచూపింపగా దానినిచూచిన న్యాయాధిపతులు దీనికి సాక్షిముఖాంతరము కావలెనని ప్రక్కయింటివారిని పిలుపించి మీకు యీసంగతి తెలుసునాయని యడుగ వారు న్యాయాధిపతి నవలోకించి వీనిని గాపురముంచి వెళ్ళినారేగాని గృహము విక్రయించలేదని చెప్పినారు దానిని వినిన న్యాయాధిపతులు ఆ కపట బ్రాహ్మణుని బట్టి కారాగృహములోనుంచి నీవు నిత్యమూ తుఫ్రగా నొకరిద్రవ్యము నపహరించు కొరకు తప్పుసాధనమును సృజించి

సందువల్ల • నీకధికమైన యపరాధము విధింపబడినది. ఈవిధించిన యపరాధము ద్రవ్యవస్తువులు చేరు పర్యంతము కారాగృహములో నుండి యాజ్ఞాపించిన వడ్డీకిగాను చేర్చబడునని న్యాయాధిపతులు తీర్మానించిరి. ఆ ప్రకారముగా దేహాదిప్రపంచ వ్యవహారములో నెవరికైనను నాదియని యభిమానముండెనేని మూలద్రవ్యమైన మోక్షఫలము చెడి వడ్డియైన నిత్యస్వానుభవముస్ను పోయినదా దుఃఖములోనే మునిగియుందురు.

ప్రశ్న. అయితే అభిమానము దొలగు విధమేమి ?

ఉత్త. శరీరమాదిగాగల యంతర్బంధనములను ఈషణాత్రయములైన బాహ్యాబంధనములన్యములని దెలసి వానిలోనేను, నాది, యనే యభిమానములు విసర్జించి నీనిని మనకు ప్రారబ్ధమనునది క్రమముగాతొలగించు ననేది సందేహములేదు. ఇది అంతయు స్వప్నములో కన్నవస్తువులవలె యగునని తలంచి వానిలో ఆగామి కలుగకుండా బ్రహ్మధ్యానమందను దినమభ్యసించుటయే యభిమానము దొలగుమార్గము.

ప్రశ్న. అభిమానము లేకుండా యనుభవించుట యేవిధము ?

ఉత్త. చింతపండు బొబ్బడకై వడి తామరదళమందు నిలచిన జలంబుభంగి బురదలోనుండు కుంభకారక్రిమివలె నేను, నాది, యనుబంధములంటి యంటక వేదాంత శాస్త్రమును సద్గురుమూలముగా శ్రవణాదులవశ్యము చేయవలసినది సిద్ధము.

(*) వైరాగ్యప్రకరణముసంపూర్ణము. (*)

॥ ముముక్షుప్రకరణము.

పూర్వము చెప్పిన ప్రకరణమువల్ల దేహాది ప్రపంచ మనిత్యమని యు దేహి ఒకడే నిత్యమని యొక విధముగా తెలసినశిష్యునకు మోక్షాపేక్ష కలుగునటుల ఈడిగువ ముముక్షుప్రకరణము చెప్పుచున్నాడు.

శ్లోకః॥ సద్గురోః కరుణాదృష్టేః। శాస్త్రాభ్యాసవిచారతః। నిత్యసత్య ప్రవ
త్తస్య। జాయంతే శ్రవణాదయః। శ్రవణాదేస్సముద్భూత। స్త్వను
బంధచతుష్టయః। చతుర్భ్యోప్యనుబంధేభ్యో। మోక్షాపేక్షప్రజా
య తే। అన్వేషయ తశ్శిష్యస్య। స్వయమేవాగతో గురుః॥ తాదృశం
గురు ముద్వీక్ష్య। నమస్కృత్య సుమానసః। ఇమంమాయావృతం
మాతః। పంచకోశైః ప్రవేష్టితం॥ మాంపాహి కృపయాస్వామిన్।
మాయాదీన్‌పరిహృత్యచ। అపృథగ్దేహ్యోపదేశ। మేవంసంప్రా
ర్థ్యభక్తిమాన్॥ ఉపదేశయిత్వాభ్యాత్రం। తర్తుంసంసారవార్నిధిం॥
శాంతోదత్త్వాజ్ఞానదీక్షాం గురుణాప్రయతీకృతః॥

—(*) పీటికివివరము. (*)—

ప్రశ్న. నద్గురువువల్ల శాస్త్రశ్రవణ ముద్భవించుటకు పూర్వమందు చేయ
వలసినకార్యమేమి?

ఉత్త. అనుబంధ చతుష్టయములను సంధానము చేయవలయును.

ప్రశ్న. అనుబంధ చతుష్టయములెవ్వి?

ఉత్త. అధికారవిషయము, సంబంధము, ప్రయోజనమను నాలుగు శా
స్త్రారంభమునకు ఫలముగనుక నాలుగు అవశ్యకము.

ప్రశ్న. అదియేలాగు?

ఉత్త. శాస్త్రారంభము చేయుపురుషునకు ఫలలక్షణము గానుండుటయే ప్రయోజనము. ఆప్రకారము ప్రయోజనము లేనియెడల యొకరి దానిలోనైనా ప్రవృత్తియుండనేరదు.

ప్రశ్న. ఈశాస్త్రమున కధికారెవరు?

ఉత్త. సాధనచతుష్టయ సంపత్తిగలవాడును, యుక్తియుక్తుడును, విద్వాంసుడును, మేధావియుగానుండు పురుషుడే అధికారి.

ప్రశ్న. విషయమననేమి?

ఉత్త. జీవబ్రహ్మైక్యముగా నుండే చైతన్యమే విషయము. మరియే స్వరూపమును సకలవేదోపనిష దర్థముల బ్రతిపాదించుచున్నవో అద్దియే విషయము.

ప్రశ్న. సంబంధమననేమి?

ఉత్త. యిప్పుడు చెప్పబడిన జీవబ్రహ్మైక్యమైన వస్తువునకున్ను, యావస్తువును బ్రమాణముగాఁ జెప్పు శాస్త్రమునకున్ను అభేదముగా నుండుటయే సంబంధము.

ప్రశ్న. ప్రయోజనమననేమి?

ఉత్త. ప్రత్యేకాత్మ బ్రహ్మైక్యానుభవముఁ బొందుటయే యానందము. ఆయానందానుభవముచేత సకలసంసారబంధములఁ దొలగియుండుటయే ప్రయోజనము. ఎవడు సాధనచతుష్టయములను బొంది యున్నాడో వానికే యీప్రయోజనము సిద్ధించును. ఈనాలుగు సాధనములలో నొకటి లోపమైనను సిద్ధించదు. యీనాలుగు సాధనములు కలిగినవాడే వేదాంతవిచారమున కధికారి.

ప్రశ్న. ఈసాధన చతుష్టయము లెప్పుడు సంపాదించవలయును?

ఉత్త. శ్రవణమునకంటే పూర్వమే సంపాదించుకొని తదనంతరం శ్రవణమునకు ప్రవేశింపవలయును లేనియెడల జ్ఞానముద్భవించనేరదు.

ప్రశ్న. సాధనచతుష్టయమనగనేమి?

ఉత్త. నిత్యానిత్యవస్తువివేకము, ఇహాముత్రార్థఫలభోగ విరాగము, శమాది షట్కసంపత్తి, ముముక్షుత్వమను నాలుగు.

ప్రశ్న. ఈనాలుగు సాధనములలో నిత్యానిత్య వస్తువివేక మొకటున్న చాలదా? ఎందుకుగాను నాలుగు సాధనములు సంపాదించవలెను?

ఉత్త. ఒకటిచాలదు. ఈలోకములో శాస్త్రజ్ఞులకు నిత్యానిత్య వస్తువివేకము కల్గియుండియు, వారు విషయాసక్తి కలవారై కామ్యకర్మములు జేయుచున్నారు, అందుచేత వారికి నధికారత్వమగుపడలేదుగనుక రెండవసాధనమున్ను గావలయును.

ప్రశ్న. అధికారికి నీరెండు సాధనములు చాలునా?

ఉత్త. చాలవు. కొందరు ఋషీశ్వరులు యీరెండు సాధనములు గలిగియుండియు వారికి కోపతాపములచే మునుముందు యితరులను శపించుటవలన వారికి నధికారత్వ మగుపడలేదు. అందుచేత మూడవ సాధనమున్ను కావలయును.

ప్రశ్న. అధికారికి నీమూడుసాధనములు చాలునా?

ఉత్త. కొందరు జడముడివేసి కృష్ణాజినము కటిమందుంచుకొని యోగీశ్వరులను నామధేయము గలవారై సంసారమునుంచి వెలువడి విరక్తులుగాను, ప్రశాంతులుగా నుండువారలకు ఈమూడుసాధనములు కలిగిన్ని శ్రవణమున్ను లేచిపోవుచున్నారు. కాబట్టి వారికి నధికారత్వము కనుపించలేదు గనుక నాల్గవ సాధనము కావలసియున్నది ఈనాల్గవ సాధనములు కల్గిన వాడే అధికారి, వానికేముక్తి, అందులోనొకటి తక్కువైన ముక్తిలేదు.

ప్రశ్న. నిత్యానిత్య వస్తువివేకలక్షణమేమి?

ఉత్త. బ్రహ్మమేనిత్యము, దేహేంద్రియాది ప్రపంచములంతయు యని త్యమని శృతియు క్తియను భవప్రమాణములచే తా దెలుసుకొనుట.

ప్రశ్న. అనిత్యమనుదానిలో శృతిప్రమాణ మేది. ?

ఉత్త. ప్రళయకాలమందు దేహేంద్రియాది ప్రపంచము యాపృథ్వి లోనడగి ఆపృథ్వితనకంటే పదంతలధికమైన యప్పులోనడగి ఆయ ప్పుతనకంటే పదింతలెక్కువైన తేజస్సులో నడగి ఆతేజస్సుతన కంటే పదంతలధికమైన వాయువులోనడగి ఆవాయువు తనకంటే పదంతలధికమైన యాకాశమునందడగి ఆయాకాశజ్ఞానములో నడ గి ఆయజ్ఞానము బ్రహ్మములో నడుగుటయనునది దెలసుకొను టయే శృతిప్రమాణము.

ప్రశ్న. యుక్తిప్రమాణమేది ?

ఉత్త. పంచభూతములేచేరి భౌతికముగా ప్రతిదినము నసించునని కను గొనుటయే యుక్తిప్రమాణము.

ప్రశ్న. అనుభవ ప్రమాణమేలాగు ?

ఉత్త. జాగ్రదవస్తలో నుండిన బ్రహ్మమైన నామరూపప్రపంచములు స్వ ప్నావస్థలో నుండిన అంతర్మన స్సంకల్పముల యందు లేవు. స్వప్నావస్థలోనుండిన అంతర్మనస్సంకల్పములు సుషుప్త్యవస్థయం దు లేవు. సుషుప్త్యవస్థలో నుండిన యజ్ఞానము, ఆనందము జాగ్ర స్వప్నావస్థలలో లేవని తెలిసి చెప్పుటయే అనుభవ ప్రమాణము.

ప్రశ్న. తదనంతరము బ్రహ్మము నిత్యమని చెప్పుటకుశృతి ప్రమాణమేది ?

ఉత్త. ప్రళయకాలములో పంచభూతములున్ను పంచభూతములకు కా రణమైన యజ్ఞానము బ్రహ్మములో సైక్యమై బ్రహ్మము మా త్రమే శేషించియుండునని తెలిసికొనుటయే శృతిప్రమాణము.

ప్రశ్న. యుక్తిప్రమాణమేది ?

ఉత్త. ఈభూత భౌతికములంతయు ప్రతిదినము నశించి పునరుత్పత్తియగుటకు గారణమైన బ్రహ్మమొకటియున్నదని తెలుసుకొనుట యుక్తిప్రమాణము.

ప్రశ్న. అనుభవ ప్రమాణమేది ?

ఉత్త. నిత్యత్వమైన బ్రహ్మమే భూతభౌతికములుగ నగపడినదని తెలిసికొనుటయే యనుభవప్రమాణము. ఇదియె ప్రథమ సాధనము.

ప్రశ్న. ఇహాముత్రార్థ ఫలభోగవిరాగ లక్షణమేది ?

ఉత్త. ఇహములోగలిగిన దార, పుత్ర, ధనధాన్యములలోను, రాజభోగములలోను, పరములోయుండగలదేవతా స్త్రీలవద్దను, అమృతాది స్వర్గభోగములయందును, మల మూత్ర, వాంతి, వీనియందే ప్రకారమెవరికినాశ కలుగదో ఆలాగే పైవానియందు నిరాశ కలగియుండవలయునని శృతి యుక్త్యానుభవ ప్రమాణముచేత నెరుగవలయును.

ప్రశ్న. ఇహలోక భోగమశుద్ధమనుటకు శృతిప్రమాణమేది ?

ఉత్త. దారపుత్రాదులయొక్క శరీరమంత యుచ్ఛిష్టము, మూత్ర, రక్త, మాంస, మలమూత్రములజేరి యొకరూపముగా నిర్మించబడినదని తెలిసికొనుటయె శృతిప్రమాణము.

ప్రశ్న. యుక్తిప్రమాణమేది ?

ఉత్త. మేడిపండుజూచుటకందముగా కనుపడినను అదివిప్పిచూడగా లోపల క్రిములునిండి యసహ్యముగానుండునటుల, దారపుత్రాదులు చూచుటకు సౌందర్య రూపలావణ్యము గలవారైనను, లోపలమలమూత్రాదిదుర్గంధములు నిండియున్నవని విచారించుటలో నసహ్య

కరముఖిపీటినిదాకె నేని తక్షణమే శుద్ధిచేసుకొనవలయునని దెలిసి కొనుటయే యుక్తిప్రమాణము.

ప్రశ్న. అనుభవ ప్రమాణమేది ?

ఉత్త. వారలకు వ్యాధిపీడలుద్భవించిన కాలములో వుచ్చిష్టము, ము, ట్టు, మలము, చీము, రక్తము, మాంసము, అగుపడు కాలమందు వారలను లౌకి నసహ్యాగాసుంకుటవల్లను వారలుమృతిజెందిన కాలములో అర్ధనిమిషమైన గృహమందుంచక సూతకమని తక్షణమె త్తుకొనిపోయి స్మశానములో వేసివచ్చుటచేతను అశుద్ధమని తెలిసికొనుటయే యనుభవ ప్రమాణము.

ప్రశ్న. ద్రవ్యమశుద్ధమనుటకు శృతిప్రమాణమేది ?

ఉత్త. ద్రవ్యముసంపాదించు కాలమందు శుద్ధములేక యశుద్ధమైన కార్యములజేయుటకు ప్రయత్నపడుటలో మనస్సుకలుగునని దెలిసికొనుటయే శృతి ప్రమాణము.

ప్రశ్న. యుక్తిప్రమాణమేది ?

ఉత్త. ద్రవ్యముచిక్కినకాలమందు భార్య, బిడ్డలు, గృహము, భూము లను సంపాదించుటకు ప్రయత్నకాలమందు ప్రయత్నమనుపాశ బంధములచేత కట్టుబడి మునిగి నిలచుటను దెలిసికొనుటయే యుక్తిప్రమాణము.

ప్రశ్న. అనుభవప్రమాణమేది ?

ఉత్త. ద్రవ్యమధికమైన కాలమందాశ, క్రోధ, లోభ, మదములచేతనాచ్ఛాదింపబడి ముందువెనకదెలియక యజ్ఞానాంధకారమను కూపములోబడి నానావికారముల బొందునని తెలిసికొనుటయే యనుభవప్రమాణము.

ప్రశ్న. పరలోకభోగముల శుద్ధమనుటకు శ్రుతిప్రమాణమేది ?

ఉత్త. మనుష్యులకు గలుగు తాపత్రయములు దేవతలకు సహా వుండునని తెలుసుకొనుటయే శ్రుతిప్రమాణము.

ప్రశ్న. యుక్తిప్రమాణమేది ?

ఉత్త. దేవభోగములు మనుష్యభోగములవలె దుఃఖకరములని తెలిసికొనుటయే యుక్తిప్రమాణము.

ప్రశ్న. అనుభవ ప్రమాణమేది ?

ఉత్త. దేవతలు పుణ్యక్షీణమైనతోడనే యధోముఖముగా భూమిమీద బడుటవల్ల యశుద్ధమని దెలిసికొనుటయే యనుభవప్రమాణము. ఇదియే రెండవసాధన.

ప్రశ్న. శమాదిషట్కసంపత్తిలక్షణమేది ?

ఉత్త. శమము, దమము, వుపరతి, తితీక్ష, సమాధానము, శ్రద్ధ, యని యారువిధములు.

ప్రశ్న. శమమనగానేమి ?

ఉత్త. గడచినకాలములో జరిగిన విషయముల నాగమనకాలమందు జరిగే విషయములగురించి చింతించునట్టిది మనస్సు వాటిని చింతించకుండునటుల నిలపినయడల ప్రకృతకాలములోనివిషయములందు మమతకలుగును. ఆలాగు మమతజెందినవిషయములకు విఘ్నమునంభవించెనేని తక్షణమే దుఃఖము సంభవించును. గనుక వాటిలో నొకటియైనదలంచక మనోనిగ్రహము చేయుటేశమము.

ప్రశ్న. దమమనగానేమి ?

ఉత్త. జ్ఞానేంద్రియ కర్మేంద్రియములను విషయాశక్తి జెందనీయకుండుటయే దమము.

ప్రశ్న. ఉపరతియనగేమి?

ఉత్త. చేయబడు సకలకర్మముల ఫలమును బొందవలయునని యపేక్షించి చేసిన పునర్జన్మమెత్తి యాకర్మఫలము లనుభవింప వలసివచ్చును. గనుక అట్టికర్మలను భారమనియెంచి త్యజించి ఫలము నపేక్షింపక నీశ్వరార్పణముగా జేయుటయేయుపరతి.

ప్రశ్న. తితిక్షయనగేమి?

ఉత్త. సుఖదుఃఖములు వచ్చునప్పుడు అవి దేహేంద్రియాదియంతఃకరణములకు స్వభావమని సమముగా జూచి తనకితరులవల్ల సంకటములు కలిగినప్పటికిన్ని వారలనుశిక్షించుటకు సమర్థతయుండియు వారలకు బాధచేయక సహించుకొనియుండుటయే తితీక్ష.

ప్రశ్న. సమాధానమనగేమి?

ఉత్త. ఆర్యులసన్నిధియందు శ్రవణముచేయునప్పుడు యింద్రియాద్యంతఃకరణములను అంతర్బాహ్యవిషయముల జలింపకుండు విధము నిలుపుటయే సమాధానము. ఈసమాధానము లేనియెడల యుభయభ్రష్టుడౌను.

ప్రశ్న. శ్రద్ధయనగేమి?

ఉత్త. గురువులయందును, వేదాంతశాస్త్రమందును, ఈశ్వరునియందును, నియమముగా భయభక్తివిశ్వాసములనుంచి చిత్తశుద్ధికలిగియుండుటయే శ్రద్ధ. ఇదియే మూఁడవసాధనము.

ప్రశ్న. ముముక్షుత్వ లక్షణమేది?

ఉత్త. ఈజననమరణరూపమైన సంసారప్రవాహములో శ్రమజెంది యధ్యాత్మిక, యధిభౌతిక, యధిదైవిక మనుతాపత్రయముల చేతనొచ్చి యీసంసార దుఃఖములో నొక నిమిషమైన నుండకూడదని

మహాభయముకల్గి యిట్టి భ్రమనేయాచార్యులు నిందింతురనియు సద్గురువులుగానుండే మహాత్ములెచ్చటయున్నారోయనియు కాలిన కుండచేయివిడిచినట్లు సకలభోగములను వదలి సన్యాసియై బయలుదేరి మహాలఘుతర పక్వముతో పగలంత ఆచార్యులెచ్చటయున్నారో యని వెదికియు రాత్రియంతయు నిద్రలేక దుఃఖముచే నిండి చెమటకారుట మొదలగుగాగల ఎనిమిదిగుణములతో దేశాంతరములోను, వనాంతరములోను, పర్వతాంతరములోను, వెదకి యలసి సంచరించుటయే ముముక్షుత్వము. ఇదియె నాలుగవ సాధనము.

ప్రశ్న. ఎనిమిది గుణములు యేవి ?

ఉత్త. శ్లో॥ స్వేదోత్పాడనమేవఘాతిహితనామానంద భాష్పంక్రమాత్ ।
తూష్ణీంభావమనంతరంచచలనం నాయాతివాక్యంస్ఫుట స్వాంతం
శాంతివిహీనముష్ణసహితో దేహస్వరో మద్గఘేరాం । ఏతేష్వానివ
సంతి శ్రీగురువిభురాలోకనేస్వేషణే ॥

ప్రశ్న. ఈప్రకారముగానుండు ముముక్షునికి గురుదర్శన మేలాగుప్రాప్త మౌను ?

ఉత్త. అనేకజన్మములలో తాను జేసియుండు నిష్కామ్యపుణ్యఫలముచేత అవాఙ్మానస సగోచరమగు బ్రహ్మము తానే దయచేసి యుదకము నడగుంత్తు అయిన విధము మనుష్యరూపమునుధరించి క్షీరసముద్రముప్పొంగినట్లు పీనిదాహముతీర్చుకొరకు వచ్చురీతి సద్గురువు వచ్చును.

ప్రశ్న. ఆలాగువచ్చిన గురువునుజూచి వీడు చేయవలసినకార్యమేది ?

ఉత్త. ఆప్రకారమువచ్చినతోడనే శరీరమంతయు యగ్నిచేత దగ్ధలబడి

జలము వెదుకువానికి ముందు గంగానది ఎదురు పడినటువలెన్ను ఒక మహాదర్క్షిద్రునకు నిధిలభించిన కైవడి మహానంతోపకరణ్నై సద్భావమునుబొంది యడుగులేనిచెట్టువలె వారియొక్క పాదకమలములయందుబడి త్రికరణశుద్ధిగా సేకాంగమాదిగాగల యష్టాంగనమస్కారము లొనరించి రెండుచేతులతో హరిపాదములనుబట్టుకొని స్వామీ సేననేకకాలమునుంచి జననమరణమనుభవాంబుధిలో మునిగి మహాయామోహమనెడి యంధకారముచేత గప్పబడి పంచకోశములను శోకములో జిక్కి తాపత్రయాగ్నిచేత దహింపబడి, నిలచినానుగాబట్టి కృపాసాగరులైన స్వాములారా సూర్యకిరణములుసోకి మంచుతొలగిపోవునట్లు యుష్మదీయకృపాకటాక్షముచేత నామనోవేదనసపనోదించి చల్లదనము కలుగజేయుకొరకు ప్రసాదము దయచేయవలయునని విన్నవింపవలయు.

ప్రశ్న. ఆప్రకారము చేయుకాలమందు ఆచార్యులొనరించు కార్యమేమి?

ఉత్త. ఆలాగు శరణాగతుడైన శిష్యునిదనంతటివానుగా చేయవలెనని తాబేలురీతిగాదలచి, చాపలభంగి పరిపూర్ణదృష్టిచేత జూచి పక్షి కైవడి హస్తమస్తక సంయోగము జేసి తన సన్నిధానమందు కూర్చుండ నియమించి హాని భయపడకుమని యభయ హస్తమిచ్చి పాసినొకప్పుడు అహంకారమను మదపుటేనుగువచ్చి చేరకుండునట్లును, మాయామోహములందకుండునట్లును, చిత్తమును శునకము స్మరింపకుండులాగున నిజానందానుభూతికలుగునటుల వేదాంత విచారమను సింహాసనముపై యారోహణముజేసి ముందు జెప్పిన యహంకారాది మృగముల నావేదాంతధ్వనిచేత లోబడునట్లుజేసి పిదప నిశ్చయాత్మకమైన సూక్ష్మబుద్ధిగల శిష్యునికి బ్రహ్మోపదేశమైన జ్ఞానదీక్షచేయుటకుపక్రమింతురు.

ప్రశ్న. దీక్షయనగా అర్థమేమి?

ఉత్త. దీయని, క్షయని రెండువిధములు. వాటిలో దీయనగా నదిలో పంచ కరణములుగాయుండు మనస్సు, అహంకారము, చిత్తము పోగా బుద్ధియే యవయవదేహావధాన నిశ్చయము జేయుట, అది యేలాగనిన సర్పము రూప తేజస్సయిన నేత్రములతో శబ్దమును గ్రహించలేక పోయినను యానేత్రములే వాటికి కరణములుగానున్నవని తెలిసికొనక మంత్రశబ్దములను విని యేప్రకారము కట్టుబడుచున్నదో యావిధముగానే బుద్ధి, జ్ఞాన, తేజస్సు తానని తెలిసికొనక యవయవ దేహావధాన నిశ్చయమును గలుగజేయు చున్నది. క్షయనునది సకలకర్మములను నసింపజేసి యాకసమువలె నిర్మలముగా జేయునది. ఈవిధముగా స్థిరమును బొందినదే బ్రహ్మోపదేశమైన జ్ఞానదీక్షయని తెలిసికొనుటయే సిద్ధాంతము.

ముముక్షుప్రకరణము సంపూర్ణము.

॥౧॥ ఉత్పత్తి ప్రకరణము

-:O:-

పూర్వము చెప్పిన రెండు ప్రకరణములవల్ల మోక్షాపేక్షకలిగి సద్గురులాభమువల్ల శ్రవణాదులబొందిన శిష్యునికి అపరోక్షాత్మానుభవ సమ్యగ్జ్ఞానముగలుగు నిమిత్తముత్పత్తి ప్రకరణమును చెప్పుచున్నారు.

శ్లో॥ శుద్ధబ్రహ్మణినిష్ఠాయాః మాయాయాగుణసన్నిధేః। అవిరాసీత్ వ్యక్తబంధ। ఈశో జీవస్సనాతనః।పంచభూతాః ప్రభూతాస్త్వైవ। స్థూలసూక్ష్మాంగకాః క్రమాత్। తేషు చీకరణాద్భాంతి। పంచతత్త్వసమంచితాః॥

—(*) దీని వివరం. (*)—

ప్రశ్న. అఖండ పరిపూర్ణ వ్యాపకములో జగజ్జీవపరంతోచినదెలాగు ?

ఉత్త. శుద్ధబ్రహ్మమైన సర్వసాక్షినుండి యగ్నియందున్న యుష్ణమువలె యభేదమైన యొక చిచ్ఛక్తికలదు. ఆశక్తియతీత బ్రహ్మములో నవ్యక్తముగానుండు కాలమందు ఆయఖండస్వరూప వ్యాపకమునకు శుద్ధబ్రహ్మమని పేరు. ఆ ప్రకారమభిన్నమైన చిచ్ఛక్తిభిన్నముగా విజృంభించి శుద్ధబ్రహ్మమును వ్యాపించునపుడు పరాశక్తియని పేరువచ్చెను. ఆపరాశక్తి మహాకారణ శరీరముతో జేరి యఖండాతీతస్థానమైన తుర్యావస్థకభిమానిగానుండి తత్ప్రకాశమై ప్రకాశించుటవలన పరవ్యాపకమునకు లోబడిన శుద్ధబ్రహ్మమునకు పరబ్రహ్మమని, గురువని, శివమని, నామధేయములు వచ్చినవి. ఇది సామవేదములో మహావాక్యమైన తత్త్వమసివాక్యమందు చెప్పుచున్నది. ఇదియే అసిపదార్థమైన శివతుర్యము. ఈ ప్రకారమవయవరహితముగానుండు పరాశక్తినుండి బ్రహ్మసన్నిధానవిశేషముచేత సత్త్వరజస్తమమనుయవికృత త్రిగుణములుద్భవించునవి.

ప్రశ్న. ఆగుణములకు నామమేది ?

ఉత్త. సత్వమునకానందరూపశక్తియనియు, రజునకు చిద్రూపశక్తియనియు, తమస్సునకు సద్రూపశక్తియనియు నామములుగలిగెను.

ప్రశ్న. ఆపరబ్రహ్మము సత్వగుణములో ప్రతిఫలించినపుడు నామమెద్ది ?

ఉత్త. ఆనందరూపశక్తియైన కారణశరీరముతో జేరి యుపశాంతస్థానమైన సర్వానందసుషుప్త్యవస్థ కభిమానిగానుండి సర్వముదానుగా ప్రకాశించియుండుటను మఱచి యుపశమనముగానణతము నుండుటవలన నాపరబ్రహ్మమునకు బ్రహ్మానందుడనిన్ని, శాంతుడనిన్ని, నామధేయములుగలిగెను. ఇదియే అసిపదార్థమైన శివసుషుప్తి.

ప్రశ్న. బ్రహ్మానందుడు రజోగుణమునందు ప్రతిఫలించునపుడు నామమేమి?

ఉత్త. చిద్రూపశక్తియైన సూక్ష్మశరీరముతో చేరి విశ్వగ్రాహిస్థానమైన సర్వప్రకాశ స్వప్నావస్థకభిమానిగానుండి సకల భువన చరాచర ప్రపంచములను దనలోపలి నైక్యముచేసుకొని తానేజగత్స్వరూపముగా ప్రకాశించుచుండుటవలన నాబ్రహ్మానందునికి తేజోమయుడని, ప్రజాపతియని, నామధేయములయ్యెను. ఇదియే అసిపదార్థమైన శివస్వప్నము.

ప్రశ్న. తేజోమయుడు తమస్సునందు ప్రతిఫలించునపుడు నామమేమి ?

ఉత్త. సద్రూపశక్తియైన స్థూలశరీముతో గూడి సంపూర్ణస్థానమైన సర్వవ్యాపక జాగ్రదవస్థకభిమానిగానుండి సర్వచరాచరప్రపంచములలో తానే ప్రకాశించుటవల్ల నా తేజోమయునికి, బరిపూర్ణుడనిన్ని చిత్స్వరూపుడనిన్ని, నామధేయమయ్యెను. ఇదియే అసిపదార్థమైన శివజాగ్రత్త.

—(*) అసిపదం సంపూర్ణము. (*)—

—(౧) తత్పదం. (౦)—

ప్రశ్న. పరిపూర్ణ బ్రహ్మసన్నిధియందు చేష్టించినదేమి?

ఉత్త. శక్తియందు రజత్రశాంతినలె మూలప్రకృతియను వొక శక్తివివ ర్థముగా చేష్టించినది. ఆశక్తిలో పరిపూర్ణుడు వ్యాపించియుండుట వలన ఆమూల ప్రకృతిలో బ్రహ్మము [illegible] వలన సత్వ రజస్తమములను త్రిగుణములు గలిగెను.

ప్రశ్న. ఆత్రిగుణము లెవ్వి?

ఉత్త. మాయయని [illegible] యనియు, ప్రకృతియనియు చెప్పబడు ను. [illegible] యందు నిర్మలదర్పణమునందు సూర్యుడు ప్రతిఫలించిన రీతి పరిపూర్ణుడు సలక్షణముగా ప్రతిఫలించెను. ఆప్రతిబింబ మాయ చైతన్యమునకు నీశ్వరుడని నామధేయము. ఆమాయమహాకారణ శరీరముతో జేర బ్రహ్మాండస్థానమైన తు ర్యావస్థకభిమానిగానుండి సకల చరాచర ప్రపంచముతో మిళిత మైయుండుటవలన నాపరిపూర్ణమునకు నీశ్వరసాక్షియైన బ్రహ్మ మనియు, సర్వజ్ఞుడను నామధేయములాయెను. ఇందుకుజ్ఞానశక్తి సూక్ష్మైశ్వర్యసంపన్నత్వ భోగము ఓంకారాక్షరము. ఈయక్ష రములో సకలమైక్యమైయుండుటవలన దీనినధిష్టించిన బ్రహ్మచైత న్యమునకు మహాత్మయని సుక నామమాయెను. ఇదియే తత్ప దార్థమైన పరతత్వము.

ప్రశ్న: అటుతే [illegible] ముగా యుత్పవించిరి?

ఉత్త. సత్వగుణ [illegible] రజత్తమములు త్రిగుణము లుత్పత్తి యాయెను. వానిలో [illegible] ప్రధానమైనదై యవ్యాకృత

మైనకారణశరీరముతోఁ జేరి యగ్ని స్థానమైన సుషుప్త్యవస్థకభిమానిగానుండి సకల ప్రపంచములను సంహారముచేసి నిలుచుటవల్ల ఆయభిమానికి అవ్యాకృతుడనియు, రుద్రుడనియు, నామధేయములాయెను. దీనికి తిరోధాయకశక్తి సర్వసంహారభోగము మకారాక్షురము. ఈ యక్షరములోనివి యైక్యమై యుండుటచేత దీనినధిష్టించియుండిన ఈశ్వరునకు శుద్ధాత్మయని యొక నామధేయము వచ్చినది. ఇదియే తత్పదార్థమైన పరసుషుప్తి. సత్వగుణప్రధానమైనటువంటిదై హిరణ్యగర్భమైన సూక్ష్మశరీరముతో సంగతమై చంద్ర స్థానమైన స్వప్నావస్థకభిమానిగానుండి సకల ప్రపంచములను రక్షించుటంజేసి ఆయభిమానికి హిరణ్యగర్భుడనిన్ని, విష్ణువనిన్ని నామధేయములాయెను దీనికిచ్ఛాశక్తి సర్వభావక ర్తృత్వభోగము ఉకారాక్షురము. ఈ అక్షురములోనివి యైక్యమై యుండుటంబట్టి దీనినధిష్టించియుండిన ఈశ్వరునికి సూత్రాత్మయని యొకనామధేయమాయెను. ఇదియే తత్పదార్థమైన పరస్వప్నము రజోగుణప్రధానమై నటువంటిదై విరాట్టయిన స్థూలశరీరముతో గూడి సూర్యస్థానమైన జాగ్రదవస్థకభిమానిగానుండి సకలచరాచర ప్రపంచములను సృజించుటవల్ల ఆయభిమానికి విరాట్టనియు, బ్రహ్మయనియును, నామము లాయెను. దీనికి క్రియాశక్తి సర్వకర్తృత్వభోగము అకారాక్షురము. [illegible]ములోనివి యైక్యమై యుండుటవల్ల దీనిని [illegible] సర్వభూతాత్మ [illegible]నపరజాగ్రత్త.

[illegible]

---:0:---

—(*) త్వంపదం (*)—

ప్రశ్న. రజోగుణ అవిద్యయొక్క కార్యమేలాగు ?

ఉత్త. అవిద్యయందు మలిన జలములో సూర్యుడు ప్రతిఫలించు చందంబున బ్రహ్మచైతన్యము ప్రతిఫలించును. ఆ ప్రతి ఫలించుటకు జీవుడని నామధేయము. ఆయవిద్యయైన మహాకారణ శరీరము తోఁజేరి లలాట స్థానమైన తుర్యావస్థ కభిమానిగానుండి యవస్థాత్రయ విలక్షణ జ్ఞానస్వరూపముగానుండుటవల్ల నాబ్రహ్మచైతన్యమునకు జీవసాక్షియైన కూటస్థుడనియు, ప్రత్యేకాత్మయనియు నామధేయములు గలిగెను. ఇందుకు జ్ఞానశక్తి ఆనంద పరవశభోగము ఓంకారాక్షరము. ఈయక్షరములలోనివి యైక్యమైయుండుటవల్ల ఆయాత్మకు నిర్మలాత్మయని యొక నామమాయెను. ఇదియే త్వంపదార్థమైన జీవతుర్యము.

ప్రశ్న. అయితే త్రివిధములైన యాత్మలేప్రకార ముద్భవించెను ?

ఉత్త. రజోగుణ విద్యలో సత్వరజస్తమములను త్రిగుణము లుత్పత్తియయ్యెను. వానిలో తమోగుణమే ప్రధానమై నటువంటిదై యానందమయకోశమైన గారణ శరీరములోఁగూడి హృదయస్థానమైన సుషుప్త్యవస్థ కభిమానిగానుండి సుషుప్తి సుఖమనుభవించుటవల్ల ఆయభిమానికి ప్రాజ్ఞుడనియు, పారమార్థికుడనియు, అపరిచ్ఛిన్నుడను నా[illegible] ఇందుకు తిరోధాయశక్తి ఆనంద భోగము [illegible] లోనివి యైక్యమైయుండుటంబట్టి [illegible] పరమాత్మయని యొక నామమాయెను. యిది [illegible] ర్థమైనజీవసుషుప్తి. సత్వగుణమే

ప్రధానమై నటువంటిదై ప్రాణా కోశత్రయములైన సూక్ష్మ శరీరముతో మిళితమై కంఠస్థానమైన స్వప్నావస్థకభిమానిగానుండి స్వప్నప్రపంచములో జేరియు చేరకయుండుటవల్ల నాయభిమానికి తైజసుడనియు, ప్రాతిపాధికుడనియు, స్వప్నకల్పితుడనియు నామ ధేయములాయెను. దీనికిచ్ఛాశక్తి అయుక్తభోగము. (పలనసైన భేదాభేదములు లేక యనుభవించుట.) ఉకారాక్షరము ఈ యక్షరములోనివి యైక్యమైయుండుటవల్ల దీని నధిష్టించిన యా త్మకు నంతరాత్మయని యొక నామమాయెను. ఇదియే త్వంప దార్థమైన జీవస్వప్నము. రజోగుణమే ప్రధానమైనటువంటిదై యన్నమయకోశమైన స్థూలశరీరముతో జేరి నేత్రస్థానమైన జాగ్రద వస్థకభిమానిగానుండి ప్రపంచవ్యవహారములో ప్రయత్నపడియుం డుటవలన ఆయభిమానికి విశ్వుడనియు, వ్యవహారికుడనియు, కించ జ్ఞుడనియు, చిదాభాసుడను నామములాయెను. ఇందుకు క్రియా శక్తిలోకాభిమానముచేత మంచి సెబ్బరయని తెలిసి యనుభవిం చుటనుబట్టి యుక్తభోగం అకారాక్షరం. ఈయక్షరములోనివి యైక్యమైయుండుటచేత దీనినధిష్టించియుండిన యాత్మకు జీవాత్మ యని యొక నామధేయమాయెను. ఇదియే త్వంపదార్థమైన జీవ జాగ్రత్త.

—(*) త్వంపదం సంపూర్ణము. (*)—

———(o)———

ప్రశ్న. తామసగుణ ప్రకృతికార్యమెట్టిది?

ఉత్త. ప్రకృతియందావరణము, విక్షేపమని రెండు శక్తులుగలవు. వాని లో నావరణమనునది తత్వజ్ఞానులను ఈశ్వరుని తప్ప తదితరజీవుల

కంబారికి శరీరత్రయము. జీవుడు సాక్షి చైతన్యము వీటికి భేదములు తెలియకుండ మఱుపుగలిగించును. ఈయావరణమునుంచి విడిపించుకొనుటయే ముక్తి. తమోగుణప్రధానమైన విక్షేపశక్తియే మహాకారణ ప్రపంచముగా నిల్చినది. విక్షేపశక్తియందు సత్వరజస్తమమను త్రిగుణములు సమముగానుండును. వాటిలో తమస్సు ప్రధానమైనపుడు కారణ ప్రపంచము సత్వగుణ ప్రధానమైనపుడు సూక్ష్మ ప్రపంచము రజోగుణ ప్రధానమైనపుడు స్థూల ప్రపంచము గలిగెను.

ప్రశ్న. వాటికి వివరమేలాగు?

ఉత్త. సత్వగుణమాయలో ప్రతిఫలించిన ఈశ్వరుడు నిర్మల జలములో ప్రతిబింబించిన సూర్యునివలె నేకడుగాను, సర్వజ్ఞుడుగాను యుండును. రజోగుణావిద్యలో ప్రతిబింబించిన జీవులు అవిద్యయనేకముగా నుండుటవలన మలిన ఘటజలములో ప్రతి బింబించిన యనేక సూర్యులవలె ననేకులుగాను కించిజ్జ్ఞులుగానుందురు. ఆప్రకారమవిద్యయందు ప్రతిఫలించిన జీవులకు సర్వజ్ఞుడైన ఈశ్వరుడు కృపజేసి శరీరత్రయములిచ్చి ముక్తి బొందునట్లుతలంచి తమోగుణమయిన ప్రకృతిని రెండుభాగములుజేసిన మొదటి భాగములో నావరణశక్తియును, రెండవభాగములో విక్షేపశక్తియును, గలిగించెను. ఆప్రకృతి యొక్క వివేకమే మహాకారణ శరీరము. దానిలో ప్రతిబింబించిన జీవుడే కూటస్థుడు. దానిని తెలియకయుండడమే ఆనందమయకోశమయిన కారణశరీరము. ఇటువంటి ఆవరణశక్తి జీవతుర్యములోయుండు కూటస్థుని ఈశ్వరుని తప్ప తదితర జీవులకందరికి స్థూల, సూక్ష్మకారణ శరీరభేదములను

వాటియభిమానులరు, సాక్షిచైతన్యముల నొకటి కొకటి భేదము తెలియకుండ నటుల మఱపించును. అందుచేత మరుగుపడిన జీవులీయిరువది తొమ్మిది తత్వములను దామనియభిమానించెదరు. ఆయభిమానము నహంకార గ్రంథియని సంసారబంధమని చెప్పుచున్నారు.

ప్రశ్న. అయితే ముక్తిప్రాప్తియేలాగు?

ఉత్త. సద్గురుకటాక్షముచేత నావరణమును వదలి యిరువది తొమ్మిది తత్వములకుండ గల భేదముల దెలుసుకొనడమే ముక్తిం బొందుటకుపాయము.

ప్రశ్న. విక్షేపశక్తికార్యమేది?

ఉత్త. విక్షేపశక్తియు, సత్వరజస్తమమును త్రిగుణసహితముగానుండును. (అశక్తిలో శబ్దతన్మాత్రమైన ఆకాశములో స్పర్శతన్మాత్రమైన వాయువు,) వాయువులో రూపతన్మాత్రమైన తేజస్సు, తేజస్సులో రసతన్మాత్రమైన యప్పు, అప్పులో గంధతన్మాత్రమైన పృథ్వియుకలిగెను. ఈ పంచతన్మాత్రలకు అపంచీకృత పంచ మహాభూతములని, సూక్ష్మ భూతములని చెప్పబడును. ఈ సూక్ష్మ భూతముల నుంచి సూక్ష్మ శరీరములును స్థూల శరీరములును గలిగెను.

ప్రశ్న. అదియేలాగు?

ఉత్త. ఈఆకాశము మొదలైన సూక్ష్మభూతములలో త్రిగుణములు గలిగియున్నవి. ఆసూక్ష్మభూతమందు సత్వాంశములో నొక్కొక్క భూతమునకు నొక్కొకమాత్ర తీసుకొని సమష్టిగా చెప్పబడి యంతఃకరణములు.

ప్రశ్న. అంతఃకరణములలో నాకాశముచేరినందుకు చిహ్నమేది?

ఉత్త. అంతఃకరణము లాకాశము వలె సకలవిషయముల కవకాశమిచ్చి యుండుటయే చిహ్నము. అట్లు ధరించు వృత్తికి దేజస్సైనసజ్ఞాత యని నామధేయము.

ప్రశ్న. వాయువాంశము మిళితమైనందుకు చిహ్నమేది ?

ఉత్త. వాయువువలె చలించుటయేచిహ్నము. అట్లు చలించువృత్తికి మన స్సనినామము.

ప్రశ్న. తేజోంశము కూడినందుకు లక్షణమేది ?

ఉత్త. తేజస్సువలె విషయముల నిదియదియని వివరించుటయె చిహ్నము. ఈప్రకారము వివరించు వృత్తికి బుద్ధియని నామధేయము.

ప్రశ్న. అప్పు అంశము చేరినందుకు చిహ్నమేది ?

ఉత్త. అప్పువలె సకల విషయములలో దగిలి యుండుటయె చిహ్నము. ఆలాగు తగిలియుండు వృత్తికి చిత్తమని నామధేయము.

ప్రశ్న. పృథ్వ్యంశములో మిళితమైనందుకు లాంఛనమేది ?

ఉత్త. పృథ్వివలె సకల విషయములలో గఠినముగా నభిమానించి యుండుటయె లాంఛనము. ఆప్రకార మభిమానించియుండు వృత్తికి నహంకారమని నామధేయము. ఈ విధముగానే ఆసూక్ష్మభూతముల యొక్క సత్వాంశములో నొక్కొక్క భూతమునకు నొక్కొక్కమాత్రయె త్తి వృష్టిగానుంచినది జ్ఞానేంద్రియములని జెప్పబడును.

ప్రశ్న. జ్ఞానేంద్రియముల గుణమేది?

ఉత్త. శ్రోత్రమాకాశాంశమైనందుకు ఆకాశగుణమైనశబ్దము మాత్రము దెలుసుకొనును. త్వక్కు వాయు అంశమైనందున వాయుగుణ

మయిన స్పర్శమును మాత్రము గనుగొనును. చక్షువు తేజోంశమయినందున తేజోగుణమయిన రూపముమాత్రము గనుగొనును. జిహ్వ ఆపో అంశమయినందున అప్పుగుణమయిన రస మెరుగును. ఘ్రాణము పృథ్వ్యంశమయి నందున పృథ్వి గుణమయిన గంధము మాత్రము గ్రహించును. ఈ యైదింద్రియము లొకటితో నొకటిచేరక యుండుటవలన నితరభూతములను గ్రహించి తెలిసికొనజాలవు. అంతఃకరణములలో నైదుమాత్ర లొకటిగా జేర్చినది కాబట్టి యైదింద్రియములచేత నైదువిషయములను గ్రహించు చున్నది. ఈ సత్త్వాంశ సమష్టిలో గలిగిన యంతఃకరణము లైదున్ను వ్యష్టిలో గలిగిన జ్ఞానేంద్రియము లైదున్ను అంతఃపరిజ్ఞానసాధనమగుటచేత దెలిసికొను యింద్రియములు. ఈ ప్రకారము ఆసూక్ష్మ భూతములు రజోంశములో నొక్కొక్క భూతమునకు నొక్కొక్క మాత్రతీసికొని సమష్టిగా నొకటిగా జేర్చినవి ప్రాణాది పంచవాయువులు.

ప్రశ్న. ప్రాణాది పంచవాయువుల గుణమేది?

ఉత్త. వ్యానవాయువు ఆకాశముయొక్క యంశముగా నుండుట వలన నాకాశమువలె సర్వశరీరమును వ్యాపించియుండును. ప్రాణవాయువు వాయువుయొక్క యంశముగానుండుట వలన వాయువువలె హృదయస్థానమునుండి నాసికాపర్యంతరము దిరిగివచ్చును. అపానవాయువు యగ్న్యంశము గనుక యగ్నివలె జఠరాగ్నిగా జ్వలించి గుదస్థానమందు నిల్చి యన్నపానంబులను జీర్ణింప జేయును. సమానవాయువు అప్పంశముగానుండుటవలన అప్పువలె

శరీరమధ్యనాభిస్థానమందునెల్చి యన్నపానాదులను సకలనాడుల యందు నింపించును.

ప్రశ్న. ఈపంచవాయువులుగాక వేరే వాయువులున్నవా?

ఉత్త. వమనమువచ్చునట్లు జేయునది నాగమనియు, ఉన్మీలనము జేయునది కూర్మమనియు, క్షుతము (తుమ్ము)ను గలుగ జేయునది కృకరమనియు, విజృంభణము (ఆవలింత)ను గలుగజేయునది దేవదత్తమనియు, మృతశరీరమును సహవదలక నుబ్బ జేయునది ధనంజయ మనియు నైదువాయువులున్నవని కొందరు చెప్పుచున్నారు. ఈ యైదున్ను ప్రాణవాయువు సంబంధమయినవే కాని వేఱుకావు. ఆసూక్ష్మభూతముయొక్క రజోంశములో నొక్కొక్కభూతములో నొక్కొక్కమాత్ర తీసికొని వ్యష్టిగా నేర్పాటుచేసినవే కర్మేంద్రియములు.

ప్రశ్న. కర్మేంద్రియ గుణములెవ్వి?

ఉత్త. వాక్కు ఆకాశముయొక్క గుణముగనుక యాకాశమునుండి సంభాషించును. పాణివాయు వ్యంశముగనుక వాయువునుండి తీసికొనుట యిచ్చుట జేయును. పాదము యగ్న్యంశముగనుక అగ్నిలోనుండి నడుచును. ఉపస్థ అప్పంశముగనుక యప్పులోనుండి యానందించును. గుదేంద్రియము పృథ్వ్యంశముగనుక పృథ్విలో మలవిసర్జనము జేయును. ఈయైదొకటితో నొకటి చేరక యుండుటచేత నితర కార్యముల జేయజాలవు. వాయువులో నైదుమాత్ర మొకటిగాజేరి యుండినందున పంచకర్మేంద్రియముల వల్ల పంచకార్యముల జేయుచున్నవి. ఈరాజ సమష్టిలో పంచ వాయువులున్ను వ్యష్టిలోగలిగిన పంచ కర్మేంద్రియములున్ను

వెరశి పదియుగర్మసాధనము గనుక కార్యములజేయునట్టియింద్రియములు. ఈవింశతి తత్వములే సూక్ష్మశరీరము. దీనిని మాయాప్రతిబింబుడైన ఈశ్వరుడవిద్యాప్రతిబింబుడైన జీవునికి సృష్టికొక్కొక శరీరము నిచ్చుచురాగలడు. ఈప్రకారము సూక్ష్మశరీరము బొందని జీవులకు పునఃసృష్టిలో నివ్వగలడు. ఈసూక్ష్మశరీరాభిమాన జీవునకు తైజసుడని నామధేయము. ఈవిధముగానే పంచభూతములయొక్క సాత్వికాంశమున్ను, రాజసాంశమున్నుపోగా దామసాంశము మాత్రము నిల్చునది. ఇదియే సూక్ష్మశరీరోత్పత్తి.

ప్రశ్న. స్థూలశరీరోత్పత్తి యేలాగు?

ఉత్త. శేషించిన తామసాంశములో నైదుభూతముల నొక్కొకటిని రెండు భాగములుగా జేసి మొదటి యర్థభాగమైదున్ను, ఒకటి నాలుగు జేసి ద్వితీయార్థము తనయంశముతో జేర్పక మిగిలిన చతుర్భాగములలో భూతమునకు పరక పరక మాత్రముగా నిచ్చుటయే పంచీకరణము.

ప్రశ్న. ఈపంచీకరణము జేసినందుకు ప్రయోజనమేమి?

ఉత్త. పంచీకరించిన స్థూలభూతములలో యాకాశమందు స్పర్శ, రూప, రస, గంధములు నాల్గుగుణములు వ్యాప్తముగనుక యదృశ్యమై నిజగుణమైన శబ్దము దృశ్యమౌను. వాయువులో త్రిగుణములైన రూపరసగంధములు వ్యాప్తమై యదృశ్యమౌటవలన గారణగుణమయిన శబ్దము నిజగుణమయిన స్పర్శము దృశ్యమగును తేజస్సులో ద్వివిధగుణములైన రసగంధములు వ్యాప్తమయి యాదృశ్యమగుటవలన గారణగుణములైన శబ్దస్పర్శములున్ను, నిజగు

ణమయిన రూపముదృశ్యమౌను. అప్పులో గంధగుణ మొకటి వ్యాప్తకమయి యదృశ్యమగుటవలన కారణగుణమయిన శబ్దస్పర్శరూపములున్ను నిజగుణమయిన రసముదృశ్యమౌను. పృథ్విలో శబ్దస్పర్శరూప రసగంధములు నిజగుణములు గనుక దృశ్యమౌను. ఇవియె స్థూలపంచభూతములు.

ప్రశ్న. ఈస్థూలపంచ భూతములవల్ల గలిగిన వేవి?

ఉత్త. షట్తత్వములయ్యును, చతుర్విధములైన యోనులయ్యును, (సప్తవిధములైన యోనులయ్యును.) సప్తవిధములైన జన్మములుగలది స్థూలశరీరము.

ప్రశ్న. షట్తత్వములేవి ?

ఉత్త. చర్మము, రక్తము, మాంసము (జనాయువు) నరములు, అస్థి, మజ్జ, (క్రొవ్వు) అని యారువిధములాయెను.

ప్రశ్న. చతుర్విధములయిన యోనులేవి ?

ఉత్త. అండజ, ఉద్భిజ్జ, స్వేతజ, జరాయుజమని నాల్గువిధములు.

ప్రశ్న. సప్తవిధములైన జన్మములెవ్వి ?

ఉత్త. దేవతలు, మనుష్యులు, పక్షులు,మృగములు,భూమిమీద ప్రాకెడు జంతువులు; జలచరములు, స్థావరములు. ఇవి 84 లక్షలభేదములుగానుండును. ఈశ్వరుడు జీవులకీ స్థూలశరీరమును నిర్మించియున్నాడు. ఈవ్యష్టిస్థూలశరీరము నభిమానించిన జీవునకు విశ్వుడనియు, సమష్టిస్థూలవిరాట్టు నభిమానించిన ఈశ్వరునకు బ్రహ్మయనియు నామధేయము. వ్యష్టిసూక్ష్మశరీరము నభిమానించిన జీవునకు తైజసుడనియు, సమష్టిసూక్ష్మ హిరణ్యగర్భశరీరము నభిమానించిన ఈశ్వరునకు విష్ణువనియు, నామధేయము. వ్యష్టి

కారణ శరీరము నభిమానించిన జీవునకు ప్రాజ్ఞుడనియు, సమష్టి కారణావ్యాకృతశరీరము నభిమానించిన ఈశ్వరునకు రుద్రుడని యు, నామధేయము. ఇవియె జీవేశ్వర శరీరత్రయములు గలిగిన మార్గమని చెప్పబడును. ఇక విచారజ్ఞానముచేత శరీరత్రయములనులయముజేసిసాక్షియైనతానుండుస్థితిదెలుసుకొనవలెను.

ప్రశ్న. సద్గురు సన్నిధానమునందు శాస్త్రములవల్ల జీవాదిశరీరత్రయములను విచారించు పురుషుడెవడు?

ఉత్త. ఈవిశ్వతైజసప్రాజ్ఞులను వీరలచేత విచారించుదామనిన నాయా యవస్థలతో నాయాయభిమానులు లయమగుటచేత వారలచేత విచారించబడు జ్ఞానమున కనిత్యముకలుగును. గనుక జీవతుర్య ములోనుండు కూటస్థుడే విచారించుపురుషుడు.

ప్రశ్న. ఆవిచారించు విధము యేలాగు?

ఉత్త. జీవునికి వాచ్యలక్ష్యార్థమయిన యశుద్ధశుద్ధముల నీశ్వరునికి వాచ్యలక్ష్యార్థమైన యశుద్ధశుద్ధములనువిభజించి తెలుసుకొనుటయే.

ప్రశ్న. జీవునికి వాచ్యార్థమయిన యశుద్ధమేది?

ఉత్త. స్థూలశరీరములో జ్ఞానేంద్రియపంచక మొకటి కర్మేంద్రియ పంచక మొకటి వీటిని విభజించి తెలిసికొను నంతఃకరణములు నాలుగు వీటినన్నిటిని జేరికజేయు ప్రాణాది పంచక మొకటి; యీ యేడును కార్యోపాధి. ఈ యేడుపాధులను దాననిజీవుడభిమానించినదే త్వంపదయశుద్ధము.

ప్రశ్న. జీవునికి లక్ష్యార్థమయిన శుద్ధమేది?

ఉత్త. ఈ యేడుపాధులు తానుగానని వదలి వాటికి సాక్షిగానుండుటయే త్వంపదశుద్ధము.

ప్రశ్న. ఈశ్వరునకు వాచ్యార్థమయిన యశుద్ధమేది ?

ఉత్త. సర్వజ్ఞుడు, సర్వకారణుడు, సర్వేంద్రియామి, సర్వేశ్వరుడు, సర్వసృష్టి, సర్వస్థితి, సర్వసంహారము, అను నియేడున్ను కారణోపాధులు. ఈయేడు పాధులను దానని యీశ్వరుడభిమానించినదే తత్పద అశుద్ధము.

ప్రశ్న. సర్వజ్ఞుడనునది యేది ?

ఉత్త. సకలప్రపంచములలోను వ్యాపకమయిన కార్యములంతయు తెలిసి నిలుచుటయే.

ప్రశ్న. సర్వకారణుడనుట యేది ?

ఉత్త. సర్వజగములు నాశనమయియున్న తాను నాశనము కాకుండా నిత్యుడుగా నుండుటయే.

ప్రశ్న. సర్వేంద్రియామి యనగేమి ?

ఉత్త. సర్వజగద్విశాలమయిన దేహేంద్రియాదులకు లోవెలి నిండి యుండుటయే.

ప్రశ్న. సర్వేశ్వరుడననేమి ?

ఉత్త. సకల ప్రపంచములకు కర్తగా ప్రకాశించియుండుటయే.

ప్రశ్న. సర్వసృష్టియననేమి ?

ఉత్త. సర్వచరాచర ప్రపంచములను సృష్టించి నిలుచుటయే.

ప్రశ్న. సర్వస్థితి యననేమి ?

ఉత్త. సర్వజగములను పరిపాలనజేసి నిలుచుటయే.

ప్రశ్న. సర్వసంహారమననేమి ?

ఉత్త. సర్వజగద్విలాసములును తనలోపులనణగి నిలుచుటయే.

ప్రశ్న. ఈశ్వరుని లక్ష్యార్థమయిన శుద్ధమేది ?

ఉత్త. ఈ ఏడు పాధులు దానుగానని త్యజించి వీనికి సాక్షిచైతన్యముగా నుండుటయే తత్పదశుద్ధము.

ప్రశ్న. సంపూర్ణస్థితియేది?

ఉత్త. త్వంపదశుద్ధమైన జీవతుర్యము తత్పదశుద్ధమైన పరతుర్యము. ఐక్యమైన శివతుర్యమని తెలిసినిలుచుటయే సంపూర్ణస్థితి, మఱియు తత్పద, త్వంపద, శుద్ధములను ముఖ్యవస్తువులనిన్ని తత్పద, త్వంపద, శుద్ధములను లక్ష్యవస్తువులనిన్ని కొన్ని శాస్త్రములలో జెప్పబడును.

ప్రశ్న. వీటికి లక్షణవాక్యమేది?

ఉత్త. విడచిన లక్షణమునకు సంసర్గవాక్యమనిన్ని, విడువని లక్షణమునకు విశిష్టవాక్యమనిన్ని విడచివిడువని లక్షణమునకు అఖండవాక్యమనిన్ని, వాక్యత్రయములుగలవు. ఈ వాక్యార్థముల ప్రకారము చింతించియుండుచేత కలుగు యనుభవమును జెప్పవలెనని యనుగ్రహముచేసి యాచార్యుడు మౌనానందముగానుండు సమయములో శిష్యుడంతర్దృష్టియై స్వరూప సమాధిబొంది యపరోక్షాత్మానుభూతిబొంది చెప్పరాని సంతోషముతో లేచి నిలచియాయాచార్యునకు ప్రదక్షిణ నమస్కారంబు లాచరించి యంజలిహస్తుడై నిల్వగా నాయాచార్యులున్ను తను పూర్ణదృష్టిచేత సచ్ఛిష్యునిజూచి, ఆదరణముజేసి వానిని సమీపమునకుం బిలచి స్వానుభవ మడుగుచున్నారు. అది ఏలాగనిన:

ప్రశ్న. వత్సానీస్వానుభవమేది?

ఉత్త. స్వామీ జీవోపాధియైన కార్యోపాధులు యేడుచేతనుగూడి నిల్చిన స్థూలదేహము నభిమానించినవాడు విశ్వుడని, యిదియే జీవ

జాగ్రమని జూచినాను. ఈయేడుపాధులలో నింద్రియములైన రెండుపాధులువదలి కరణములు నాలుగు ప్రాణాదు లొకటియైన నైదుపాధులతోఁగూడిన సూక్ష్మదేహము నభిమానించినవాడు తైజసుడని యిదియే జీవస్వప్నమని చూచినాను. ఈయైదు పాధులతో కరణములు నాలుగువదలి ప్రాణాదియైన యొక యుపాధితో నిల్చిన కారణశరీరము నభిమానించినవాడు ప్రాజ్ఞుండని, యిదియేజీవ సుషుప్తియని జూచినాను. ఈయేడుపాధులయున్మై జీవసాక్షి మాత్రముగా శేషించి నిల్చిన జీవతుర్యమునుజూచినాను. తుర్యమయిన బోధయులయమయి విశ్వ స్వరూపమయిన సర్వసాక్షిగానుండు పరజాగ్రముజూచినాను. గొలుసు చేరికవలె సకలప్రపంచములును వేఱుగా కనిన జ్ఞానముమాత్రము తానుగానుండే పరస్వప్నమునుజూచినాను. చూచువాఁడు చూడబడినవి వదలిపోయి సర్వమును కనపడకుండు పరసుషుప్తిని జూచినాను; ఆసుషుప్తినిదెలిసిన జ్ఞానమయిన పరతుర్యమునుజూచినాను. కూటస్థుడున్ను బ్రహ్మమున్ను ఒకటియని తెలుసుకొనిన శివజాగ్రమునుజూచినాను. అనాదిగా సకల జగత్తు తానుగా నుండియు, యుండినామే యను వాసననువిడచి యుండిన సాక్షియే తానని తెలుసుకొనిన శివస్వప్నమునుజూచినాను. కనబడు జగమంతయు జ్ఞానరూపమని తెలిసి యజ్ఞానమునువిడచి మనోలయమయిన శివసుషుప్తిజూచినాను. ఈసుషుప్తినిదెలిసికొన్న జ్ఞానము సర్వసాక్షి తానుగాగని అనుభవించు శివతుర్యమునుజూచినాను. ఈతుర్యమే సచ్చిదానందములయమై పరమైన మహాకారణ శరీరమని యీ తుర్యములయమునుయినచోటు అతీతమయిన శుద్ధబ్రహ్మమని జూచి

నానని విన్నపము జేసిన శిష్యుని. యాయాచార్యుఁ డాదరించి వ
త్సా సకలవేదోపనిషదర్థములలో చెప్పఁబడు వస్తువున్ను మాయా
నుభవమున్ను యిదియే గనుక యిందుకు సందేహము విపరీతము
రాక దేహముపడుపర్యంతము యనుసంధానము జేసియంత్యములో
విదేహకైవల్యమును బొందుదువుగాక యనికటాక్షించిరి.

—(*) ఉత్పత్తి ప్రకరణము సంపూర్ణం. (*)-

IV స్థితిప్రకరణము.

పూర్వముజెప్పిన రెండు ప్రకరణములవల్లను సమాధిలో సహజాత్మానందానుభవముగలిగి దేహాదిప్రపంచములు మొదలగునవి స్వప్నములో కనినవస్తువులవలె స్వానుభూతిమాత్రము ప్రకాశించు శిష్యునికి సకల వ్యవహారములు సుషుప్తివలె-అయి సత్తామాత్రమైన బ్రహ్మానందానుభవ సాక్షాత్కారముదయమగుటకుగాను స్థితిప్రకరణమును జెప్పుచున్నారు.

శ్లో॥ ఉత్థాయ జస్తుసుసీ ప్రాప్యసత్యగుణాంత్సదా ।
ప్రపంచవ్యవహారాదీన్ కృత్వాత్రైశుద్ధమానసః ॥ ౧ ॥
నిర్ముక్తసర్వసత్కేచ్ఛిద్విహాయాశాదిపాశకాన్ ।
భాసంతే భాసురైః ప్రాజ్యం గుణైశ్శిష్టాహివిష్టపే ॥ ౧ ॥
ద్వివిధా తే ప్రవర్తంతే । సమాధిం ప్రాప్తిముత్తమాం ।
ఉన్ముచ్య నామరూపాదీన్ । వ్యాపకాన్ భవబంధకాన్ ॥ ౧ ॥
సమాధౌ దీవ్యతేవన్తు । విరక్తాస్త్యక్తసంసృతిః ॥
ఆచరన్సాంతసమాధిం । నామరూపాదిసంయుతః ।
ఇతరైరక్షేయమన్యో । గృహాస్తః ప్రవిరాజతే ॥ ౧ ॥

—(*) టీకకు వివరము. (*)—

ప్రశ్న. వ్యుత్థానసమాధిలోనుండి వచ్చి దానంద స్వానుభూతిమాత్రముగా రమించు జీవన్ముక్తులు సకల వ్యవహారముల జేయుదురా?

ఉత్త. చేయుదురు. అందుచేత హానిలేదు.

ప్రశ్న. అదియేలాగు?

ఉత్త. జీవన్ముక్తులు బహిర్జ్ఞప్తియునకు హేతువుగానుండు రజస్తమోగుణ ములను విడచి ముక్తికిహేతువైన సత్వగుణ మాత్రముగా నుండి వర్తమానకాలములో సంభవించు అనేక కార్యములు చేసినప్ప టికిన్ని అందువల్ల వచ్చువికారము లొకటిన్ని వారల దహింప చాలను.

ప్రశ్న. అదేలాగు?

ఉత్త. సూర్యాస్తమానమై యంధకారమైన రాత్రివచ్చినప్పుడు కలువలు యంతమాత్రము ముకుళించవు. తెలిమతామరలంతయు ముకు ళించుకొనును. ఆప్రకారము తెలిసికొన్నవారు మాయాకార్య ములగు నానావిధ ప్రపంచ వ్యవహారములలో జేరియు జేరక లేక సుఖదుఃఖవిలక్షణుల లయేచోట్లనైన నిఖండవ్యాపక చిన్మా త్రముగాని హితమహితములో సమదృష్టి గలవారు నుం దురు. అట్టివారే మంచిమార్గము ప్రవర్తించుచుందురని పెద్దలు చెప్పుదురు.

ప్రశ్న. అయితే వారొకరితోకూడరా?

ఉత్త. శాంతి, విచారము, సంతోషము, సాధుసంగమము, అను సత్పురు షులతోడనేగాని వారినే ఆభరణముగా ధరించియుందురు.

ప్రశ్న. వారు తనకు చిత్తానిభోగములలో నిచ్ఛకొందురా?

ఉత్త. సముద్రమైనదిశనకుండుగట్టును దాటక వేరొకటిని చేరకయుం దులవలె జీవన్ముక్తులున్ను ఏమునుండు భోగము లనుభవించు టతప్ప వేరుభోగముల నిచ్ఛయించరు.

ప్రశ్న. ఆదిత్యునివలె నిచ్ఛాయత్నము లేక వర్తమానకాలములో వచ్చు పనులనుగురించి పొందియు పొందని మనసుతోనుండి నష్టుచునవే

యములో నాజీవన్ముక్తులుండు స్థితియేది ?

ఉత్త. విడువకుండుట, విడుచుట, విచారము, తేటగా దెలుసుకొనుట, నొచ్చుకొనుట, త్రిప్పుకొనుట, యోచించుట, తీర్చుట, చూచుట, నిశ్చయించుట, అయినస్థితిలోనుందురు.

ప్రశ్న. విడువకుండుట అనగా యేది ?

ఉత్త. దుఃఖములేని సుఖనిల్కడలోనుండు పెద్దలయొక్క సత్సంగము.

ప్రశ్న. విడుచుట యనగా యేది ?

ఉత్త. రజస్తమోగుణముల గలిగిన దుష్టులయొక్క దుస్సంగము.

ప్రశ్న. విచారమననేమి ?

ఉత్త. నేనెవడు, ప్రపంచమేది, యని విభజించి తెలుసుకొనుట.

ప్రశ్న. తేటగా తెలుసుకొనడమనగానేమి ?

ఉత్త. గురు, శాస్త్రములు, బుద్ధి, వీట్లచేత తీర్మానించిన నిలకడ.

ప్రశ్న. నొచ్చుకొనుటయనగానేమి ?

ఉత్త. తన్ను తెలుసుకొనుదారి విషయముగా నొచ్చుకొనుట.

ప్రశ్న. త్రిప్పుకొనుట యనగానేమి ?

ఉత్త. సకలకర్మములలోను, నేను, నాది, యని యభిమానము జేయకుండుట.

ప్రశ్న. యోచించుట యనగానేమి ?

ఉత్త. సర్వముతానని తలంచుట.

ప్రశ్న. తీర్చుట యనగానేమి ?

ఉత్త. శరీరములోవచ్చు శోకతాపములు.

ప్రశ్న. చూచుటయననేమి ?

ఉత్త. సర్వచరాచర ప్రపంచములోపల బైట నిండి వ్యాపించియున్న తన స్వరూపమునుజూచి నిలుచుటయే.

ప్రశ్న. నిశ్చయించుట యననేమి?

ఉత్త. బ్రహ్మాదిస్తంభ పర్యంతము నిండియుండెడి చిత్తనిత్యము, వాటినంతయు తనవ్యాపకమేనని నిశ్చయించుట. ఈలాటి కార్యములో ని జీవన్ముక్తులయియుందురు.

ప్రశ్న. సత్వజన్మము యెందుచేతవచ్చును?

ఉత్త. ముందుజన్మములలో జేసిన తపఃఫలప్రయత్నములచేత వచ్చుచేను గాని వేరే కర్మములచేతరాదుగనుక సత్వగుణమే మోక్షమును నిచ్చును. మిగత రెండుగుణములు మాయాకార్యమైన జనన మరణ సంసారదుఃఖములనిచ్చును.

ప్రశ్న. ఈసత్వగుణము నెవరు పొందియుందురు?

ఉత్త. ఇకజన్మముబొందక ముగింపైన జన్మముగలవారుకలిగియుందురు.

ప్రశ్న. రజస్తమోగుణము లెవరుకలిగియుందురు?

ఉత్త. మంటపమును స్తంభములు భరించుకొని యున్నలాగున సకలజీవులు ఈ రెండుగుణములలో జిక్కి భరించుకొనియుందురు. గనుక స త్వగుణమునుబొంది రాజసతామసగుణములను విడిచినవారలు జననమరణ ప్రవాహములోనుండి దరిజేరినవారు.

ప్రశ్న. ఏలాగువిడచెదరు?

ఉత్త. సత్వగుణమును ధరించుకొని రాజసతామసములనందుచేత వచ్చు పాశబంధములను సర్పములు చర్మమువిడుచులాగు జారవిడుతురు.

ప్రశ్న. అది ఏలాగు?

ఉత్త. సర్వముతానుగా ప్రకాశించుటవలన తాను వేరు ప్రపంచము వేర నెడి ద్వివిధభావమువదలి బ్రహ్మామయమయినచిత్తునందుకలిగినవాడు.

రూపకల్పనలు యావత్తు సముద్రజలమే అలలు మొదలయినవిగాకనబడు భంగిమిథ్యయేగాని, సత్యముకాదు. శోకమోహములు పుట్టుటగిట్టుటయున్ను పుట్టిగిట్టితపించబడువారున్ను లేరు, వచ్చినది, పోయినది, తలచునదియేమిలేదు. ఏకముగా ననేకముగా నెప్పటికిన్ని యుండువస్తువే యెచ్చోటను సర్వవ్యాపకముగా వ్యాపించి సత్తామాత్రముగా బ్రకాశించునని చంచలరహితమైన యూహాబుద్ధిచేత దెలిసి సకలదుఃఖములను విడుపించుకొని సత్వగుణముగా మిగిలియుందురు.

ప్రశ్న. ఇంక నేలాగుందురు?

ఉత్త. స్వరూపవ్యాపకములో నిల్చి పూర్ణచంద్రప్రకాశమువలె శాంతి పొందిమహానందముగా మణిప్రభవలె ప్రకాశించుచు, నిర్మలముగా వర్తమానకాలములో వచ్చు వ్యవహారములను సమదృష్టిగా జూచి తగిలితగలకయవిమనకొనసోయిచ్చయు కాదని విసుకు విడచి యుదాసీనమాత్రముగా నుందురు.

ప్రశ్న. సత్వగుణములో మాత్రము జ్ఞానము సులభముగా గలుగుచున్నదని యనుట యెట్లు?

ఉత్త. ఉత్తమమైన వెనుకచేసినముందు బిందువు ముత్యములయిన రీతి సత్వగుణములో జన్మించినవారే శ్రేష్ఠులు. మంచివారలు, స్నేహితులు, తెలిసినవారు, అనిత్యములను బోగొట్టుకొన్న నిత్యముక్తులు జ్ఞానులు అని విశిష్టనామములను బొందుదురు. వారలకే జ్ఞానము సులభముగావచ్చును.

ప్రశ్న. వారలు తగిలితగలక కార్యములుచేయుటయెట్లు?

ఉత్త. సూర్యుడొచ్చలేక కిరణములచేత ప్రకాశించియుండగా అవన్ని కాక

ఫలముచేత క్షణము, ఘడియ, ఝాము, దినము, నక్షత్రము, వారము, పక్షము, మాసము, ఋతువు, ఆయనము, సంవత్సరము, మొదలయినవి కనపడుచుండఁగా జీవన్ముక్తులు భూతకాలములోను భవిష్యత్కాలములోను, వస్తువులను జింతించక వర్తమానకాలములో వచ్చుకర్మలు మాత్రము తమస్వానుభవముగా జూచి వ్యవహరించుదురు.

ప్రశ్న. ఈప్రకారము విచారజ్ఞానఫలముచేత ద్వివిధబుద్ధివదలి యద్వైతానంద స్వరూపమాత్రమయిన జ్ఞానులను కామాదులు తగులుపడికష్టపెట్టవా?

ఉత్త. వజ్రకవచము ధరించినపురుషుని ఆయుధములు కష్టపెట్టనటువలె చిన్మాత్రముగా ప్రకాశించు జ్ఞానికి కామాదులు తగులుపడి కష్టపెట్టవనీ సిద్ధాంతము.

ప్రశ్న. వజనాభి సదృశమయిన మోహము తీగవెలచుటకు మూలముగాను శోకమనెడి సర్పముండి రాజ్యముచేయు చోటుగానుండు దేహమును నేననుసత్యబుద్ధి జేయించు నజ్ఞానమనెడు మూలము ఏకముగానునిత్యముగానుండుస్వరూపస్వభావముగలిగినతక్షణమే వేరుతో నాశనమౌనని చెప్పిన శ్రుతియుక్తి ప్రమాణములుండగా జీవన్ముక్తులు నేనుపోయినాను, వచ్చినాను, నిద్రించినాను, మేలుకున్నానని చెప్పనచ్చునా?

ఉత్త. వారలేలాగు చెప్పినను గమలపత్రోదకమువలె దగిలి దగలకయుందురు. వారల చిత్తముపోయిన చోటెల్ల చిదానందముగా రమించియుండును. అందుచేత బాధలేదు. అల్లులేక నామరూపములలో జ్ఞితమైనది మొగిదిపడదనేని మనస్సుచెడదు. ఱం

ధములు చేరవు. గనుక నగపడు వస్తువులేలేదని సర్వము చిత్తుగా కనినపుడల మనస్సు లేకపోవును. అదియే మోక్షము.

ప్రశ్న. అయితే ప్రపంచవ్యవహారములను జ్ఞానులేలాగు కనియుందురు ?

ఉత్త. నేను లేదు, ఇదియను విషయము లేదు, యనిరూపము లేని జ్ఞేయములవలె దాను బరిపూర్ణస్వరూపమని తనస్వరూప వ్యాపకములో నగుపడిన నామరూపములు ప్రకాశించుచున్నదనిన్ని తనయొక్క సచ్చిదానంద స్వరూపము తప్ప నామరూపముల కాధారము లేదనిన్ని సచ్చిదానందమను మూడున్ను స్వరూపసంబంధమనిన్ని నామరూపములు రెండున్ను మాయాసంబంధమని జూచి మాయాసంబంధమును విడిచి సర్వము సత్తామాత్రమైన స్వరూపమేయని దృఢముగా జూచియుందురు. అలాటి పెద్దలు ఆశ యనుబంధము లన్నిటిని అసంకల్పమనెడు ఖడ్గముతో గోసివేసెను దేహభావమును నేనని చెప్పని బల్లెముతో గ్రుచ్చి యున్ని నసించిన స్వరూప స్వభావమే తానని భావించిన భావనచేత జననమరణములేని ముక్తి స్వరూపమగుదురు.

ప్రశ్న. ఈజీవన్ముక్తులకు నేకదేశముగా నధిక సుఖము వచ్చినను, దుఃఖము వచ్చినను ఆసుఖియులో రమించియు దుఃఖములో గష్టపడి యుందురా ?

ఉత్త. అట్లుండరు. సుఖము, భయము, కోపము, దుఃఖము, ఓర్వలేనితనము, మొదలయినవి వచ్చినను వీటికొకవస్తువుగా జూడక సత్తామాత్రముగా కని ముక్తివలె విశ్రాంతిబొంది స్వరూపభావనను విడువక యుందురు. ఇదియే శివజాగ్రము. ఈజాగ్రతలోనుండి యొక నిమిషమైనను వదలని వారలె జీవన్ముక్తులు.

ప్రశ్న. సకలవాసనలను సుషుప్తివలె అయి విశ్రాంతిగా తెలిసినపూర్ణ దృష్టికలిగిన జీవన్ముక్తత్వముపొందిన పెద్దలుమరల ఈజగములో వర్తించుదురా ?

ఉత్త. మాయామయమయిన ఆశపాశములనున్ను సకల వాసనలనున్ను విడచి అంతరమునందు చిన్మాత్రముగాను బయటసకల లోకాచార క్రియలు చేసియుందురు. ఇదిగాక బాహ్యపనుల నారంభించి చేయువారివలె నటించియంతరమందేక కార్యమును జేయనివారలు గాన అహంకార రహితులు గానుందురు. ఇదియునుగాక ఆకాశమువలె అరూపుగాను ఆవరణమును వదలి సకలనామరూపగుణతులు లేకనేకవిధములుగా జగమునందాడుదురు.

ప్రశ్న. ఈలాగు సత్వగుణముతోగూడి యుండియు జన్మములేదనుట యేలాగు ?

ఉత్త. వేయించిన విత్తనములు తినుటకు వుపయోగపడుటయేగాని మొలచుటకు గారణము కానటువలె సత్వగుణము శుద్ధవాసనకు గారణమైనసహాయమై జీవన్ముక్తులవద్దయుండుటవలనజన్మములేదు.

ప్రశ్న. శుద్ధవాసనయనసేమి ?

ఉత్త. సత్యమునువిడువక నొకటైన యాత్మధ్యాన మాత్రముగాను నిర్వికల్పముగానుండుటయే శుద్ధవాసన. ఇదిసుఖముగా నుండుట వలన యిందులో సదాకాలము సుషుప్తివలె లయపడి యుండువారలే సహజసమాధిని బొందియుండువారలు.

ప్రశ్న. స్వరూపసమాధిని బొందినవారు లెన్నివిధములుగానుందురు ?

ఉత్త. రెండువిధములుగా నుందురు.

ప్రశ్న. అవి యేలాగు ?

ఉత్త. నానావిధ వ్యవహార కార్యములతోగూడ చేసి సమాప్తి జేయుచారును, వాటిలో ఫలములేదని సన్న్యాసియై యేకాంతముగా ప్రత్యేకమైన చోటనుండి సమాధి జేయువారలుగానుందురు. అలాగైనను వారలిద్దరికి మోక్షఫలము వకటేయగును.

ప్రశ్న. అది యెటువలెను?

ఉత్త. ఇద్దరి హృదయములు శీతలమాత్రముగానుండును. ఆ శీతలమే వారలనంత జన్మములలో జేసియుండిన తపఃఫలమని చెప్పుదురు. ఆయానుభవములో నెల్లప్పుడు సుఖించియుండువారి యొక్క మనస్సు యేకదేశకార్యములో బ్రవేశించి చలనమైనందుచేత వచ్చు వ్యాకులమువల్ల వారికి యేకహానివృత్తియులేదు; వారు సమదృష్టిగానుండి ఉన్మత్తునిచందంబున వేషకులు నభినయించుచునుండి యొక కష్టములేక సుఖసమాధిలోనుందురు. గనుక తెలుసుకొన్నవారు వ్యవహారముల జేసినను దానిని విడిపించుకొని సదానిష్ఠులుగా స్వరూపసమాధిలోనుండినను, యిద్దరికి మోక్షఫలము సమముగా నుండును, తప్ప హెచ్చు తక్కువలులేవని శృతిస్మృతులలో జెప్పబడియున్నది.

ప్రశ్న. వ్యవహారమువదలి సదానిష్ఠులుగానుండు వారెచ్చటవసియింతురు?

ఉత్త. అలాటి పరమయోగులు నిద్రించినను, మేలుకున్నను, వ్యవహారముల జేసినను, చేయకయుండినను సదాంతర్ముఖదృష్టియుండుటవలన యిల్లు, పట్టణము, అడవి, యివియంతయు సమముగా నెంచియుందురు. వారల మనస్సుయెప్పుడును విశ్రాంతి బొందియుండుటవలన శీతలముగానేయుండును. అందుచేత గనపడు జగత్తు కూడ ఆశీతలముగానే ప్రకాశించును. ఈలాటి అంతర్ముఖ

నిష్ఠలేనివారలు వనములందున్న గుహాలలో, నాసనములఁగట్టుకొని యుండినను మనస్సు బహిర్ముఖము బొందియుండుటచేత నావనములు, గుహాములంతయు, యిల్లు పట్టణములుగానే యగపడుచుండును. గనుక నొకకార్యము జేసినను కార్యములను విడచినను, సుఖసమాధిలోనుండినను, అంతర్ముఖనిష్ఠకలిగిన జ్ఞానుల మనస్సువిశ్రాంతిబొంది యతిశీతలముగా స్వరూప సమాధిలో దానే సుఖించియుండువారలకు శృతియందిచ్చ లేదని శృతిస్మృతులలో జెప్పబడుచుండుట సిద్ధాంతము.

—(*) స్థితి ప్రకరణము సంపూర్ణము. (*)—

—:0:—

V ఉపశాంతి ప్రకరణము.

పూర్వము చెప్పిన నాలుగు ప్రకరణములవల్లను స్వరూప సమాధిని బొంది నిష్ఠాపరుడైన శిష్యునికి మనస్సుపోయిన స్థళమంతయు చిదానంద ముగాకారమించి సహజానుసంధానానుభవము దృఢముగుటకు నిమిత్తముపశాంతి ప్రకరణమును జెప్పుచున్నాను.

శ్లో॥ జననందుర్లభంలోకే । నరయోనౌకదాచన ।
జాతోపివేదశాస్త్రాణాం । వివేకోహిసుదుర్లభః ॥ ౧ ॥
జ్ఞాత్వాతథాపివేదాంతే । జ్ఞానసిద్ధిరసుదుర్గమః ।
సంప్రాప్తౌబ్రహ్మవిద్యాయాం । ధ్వంసోజ్ఞానస్యదుస్తరః ॥ ౨ ॥
విపరీతసందేహాదీన్ । విచారేణాహృతోపిచ ।
నభవేదజ్ఞానధ్వంసస్త్వపరోక్షేసుఖప్రదే ॥ ౧ ॥
అజ్ఞానంతాదృశంశాస్త్రా । త్సద్గురోశ్చనశ్యతి ।
ఆత్మద్రోహిసతుద్వంద్వో । వేదేనిగదితోబుధైః ॥

—(౦) వీటికి వివరణము. (౦)—

ప్రశ్న. సకల సందేహ విపరీతములు విడువబడి ప్రపంచ వ్యవహారములు మొదలగునవి సుషుప్తివలె సదానిష్ఠులుగా విశ్రాంతిబొందియుండి యు వివేకుల మనస్సులో నొకవేళ యేకదేశముగా కర్మవశము చేత సమదృష్టివదలి యజ్ఞానమైన అసంభావన కనబడెనేని వార లకు మోక్షము లేదా?

ఉత్త. అలాగైన పెద్దలమనస్సులోన సంభావనలు రాచాలకు. వార

లకు గర్మలు లేవు. అట్లు లేక ఒక వేళ యేకదేశముగా గలిగినేని
వారలకు మోక్షము లేదు.

ప్రశ్న. అది యేలాగు?

ఉత్త. ఈప్రపంచములో సృష్టించు కాలమందు మనుష్యజన్మము పుట్టు
టయఱుదు. పుట్టినేని వేదాధ్యాయనమునకు గావలసిన బ్రహ్మ
కులములో పుట్టుట యఱుదు. అట్లు పుట్టినేని మూగిగాను, చెవ్వు
డుగాను, గుడ్డివాడుగాను లేక పుట్టుటయఱుదు. పుట్టినేని న
పుంసకుడు లేక పుట్టుటయఱుదు. ఆలాగు పుట్టినేని విద్యాభ్యా
సము చేయుటయఱుదు. అట్లు విద్యాభ్యాసము చేసినేని వేదా
ధ్యాయనము చేయుటదుర్లభము. అట్లు చేసినేని వాటిలో నిర్ణి
తమైన కర్మల జేయుట యఱుదు.

ప్రశ్న. ఆకర్మ లేవి?

ఉత్త. నిత్య, నైమిత్య, కామ్య, నిషేధ, ప్రాయశ్చిత్తములనంబడు నై
దువిధములు గలవు.

ప్రశ్న. నిత్యకర్మ యననేమి?

ఉత్త. స్నాన, పాన, సంధ్యావందన, జప, హోమ, దేవతర్పణ, వైశ్వ
దేవ, పశువంధన మొదలయినవి.

ప్రశ్న. నైమిత్య కర్మ యననేమి?

ఉత్త. సంక్రాంతి, పర్వం, అర్ధోదయం, మహోదయము, మొదలుగా
గల పుణ్యదినములలో స్నానము చేయడము మొదలగునవి.

ప్రశ్న. కామ్యకర్మ యననేమి?

ఉత్త. అశ్వమేధ, రాజసూయ, పౌండరీక, మొదలగు యాగములు చే
యుట; సోమవారవ్రతములు మొదలయినవి చేయుటయే.

ప్రశ్న. నిషేధకర్మయనగనేమి?

ఉత్త. పరస్త్రీగమనము, దొంగతనము, చంపుట, మధుపానము, అబద్ధము, వీనిని చేయక నియమముగానుండుటయే.

ప్రశ్న. ప్రాయశ్చిత్త కర్మయనగనేమి?

ఉత్త. చాంద్రాయణాదులు, పర్వతమందు సంచరించుట, జలభక్షణము, వాయుభక్షణము, తీర్థయాత్ర, మొదలగు కర్మలు జేయుటయే.

ప్రశ్న. ఈకర్మములచేత ఫలము లేవి?

ఉత్త. దేహముండుపర్యంతము నిత్యనైమిత్యకర్మముల జేయుచు వచ్చిన ప్రారబ్ధముపోవును. కామ్యకర్మచేయుచువచ్చిన స్వర్గభోగములు కలుగును. నిషేధప్రాయశ్చిత్త కర్మముల జేయుచు వచ్చిన సంచితము దొలగిపోవును. అందుచేత ముక్తికలుగునని కొందరు జెప్పుచున్నారు. అయితే అది ముక్తికాదు.

ప్రశ్న. అదెట్లు?

ఉత్త. కామ్యకర్మములచేత జ్ఞానము రాచాలదు. స్వర్గఫలముమాత్రమువచ్చును, దానిని బొందెనేని మరల జననమరణమే వచ్చును తప్పముక్తిరాచాలదు. నిషేధకర్మము, ప్రాయశ్చిత్తకర్మము, పురుషునికి కర్మములో నధికారముగలుగ జేసి ప్రత్యవాయము బోగొట్టును. ఈప్రకారము త్రివిధకర్మములు జ్ఞానసాధనములుకావు. పైచెప్పబడిన నిత్యనైమిత్యమను రెండుకర్మములు మూడువిధములుగానున్నవి.

ప్రశ్న. అది యేలాగు?

ఉత్త. సత్వకర్మము, రాజసకర్మము, తామసకర్మము, అని మూడువిధములు. వాటిలో రాజసతామసమైన రెండుకర్మములు జనన

మరణదుఃఖమును వృద్ధిచేయును, దానివలన జ్ఞానము గాచాలదు. సత్వకర్మముమాత్రము చిత్తశుద్ధిగలుగజేయుటవల్ల జ్ఞానసాధనే మాపు. ఈప్రకారము కర్మముచేతనేకదేశముగా గలుగు చిత్త శుద్ధినిగురించి కొందరు జ్ఞానసాధనకరమని చెప్పుచున్నారు. అయితే ఈసత్వకర్మము చేయునప్పుడీశ్వరార్పణముగా చేయువల యునని పెద్దల వాక్యముండుటవలన నిష్కామ్యముగాజేయు సత్వ కర్మము చిత్తశుద్ధికికారణమేగాని మోక్షమునకు కారణముకాదు యని చెప్పుటవల్ల నిష్కామ్యకర్మముచేత చిత్తశుద్ధిగలిగి దాని చేత సద్గురులాభముకలిగి దానివలన శ్రవణాదులుకలిగి అందువ లన జ్ఞానముకలుగునని చెప్పబడియున్నది.

ప్రశ్న. ఈశ్వరార్పణము చేయుటలో చిత్తశుద్ధివచ్చునని జ్ఞానము దేనిచే తవచ్చును?

ఉత్త. సద్గురువల్లను, శాస్త్రములవల్లను తెలియవలసినది. దీనికి ప్రమాణము.

మ॥ తనుఁదాఁ గానమిఁ గాలకోమిడిసి దుర్దాంతోరుగానర్తమం ।
దునజన్మంబుఁజరించుసుఖదస్తోత్రక్రియాధాత్రిని ।
ల్వానివాసంబిసుమంత లేకజనస్రాతంబులోఁజిక్కుఁగావున
స్వాత్మానుభవంబుదాఁకనుకొనీక్షూహింపుమీయర్థముం ॥

తా॥ ఓయిశిష్యుడా జీవసాక్షియైన కూటస్థుడవు తాను, ఈశ్వరసాక్షి యైన పరబ్రహ్మను తన్ను గాదెలియనివాడు స్థూలసూక్ష్మకారణము దేహ భ్రమలలోఁదగిలి నేను నాపుత్రపుత్రాదులని సంసారములని అనుచు సు ఖిని దుఃఖిని అనునవి మొదలగు మాయికములైన దుర్వ్యాపులనుపొంది పోయిలేక యుగ, సంవత్సర, మాసాది, కల్పిత భేదములుగల కాలమునను

చక్రమందు చిక్కుపడి దిక్కుగానక సుడిగాలిలోబడి వడికి గిరగిరతిరిగెడు చందమున నానావిధజంతువుల గర్భములో పుట్టుచు పుణ్యపాప మిశ్రకర్మ ఫలములగు సుఖదుఃఖముల ననుభవించిగిట్టుచు ఈవిధమున అస్మచ్ఛబ్ద లక్ష్యార్థమగు పరబ్రహ్మమే నేననునట్టి తెలివిపుట్టువరకు నుండును. కా బట్టి నీవిట్లును మనస్సునబెట్టి నేనను ఆత్మజ్ఞానము లేనందున ఈ తీరున పుట్టుచుగిట్టుచుచుంటివని తెలుసుకొని నన్ను నీవెఱుగునట్టి నిష్ఠయందు ప ట్టుదలగలిగియుండుమని తాత్పర్యము.

శా॥ తానైకన్గొనఁదన్నుఁజూఁడదనకున్నాధారేశునాయీశుడే ।
హానోపాధులువీడివెన్కదగనూహింపంబరబ్రహ్మమా ।
నేనేజ్ఞానమునీవునన్నడుగనీకిచ్చంచెల్పితిన్దీనన ।
న్మానింపన్నినునంటవేవ్యథలుస్వాత్మప్రబుజ్ఞభాసిల్లగన్ ॥

తా॥ ఓయి శిష్యుడా, "కార్యోపాధిరయంజీవః కారణోపాధిరీశ్వరః" అనెడు స్మృతివలన కార్యోపాధియైన జ్ఞానమును అంతఃకరణమును దానికి అధిష్ఠానమైన బ్రహ్మాభిన్నకూటస్థ చైతన్యమును, ప్రతిబింబ చైతన్యమును, శరీరత్రయమును వీనియందలి యధ్యాసమునుగూడి జీవుడనఁబడును. కారణోపాధియైన మాయయును, అంతఃకరణము దానికి నధిష్ఠానమైనబ్రహ్మచైతన్యమును, ప్రతిబింబచైతన్యమును, శరీరత్రయమును వీనియందలి యధ్యాసమునుగూడి యీశ్వరుఁడనఁబడును. పైఁజెప్పబడిన లక్షణములుగల జీవుడైన తాను గురూపదేశమువలన తన్నును తనకు ఆధారమైన యీశ్వరుని విచారించి కించిజ్జ్ఞత్వాదిగుణములుగల జీవత్వమును జహల్లక్షణముచేతవిడిచి అజహల్లక్షణముచేత సర్వజ్ఞత్వాదిగుణములుగల యీశ్వరత్వమునుబొందిన పిమ్మట జీవేశ్వరోపాధి కారణములగు మూలతూల అనుపేర్లుగల అవిద్యను మాయనువాని కార్యములయిన

ప్రతిభాసములకు సర్వజ్ఞత్వాదిగుణములునుగల యీశ్వరత్వమును జహల్లక్షణముచేత వదలి అజహల్లక్షణముచేత దానికి నాధారభూతుడును సచ్చిదానందాదిగుణములుగలవాడును అయినపరబ్రహ్మము తానగుచున్నాడు గనుక నీవును నామాటలయందు నమ్మకముగలిగి బ్రహ్మనిష్ఠగలవాడవైతివేని నీయంతఃకరణమందు అపరోక్షజ్ఞానము ప్రకాశించి సర్వదుఃఖములుతీరి ముక్తుడవగుదువని తాత్పర్యము.

అని చెప్పియుండుటచేత విచారజ్ఞానముకలుగు నిమిత్తము సకల కర్మలనీశ్వరార్పణముగా జేయవలయును. ఆఫలముచేత శివుడే దయకలిగి జీవకారుణ్యము, ఈశ్వరభక్తి, పాశవైరాగ్యము, బ్రహ్మజ్ఞానము, అనునాలుగు నొక దివ్యమైన శరీరముగా నవతరించిన సద్గురులాభము కలుగును. అందుచేత శ్రవణముగలుగును. దానివలన మననముకలుగును. అందువలన నిదిధ్యాసముగలుగును. దానివలన వివేకజ్ఞానము కలుగును, అందువలన తన్నును యజమానుని భావించి తెలుసుకొనవచ్చును. కైవల్యము మొదలగుశ్రుతులయందు చెప్పబడియున్నది.

ప్రశ్న. తన్ను తెలుసుకొనువిధ మేలాగు ?

ఉత్తర. ప్రపంచములో శబ్దాదివిషయములుగా గనబడు ఇంద్రియజ్ఞానమంతయు జీవుడే యనుభవించునని అజ్ఞానముచేత జెప్పినయెడల ఈ ఇంద్రియములవల్ల గనబడు నామరూపములంతయు యింద్రియములకు గనబడునేగాని చిదాభాసుడైన జీవునికి లేదని యనుభవము గలుగును. యేలాగనిన మంచిచెడ్డ శబ్దములను దెలిసి కనుగొనుటకు వినుట శ్రోత్రేంద్రియమేకాని జీవుడు దెలసికొనజాలడు.

ప్రశ్న. అది యేలాగు ?

ఉత్త. చెవిటివాండ్లకు జీవుడుయుండుటవలన ఆజీవుడు శబ్దమును యెరుగవలయును. అట్లులేమిచేత శబ్దమును దెలుసుకొనుట శ్రోత్రేంద్రియమే, దానిని జీవుడు దెలసుకొననందున దనమీద నారోపణ చేసుకొని నేనేశబ్దమునుగ్రహించేవాడనని చెప్పడమేగాక జీవునికి నిభిన్నజ్ఞానము గాలత్రయములోలేదు. త్వగింద్రియ బుద్ధియైన స్పర్శము జీవుడుదెలుసుకొనిన యడల తిమిరవాయువు కొన్నవారలయందును జీవుడుయుంపుటవలన నాజీవుడు సీతోష్ణస్పర్శమును గనుగొనవలెను. అట్లులేమిచేత స్పర్శమును గనుగొనుజ్ఞానము త్వగింద్రియమే, దానిని జీవుడు దెలుసుకొనక తనమీద నారోపణము జేసుకొని నేనేస్పర్శమును దెలుసుకొనువాడనని జెప్పుట యేకాక జీవునికి భిన్నజ్ఞానముగాలత్రయము లోలేదు. నేత్రేంద్రియజ్ఞానమైన రూపము జీవుడు కనుగొనిన యడల గ్రుడ్డివాండ్లకు జీవుడుయుండుటచేత ఆజీవుడు పంచవర్ణములను దెలుసు కొనవలయును. అట్లులేమిచేత రూపమును దెలుసుకొను జ్ఞానమునేత్రేంద్రియమే, దానిని జీవుడు దెలుసుకొనక తనమీద నారోపణము జేసుకొని నేనేరూపముగనుగొనువాడనని జెప్పుటయేగాక జీవునికి భిన్నజ్ఞానము గాలత్రయములోలేదు. జిహ్వేంద్రియజ్ఞానమైన రసము జీవుడేకనుగొనిన యడల దోషముపొందినవారలలోగూడ జీవుడు షడ్రుచులను విభజించి తెలుసుకొనవలయును. అట్లులేమిచేత షడ్రుచులను దెలుసుకొనుజ్ఞానము జిహ్వేంద్రియమే, దానిని జీవుడు దెలుసుకొనక తనమీద ఆరోపణముజేసుకొని నేనేరుచులను గనుగొనువాడనని జెప్పుటయేగాక జీవునికి భిన్నజ్ఞానము గాలత్రయములోలేదు. ఘ్రాణేంద్రియబుద్ధియైన గంధము జీవుడే

కనుగొనినయెడల ముక్కు లేనివారికి గూడజీవుడుండుటచేత నాజీవుడు మంచిచెడ్డ గంధమునువిభజించి తెలుసుకొనవలెను. అట్లు లేమిచేత గంధమును విభజించి తెలుసుకొను జ్ఞానము ఘ్రాణేంద్రియముమే, దానిని జీవుడు తెలుసుకొనక తనమీద నారోపణచేసుకొని నేనే వాసనను గనుగొనువాడనని చెప్పుటయేగాక జీవునికి భిన్నజ్ఞానము కాలత్రయములో లేదు. ఇట్లుండగ ఈ ఇంద్రియజ్ఞానములంతయు తనవద్ద నారోపించుకొన్న యావరణము బూతియు జ్ఞానదృష్టిచేత విడువబడి ఈయింద్రియములద్వారా సంపాదించబడ్డ పుణ్యపాపములు తనకులేదని కని నిరింద్రియుడై, నిర్దేహుడై వుండు కూటస్థస్వరూపమే తానని విచారించి తెలుసుకొనవలయును. ఇట్లువచనాది విషయములుగా గనబడు కర్మేంద్రియజ్ఞానములంతయు జీవుడుతనమీద నారోపణచేసుకొన్నదియే గాక జీవునికి లేదు.

ప్రశ్న. అది యేలాగు?

ఉత్త. మూగివాండ్లకు జీవుడుయుండుటచేత ఆజీవుడు వచించవలయును. అట్లు అగుపడనందున వచించునది వాగింద్రియమే. చేతులులేని మొండివానికికూడా జీవుడువుండుటచేత ఆజీవుడు దానపరిగ్రాహ్యములజేయవలయును. అట్లులేమిచేత దానపరిగ్రాహ్యముల జేయుట పాణేంద్రియమే. కాళ్లులేని మొండివానికికూడ జీవుడు యుండుటచేత నాజీవుడు నడువవలెను. అట్లులేమిచేత నడుచుట పాదేంద్రియమే. లింగలేపనము లేనివారికిగూడ జీవుడుండుటచేత

నాజీవుడుభోగించవలయును. అట్లులేమిచేత భోగించునది ఉపస్థేంద్రియమే. బలహీనతగ్గి కుడము మునుచుకొనియుండు వారికి జీవుడుయుండుటచేత ఆజీవుడు మలవిసర్జనము చేయవలయును. అట్లులేమిచేత మలవిసర్జనముచేయునది పాయువింద్రియమే. ఈలాగుండగానీకర్మేంద్రియబద్ధులంతయు తనదిగా జూచిన ఆవరణము విడువబడి వాటిచేత నార్జింపబడిన పుణ్యపాపములంతయు తనకు లేదని జ్ఞానదృష్టిచేతగని అసంగుడైన కూటస్థస్వరూపమే తానని విచారించి తెలుసుకొనవలయును. ఈలాగే పంచకోశములను జీవుడుదానని యారోపణముగానవలోకించినదేతప్ప జీవునికిలేదు.

ప్రశ్న. అది యేలాగు?

ఉత్త. పుట్టియగుట, శుష్కించుట, యనునది అపేక్ష్యములైన అన్నమయకోశతాదాత్మ్యముతప్ప జీవునికిలేదు. ఉశ్వాసించినాను, నిశ్వాసించినాననునది ప్రాణమయ కోశతాదాత్మ్యముతప్ప జీవునికి లేదు. సంకల్పించుట, వికల్పించుట అనునది మనోమయ కోశతాదాత్మ్యముతప్ప జీవునికిలేదు. నేనేకర్తను, భోక్తను యనునది విజ్ఞానమయకోశతాదాత్మ్యముతప్ప జీవునికిలేదు. నేను జ్ఞానిని, మూఢుడను అనుట ఆనందమయకోశతాదాత్మ్యముతప్ప జీవునికి లేదు.

ప్రశ్న. అది యేలాగు?

ఉత్త. నాశరీరమనునపుడు తాను వేరు, శరీరము వేరనియు, నాయింద్రియము లనునప్పుడు తానువేరు, యింద్రియములు వేరనియు, నాప్రా

ణము అనునప్పుడు తాను వేరు, ప్రాణము వేరనియు, నామనస్సు అనునప్పుడు తాను వేరు, మనస్సు వేరనియు, నాబుద్ధియనునప్పుడు తాను వేరు, బుద్ధి వేరనియు, నాచిత్తమనునప్పుడు తాను వేరు, చిత్తము వేరనియు, నాఅహంకారమనునప్పుడు తాను వేరు, అహంకారము వేరనియు, నాఅజ్ఞానమనునప్పుడు తాను వేరు, అజ్ఞానము వేరనియు, నన్ను అనుభవముచేత తనకు అన్యము గాకని సాక్షియైన తనవద్ద ఆరోపణముగా వ్యవహార దశలో మాత్రమున్నదని విచారించి తెలుసుకొనవలయును.

ప్రశ్న. అలాగు తెలుసుకొన్నవారికి ఆరోపణము లేదా?

ఉత్త. ఈప్రకారము సాక్షిమాత్రముగా నుండువారికి శబ్దమును దెలుసుకొను శ్రోత్రమును, స్పర్శమును, దెలుసుకొను త్వక్కును, రూపమును దెలుసుకొను చక్షువును, రసమును దెలుసుకొను జిహ్వయు, గంధమును దెలుసుకొను ఘ్రాణమును, వచించునట్టి వాక్కును దానాది గ్రహణములు చేయు పాణియు, గమనము చేయు పాదమును, ఆనందించు ఉపస్థయు, మలవిసర్జనము చేయు గుదమును, ఉచ్ఛ్వాసనిశ్వాసములు జేయు ప్రాణాది వాయువులును, సంకల్ప వికల్పములు జేయు మనస్సును, నిశ్చయించు బుద్ధియు, అజ్ఞానమైన యవిద్యయు, భిన్నము లేక అభిన్నమైన జ్ఞానస్వరూపముగా జూడబడియుండుటవలన విచారించి తెలుసుకొన్నవారికి ఆరోపణము లేదు. ఇట్లు వక విచారము లేని నిర్వికారముగా నుండగా నవాంతరకల్పితములైన మనస్సుకు కలిగిన అజ్ఞానముచేత జన్మమరణములు గలిగినట్లు కనబడినవి.

ప్రశ్న. అలాగైతే జననమరణ నరకస్వర్గములనుభవించు వారెవరు?

ఉత్త. కర్మకాండములో విధించబడిన పుణ్యకర్మములును దేహేంద్రియములచేత జేయుబడిదానికి తగినదేవభోగములును దేహేంద్రియాదులే యనుభవించినది నిషిద్ధముగా జెప్పబడ్డ పాపకర్మములు దేహేంద్రియములచేత జేయుబడిదానికి తగిన తిర్యగాదిస్థావర శరీరములెత్తి దుఃఖరూపములయిన నరకములను దేహేంద్రియాదులే యనుభవించినవి. ఈదేహేంద్రియాదులేతానని నీవ్లచేతనార్జించబను పుణ్యపాపకర్మములను దనదని అధ్యాసముగా గ్రహించిన యభిమానదోషముచేత లెక్కలేని జననమరణములు గలిగినవి. దీర్ఘముగా విచారించి తెలుసుకొనిన యడల సకలమున్ను ఈదేహేంద్రియముల కేతప్ప యేకముగా నిత్యముగానుండెడిన తానైన కూటస్థునికిలేదని తెలుసుకొనుటయే వేదాంత సిద్ధాంతము. ఇందుకు దృష్టాంతము.

తిరుమంత్రము.

శ్లో॥ జీవశ్శివోనభేదోస్తినజానాతిశివంపరం ।
శివంజ్ఞాత్వాతతోజీవశ్శివ ఏవనసంశయః ॥

ఇదియునుగాక జ్ఞానేంద్రియములు అయిదు, కర్మేంద్రియములు అయిదు, అంతఃకరణములు నాలుగు ఈ పదునాలుగు యింద్రియములకు నొక్కొక్క యింద్రియమునకు త్రిపుటిగలవు. త్రిపుటి అనగా అధ్యాత్మికము, అధిదైవికము, అధిభౌతికము. ఒక యింద్రియమునకుగల త్రిపుటిలలో నేదైనా ఒకటి లేనియడల ఆయింద్రియము యొక్క వ్యవహారములు నడవవు.

	అధ్యాత్మికము.	అధిదైవికము.	అధిభౌతికము.
	యింద్రియము.	దేవత.	విషయము.
1	శ్రోత్రము ...	దిక్కు.	శబ్దము.
2	త్వక్కు ...	వాయువు ...	స్పర్శము.
3	చక్షువు ...	సూర్యుడు ...	రూపము.
4	జిహ్వ ...	వరుణుడు ...	రసము.
5	ఘ్రాణము ...	అశ్వినికుమారులు...	గంధము.
6	వాక్కు ...	అగ్ని ...	వచనము.
7	పాణి ...	యింద్రుడు ...	ఇచ్చుట, తీయుట.
8	పాదము ...	వామనుడు ...	గమనము.
9	ఉపస్థ ...	ప్రజాపతి ...	రతిభోగము.
10	గుదము ...	యముడు ...	మలవిసర్జనము.
11	మనస్సు ...	చంద్రుడు ...	సంకల్పవికల్పము.
12	బుద్ధి ...	బ్రహ్మ ...	నిశ్చయము.
13	చిత్తము ...	వాసుదేవుడు ...	చింతించుట.
14	అహంకారము ...	రుద్రుడు ...	అహంభావము.

ప్రశ్న. ఇంకయునేలాగు ?

ఉత్త. సచ్చిదానంద స్వరూపముగాను, అఖండముగాను, అపరిచ్ఛిన్నత్వముగాను, సర్వవ్యాపకముగాను, కాలపరిచ్ఛేద, దేశపరిచ్ఛేద, వస్తుపరిచ్ఛేద, రహితముగాను, నిరామయముగా నుండుటయే ఆత్మస్వరూపమని శృతిస్మృతుల యందున్ను ఉపనిషత్తు మహావాక్యములయందున్ను గురువాక్యముకూడా చెప్పబడుచున్నది.

ప్రశ్న: సత్తనునది యేలాగు?

ఉత్త. మునుపటిజన్మములలో జేసిన మంచిచెడ్డ కర్మముల ప్రకారము యీ శరీరము వచ్చినదనియు చెప్పుటచేతను, యిప్పుడు జేయు కర్మముల తో నికముందు జన్మము వచ్చునను సత్యానుభవముగా దెలిపియుండుటచేతను, యిట్లు త్రికాలములలోను గనిపించిన శరీరము యాత్రము గనిపించి తాను నిత్యముగా నశింపులేక యుండుటవలన సత్తు ఆయెను.

ప్రశ్న. చిత్తనుట యేలాగు?

ఉత్త. బాల్యావస్థమొదలు జరుగు వ్యవహారములలో గొన్ని మరచి యుండినను, చిక్కినవృత్తాంతములన్నియు, అమావాస్య చీకటిలోను మేఘాంధకారమైన వర్షాకాలములోను మూలయింటిలో మునుగువేసుకొని బోర్లపడియుండు పురుషుని సూర్యచంద్రాగ్నుల తేజములచేతను కొంచెమైనను సాధనములు లేకయుండినను యిది యిది యని విభజించి తెలుసుకొనుటవలన చిత్తు ఆయెను.

ప్రశ్న. ఆనందమేలాగు?

ఉత్త. ధనధాన్యాదివస్తువులచేతవచ్చు సుఖములు దీర్ఘకాలముగా నొక కాలమునలేనను అనేక కాలము సుఖవించి, అందుచేత రాబట్టు సుఖము లంతయు మోక్షముగా విడిచి సుషుప్తి సుఖము సదా కోరుటవలన నానందమాయెను.

దీనికి ప్రమాణము.

చ॥ గతభవనానాచిత్రవిధకర్మముల న్విదితత్రికాలమో ।
గ్యతలనుశైనకార్యములనంబుచు బాయుచునుండుదేహనం ।
తతమునతిండనత్రిగుణతాగరుమాత్మవిచారదృష్టిసం ।
తతమతిసాత్వనుభోగప్రకాశమునొందుచునిత్యతారతా ॥౧॥

ఉ॥ ధ్వాంతసుషుప్తులందుశుచిధామము లేనితతిన్మహాస్థితిన్ ।
స్వాంతుడుగాకవస్తువులసంతమసంబు నెఱుంగుచున్న తా ।
డెంతయుచిద్రూపమగునిచ్ఛకుమీఱినతానదానసై ।
సంతసమంది యేమరక స్వానుభవంబుననున్న తోషమౌ ॥౨॥

—(*) వీటికి తాత్పర్యము. (*)—

పుట్టడాముందుజన్మములయందు నార్జించబడిన పుణ్యపాపమిశ్రములనెడు త్రివిధకర్మములచేతను, స్వర్గ మర్త్య, నరకములనెడు మూడు లోకములయందలి త్రికాలమునకు తగినసడవళ్లుగల మూడు శరీరములను బొందుచును, విడుచుచును, యీదేహి యెల్లప్పుడునుండు గనుక యితడే సద్రూపమగును. బ్రహ్మవిచారమందలి యాలోచనతోగూడిన దెలివివలన గలిగిననీయనుభవమందు షడ్వికార శూన్యత్వముచేత వికసన మొందుచునుండెడి సద్రూపమును నీవెఱుగుమని తాత్పర్యము.

కటికచీకటిలో నిద్రించుకాలమందును, దీపములేనికాలమందును గాఢభ్రమనుబొందక, యింటిలోగలిగిన వస్తువులను చీకటిని యీరెంటిని తెలుసుకొనిన పురుషుడు చిద్రూపుడగును. కోరికను అతిశయించు తాను, తానై సంతోషమునుపొంది దానిని విడువక తనయనుభవమందు తానుండిన సంతోషమే యానందమగునని తాత్పర్యము.

మ॥ అవినాభావముతోనుసన్మతులు మిథ్యాభూతమున్గా వెవే ।
అవిద్యైనశ్వరుడొందుదోచుస్థితియెల్లా బ్రజ్ఞకున్ ।
దానిహేతువనంబ్రతీతికిజాడ్యమానెటులతోషాప్తియాయన్న నా ।
కవియొండైన బ్రమోదమందె యగుదుఃఖంబుల్మతిన్ భగన్ ॥౩॥

తా॥ త్రిపరిచ్ఛేదశూన్యమైన సద్రూపమును త్రికాలావేద్యమైన చిద్రూపమును వకటేయగును. అసత్తుచిత్తులు రెండును సొంగినను అన్యమున్న

ములోను. అప్పుడుసర్వప్రపంచమునకు విలక్షణుఁడైన సాక్షి యెక్కడ దో
చును. (అనఁగా సత్తుకుచిత్తు వేఱైన యెడల సాక్షిదోఁచదనియు, చిత్తుకు
సత్తువేఱయిన యెడల నిల్కడ యెట్టివిధమునను కలుగదనియు భావము).
అచిత్తును ఆనందమునకు హేతువనినను అది జడస్వభావముగలదియగునే,
అప్పట్లో ఆనందానుభవము యేప్రకారమగును; కాబట్టి అసత్తు చిత్తుల
యొక్క జంట యేకమైన పక్షమందు; దానియందే అంతఃకరణమందు
దోఁచెడు దుఃఖములునసించి నిరతిశయానందమగునని తాత్పర్యము.

మ॥ తనచేనన్యులచే వెలుంగునొకసత్సద్వస్తువాభాషఁజె ।
ప్పనసర్వంబెనవాచ్యమన్న సుతతద్భావంబు లేదన్నఁజే ।
యునెవం ఖ్యానతుఁడెట్టియైననితాలోచింప లేవన్నదీ ।
అనినానాదురవస్థలొందవెకుతర్కంబీవుజాలింపుమా ॥ ౮ ॥

తాత్పర్యము ॥ కుమారా, ప్రకాశమానమయిన దేశకాలవస్తు
పరిచ్ఛేద శూన్యమయిన పరబ్రహ్మము, తనచేత ప్రకాశించునా లేక
అన్యులచే ప్రకాశించునాయనెడి మాటలను జెప్పుటకు తగనిది. అట్లుజె
ప్పగూడదనినను, ఆతాత్పర్యము లేదనినను, గొడ్రాలికొడుకు యేకార్యము
లనైనా చేసునే ఆపనులు యోచించి లేవనువానికి తొడబాయని బహువి
ధములైన దుర్దశలఁబొందవా, నీవుకుయుక్తులువిడువుమని తాత్పర్యము.
ఇలాగున కైవల్యములో చెప్పబడుచున్నది. ఒకగృహము ఒకశరీరమును
గురించి అందులోనుండువానికి ఖండముగాను పరిచ్ఛిన్నముగా నొకదే
హవ్యాపకమాత్రముగానుండుటవలన, యిక అఖండముగాను అపరిచ్ఛిన్న
ముగాను సర్వమునకులోపల వెలుపలవ్యాపించియుండు సర్వవ్యాపకము
గానుండు యజమానుఁడైన బ్రహ్మస్వరూపము స్వప్రకాశమే విచారించి
తెలుసుకొనవలయును.

ప్రశ్న. అది యేలాగు?

ఉత్త. అఖండపరిపూర్ణ వ్యాపకముగాను, అపరిచ్ఛిన్నముగాను, కాలదేశవస్తు పరిచ్ఛేదరహితముగా నుండుటయే బ్రహ్మస్వరూపమని శృతిస్మృతులలో జెప్పబడుచున్నది.

ప్రశ్న. ఆకాశమునకు నీగుణములుండుటచేత దానినే బ్రహ్మమని చెప్ప వచ్చునా?

ఉత్త. ఆకాశమైనది నాల్గుభూతములలోను నిండి సర్వవ్యాపకముగా నిరవయముగానుండినను సృష్టికాలమందుగలిగి ప్రళయకాలములో నసించుటవలన కాలపరిచ్ఛేదమువచ్చును.

ప్రశ్న. కాలమే బ్రహ్మమని చెప్పవచ్చునా?

ఉత్త. కాలమైనది యేకవ్యాపకమై నిరవయముగా నే దేశములోవ్యాపించియుండినను దేశాచారములచేత గాలక్రియలు వాటిచేత గలుగు వస్తువులుతిరిగి నసింపువచ్చుటవలన కాలమునకుగూడ దేశపరిచ్ఛేదమువచ్చును.

ప్రశ్న. దేశమే బ్రహ్మమని చెప్పవచ్చునా?

ఉత్త. దేశమైనది యెచ్చటనువ్యాపించియుండిన నొక దేశములోనుండు వస్తువు మరియొక దేశములోలేమిచేత దేశమునకు వస్తుపరిచ్ఛేదమువచ్చును.

ప్రశ్న. వస్తువే బ్రహ్మమని చెప్పవచ్చునా?

ఉత్త. వస్తువైనది వ్యాపకములేక ఖండముగాను, పరిచ్ఛిన్నముగాను అనిత్యముగా నుండుటవలన వస్తుపరిచ్ఛేదము వచ్చును. గనుక కాలముచేత నాకాశమునకున్ను దేశముచేత కాలమునకున్ను వస్తువుచేత దేశమునకున్ను నసింపువచ్చుటవలన అవిఅంతయు బ్రహ్మస్వరూపముకాచాలదు.

ప్రశ్న. అయితే బ్రహ్మస్వరూపము యేవిధమైనది ?

ఉత్త. దేహేంద్రియాది కరణములు వాటియొక్క చేష్టలు లేకను కాలదేశవస్తు పరిచ్ఛేదరహితముగాను అఖండపరిపూర్ణముగాను అపరిచ్ఛిన్నముగాను చిన్మాత్రముగానుండు జ్ఞానవ్యాపకమే బ్రహ్మస్వరూపము.

ప్రశ్న. బ్రహ్మమునకు త్రివిధపరిచ్ఛేదము లేదనుట యేది ?

ఉత్త. ఏకాలములోను, ఏదేశములోను, ఏవస్తువులోను, లోపటబయట అణుప్రమా[illegible]మునందు లేక సర్వవ్యాపకముగా జ్ఞానము లేక జగచ్చిత్రపటమువలెను పర్వతమువలెను చలనము లేక నిస్స్మరణముగానుండుటవలన త్రివిధపరిచ్ఛేదము లేదనుటయే నిశ్చయము.

ప్రశ్న. ఆత్మవికారము లేక నిర్వికారముగానుండగా దేహేంద్రియాదులు పనులుచేయుటవలన సవియుకూడ నొకవస్తువని ద్వివిధవాదులు వాదించుదురా ?

ఉత్త. స్ఫటికరాయి యనునదికదలకుండవుండి దాని సన్నిధానఫలముచేత జడమైన సూతిపీఠించి ఆస్ఫటికమును పట్టునటువలెను సూర్యుడు యిచ్ఛలేకయుండి ఆసన్నిధానఫలముచేత జడమైన సూర్యస్ఫటికరాయిలో నగ్నిజనించి యందుచేత బాహ్యాదిక్రియలు జరుగుటవలెను ఆత్మప్రకాశముచేత ప్రతిఫలించిన ఛాయయైనది వృత్తిరూపమై జాగ్రత్స్వప్నములోనుండు విషయములను యింద్రియాదులద్వారా తెలిసి వ్యవహరించుచున్నవి. సుషుప్తి, మూర్ఛ, సమాధులలో వృత్తిలేమిచేత నొకటిన్ని తెలియకనున్ను వ్యవహారములున్ను లేవు. ఆత్మసన్నిధానబలముచేత చేయబడిన దే

తప్ప ఇంద్రియాదులు జడములే. దీనికి ప్రమాణము కైవల్యములో దిగువ చెప్పబడిన ప్రకారము ఉదహరించబడియున్నది.

మ॥ కదలింపన్గదలంగనోపనియయస్కాంతాచలాగ్రస్థలి।
న్నదయః పిండనిషండముల్గదలునాచందంబున న్జైవులన్నదయ।
ప్రేరయ ప్రేరియమానములనూహింపన్సదా లేనిచి।
త్పదమం దెల్ల జగచ్చయంబు భ్రమచేతన్సంచలించున్ రహిన్॥

తా॥ కదలజేయుటకును, తాకదలుటకును, కూడనిసూదంటురాతికొండ యొక్క ముందటిభూమియందు శ్రేష్ఠములైనయినుపముద్దలయొక్క సమూహములుకదలెడితీరున, చేష్టలనుమనస్సునందలి ప్రేరేపువాడున్ను ప్రేరేపింపబడినకార్యములను ఆలోచింపగాయెవ్వడును లేనట్టిప రబ్రహ్మమందు సమస్తలోక సమూహము భ్రాంతిచేత మిక్కిలి చలించునని తాత్పర్యము. ఇచ్చట సూదంటు రాతికొండ పర బ్రహ్మమునకును అయఃపిండములు లోకవ్యాపారములకును వుప మానములుగా జెప్పబడినవి. ఎట్లనగా సూదంటు రాతికొండయు ను యినుపముద్దలును అచేతనములు. అట్టి అచేతన పదార్థమైన కొండయొక్క శక్తిచేత దానిసాన్నిధ్యమందుండెడి యినుపముద్ద లుకదలగా నిరాకారుడను, నిరవయవుడును, నిర్గుణుడున్ను, అయి యుండియు ఆ పరబ్రహ్మచైతన్యుడుగానుండుటవలన ఆయన సా న్నిధ్యమందుండెడి సకలేంద్రియములు చలించుట యాశ్చర్యము కాదనిభావము.

ప్రశ్న. ఇంద్రియాదులు పనిచేయక జడముగానుండినను ద్వివిధములేప్ప అద్వైతముకాదని చెప్పుదురా?

ఉత్త. తొంబదియారు తత్త్వములు సకలమతములకు సహజమనియు శై
వులకు ముప్పదియారుతత్త్వములనియు, వేదాంతులకు యిరువది
యెనిమిది తత్త్వములనియు, మాయావాదులకు యిరువదియైదు త
త్త్వములనియు, వైష్ణవులకు యిరువదినాల్గుతత్త్వములనియు మఱి
యు,పదిహేడుతత్త్వములనియు, పందొమ్మిదితత్త్వములనియు, చెప్పు
టయంతియు వాచామాత్రముగాని పంచతన్మాత్రలుతప్ప కాలత్ర
యమున్ను లేదు. అదియెలాగనిన శబ్దమని యెఱుగునపుడు
శబ్దమును దెలుసుకొన్న జ్ఞానముమాత్రముతప్ప సమానవాయువు
శ్రోత్రేంద్రియము, వాగింద్రియము, వచనాదివిషయములు లేవు,
స్పర్శమని తెలుసుకొన్నపుడు స్పర్శము, స్పర్శమని దెలుసుకొన్న
జ్ఞానముతప్పమనస్సు, వ్యానవాయువు, త్వగింద్రియము, పాణీంద్రి
యము, ధనాదివిషయములు లేవు. రూపమని యెఱుగునపుడు
రూపము, రూపమని యెరిగినజ్ఞానముతప్పబుద్ధి, ఉదానవాయువు,
నేత్రేంద్రియము. పాదేంద్రియము, గమనాది విషయములు లేవు,
రసమని యెఱిగినపుడు రసము, రసమని యెఱిగినజ్ఞానము, చిత్తము
అపానవాయువు, జిహ్వేంద్రియము, ఉపస్థేంద్రియము, ఆనంద
విషయములు లేవు. గంధమని యెఱిగినపుడు గంధము, గంధమని
యెఱిగినజ్ఞానముతప్ప యహంకారము, ప్రాణవాయువు, ఘ్రాణేం
ద్రియము, గుదేంద్రియముల విసర్జనాది విషయములు లేవు. ఈ
లాగు తన్మాత్రముతప్ప వేరేతత్త్వములు లేమిచేత తన్మాత్రలను ప్ర
త్యేకప్రత్యేకముగా విభజించి చూడగా నవియుకూడ నొకటినివి
చి యొకటిలేమిచేత నైదున్ను యొకటిగానుండుటచేతను, వీటికి
గార్థ [illegible] చుంచు విశేషశక్తియును వృత్తిజ్ఞానముతో జూచుకాల

మందు లేమిచేతను ఆయావరణమొకటిన్ని దెలియులేమ యని తెలుసుకొన్న జ్ఞానము మాత్రముగా ప్రకాశించి తెలియులేదనెడు యజ్ఞానము నశించిపోయినది. పిదప తనవ్యాపకములో సకల తత్వములగపడి పెరిగిలయమౌచున్నదని గనుగొన్న జ్ఞానమే మ హాకారణమైన మూలప్రకృతికూడ వాచామాత్రముతప్ప వక వ స్తువుకాదు.

ప్రశ్న. అదేలాగు?

ఉత్త. తనవ్యాపకములో నొకటియుండినట్టె లేకదా వుండవలయును. వుం డినయడల లయముపొందవలెను. అట్లువుత్పత్తికాలేదు, పెరు గనులేదు, లయించనులేదు, యని దెలుసుకొన్న జ్ఞానముగా నుండు టయేమూలప్రకృతి రహితమైన బ్రహ్మస్వరూపము. దీనికి ప్ర మాణము,

—(*) అవధూతగీతాయాం. (*)—

శ్లో॥ సర్వంశూన్యంమనశ్శూన్యంసత్యాసత్యంహివిద్యతే ।
శోభావాభావితంప్రోక్తంశాస్త్రసమ్మతిపూర్వకం॥

ప్రశ్న. ఈలాగుద్వివిధ వస్తువులులేకతానేతాను గానుండుతనలో ద్వివిధ భావనలుఅయిన విపరీతములు ఎట్లువుండినట్లుదోచినది?

ఉత్త. లేనియజ్ఞానముదోచిన యింద్రియముల ద్వారాకాలత్రయములో లేనిశుద్ధ మిధ్యమైన విపరీతభావనలులేనిజలము ఎండ మావుల లోనిజలమువలె వుండినట్టుకనబడెను.

ప్రశ్న. ఉండువస్తువులోనుండేది అగుబడునేగాని లేనిదిదోచునా?

ఉత్త. ఉండు ఇనుములో యిదిఆయుధమని దోచినది లేని ఆయుధము కలుగునా? ఉండుఇనుముగానేదోచినది. ఉండుబంగారములోయిది

ఆభరణమని తోచినది లేని ఆభరణము లగపడునా? ఉండుబంగారుతోచినది. ఉండుమట్టిలో ఇదిఘటమనితోచినది లేని ఘటమగపడునా? ఉండుమన్నుగానే తోచినది. ఉండుమ్రానులో యిది యేనుగగుఱ్ఱములవలె తోచినది. లేని యేనుగ గుఱ్ఱములు తోచునా? ఉండుమ్రానుగానే తోచినది, ఉండుసముద్రములో యిది అల, నురుగు, గుబ్బలవలె తోచినది. లేని అల నురుగు గుబ్బలు తోచునా? ఉండుసముద్రముగానే తోచినది. ఉండుఆకాశములో ఇది నీల, పీతమని తోచినది. లేని నీలపీతమని తోచునా? ఉండు ఆకాశమే తోచినది. ఉండుస్థాణువులో యిది దొంగయని తోచినది. లేనిదొంగ తోచునా? ఉండుస్థాణువే తోచినది. ఉండురజ్జునందు యిది సర్పమునితోచినది. లేనిసర్పము తోచునా? ఉండురజ్జువే తోచినది. ఈదృష్టాంతములవలె సచ్చిదానంద స్వరూపమైన తనవద్ద యిది నామరూపములుగా తోచినది. ఉండు సచ్చిదానందమే తోచినదేగాని కాలత్రయములో నామరూపములు తోచనేలేదు.

ప్రశ్న. అది యేలాగు?

ఉత్త. ఉండునదిసత్తు, అసత్తుదానే నామరూపములైన చిత్తుగాదోచినది. సత్తుతప్ప నామరూపములు అనునవి కాలత్రయములో లేవు చేరనున్ను, సత్తుతప్పచిత్తు అనునది వేరే లేకుంచేతనున్ను రెండవ వస్తువు లేదు. అసత్తుచిత్తులయొక్క జంటయేకమై యుండుటవలన భ్రాంతియుండే అంతఃకరణమందుదోచెడి నామరూపములనసించి నిరతిశయానందమాను, లేన్ని మాయ కాలత్రయములోను తోచబడదు. వైరాగ్యము మొదలుగాగల ప్రవృత్తిలో ప్రయత్నములుండుట

చేతగాలత్రయములోను మాయతోచబడదనేదేనిశ్చయము

—(*) దీనికిప్రమాణము. (*)—

మ॥ తగుదైరిగుణ్యాజగంబుస్వప్నపురవంధ్యాపుత్రగంధర్వరా ।
ణ్ణగరస్థాణునరాభ్రపుష్పమృగతృష్ణావారిపాశాహిన ।
గ్గగనశ్యామలశుక్తిరౌప్యశశశృంగభ్రాంతులట్లో ।
లియీవగుమానర్వమువీడిబ్రహ్మముమదీయాజ్ఞనిజప్రజ్ఞచేత ॥

తా॥ ఓయిశిష్యుడా సత్వరజస్తమోగుణములుగల ప్రకృతివికారమైన యీలోకము కలలోజూచినపట్టణమువలెను, గొడ్రాలిబిడ్డవలెను, గంధర్వ రాజుల నగరమువలెను, దారుపురుషుల వలెను, ఆకాశపుష్పము వలెను, ఎండమావులజలమువలెను, త్రాటియందుదోచిన సర్పమువలెను, స్వచ్ఛమైన ఆకాశమునందలి నలుపువలెను, ముత్యపుచిప్పయందలి వెండివలెను కుందేటికొమ్మువలెను అసత్యమగునుగనుక నీవునావుత్తరువుచేత నీవిజ్ఞానమువలన అసత్యమైన యీలోకమందుగల భ్రమనువదలిలోకాతీతమై వెలుగు సచ్చిదానందకూటస్థ పరబ్రహ్మమునీవగుమని తాత్పర్యము.

శ్న. మిథ్యయైన నామరూపములు కాలత్రయములోలేక అఖండసచ్చిదానంద స్వరూపముమాత్రమువుండగా యీజననమరణము మొదలుగాగల తాపత్రయములు, జీవేశ్వరభేదములు, బంధమోక్షములువుండేలాగు తోచినదెట్లు ?

త్త. ఆత్మనేదేహేంద్రియాదులులనిన్ని, దేహేంద్రియాదులేయాత్మయనిన్ని విపర్యముగాచూచినదే యజ్ఞానము. ఆయజ్ఞానముచేతనాత్మయైన తన్ను అసత్యమైన నామరూపములుగా జూచినపుడే యద్వైతముకనబడకద్వైతభావము కనబడెను.

శ్న. అదేలాగు ?

ఉత్త. మేఘముకదలుచు పరుగెత్తగా చంద్రుడు పరుగెత్తునటువలెను, జలముచలించునపుడు నిశ్చలమైనచంద్రుడు కదలునటువలెను, ఓడయెక్కిపోవువానికి గట్టుమీఁది చలనములేని చెట్లుపరుగెత్తివచ్చునట్టువలెను, కొరివికట్టెను చుట్టినట్టయిన సూర్యాకారమైన గుండ్రముగా దోఁచునటువలెను, మృగతృష్ణలో నీరుపరుగెత్తు నటువలెను, రసదర్పణమునకు నెదురుగానుండిన యిల్లువాకిండ్లు అద్దమునకు వెనుకతోఁచునటువలెను, అజ్ఞానముచేత నామరూపమైన ద్వైతభావముతోఁచినది. ఈప్రకారము అనేకగ్రంథములలోఁ జెప్పబడియుండుటచేతను యిపుడు జ్ఞానదృష్టిచేత బాగుగా జూచువాడు చూచునది చూడబడువస్తువు యీమూడున్ను పంచేంద్రియములతోఁ జెడి యాదిత్యునిప్రకాశములో దీపప్రకాశము అణఁగియుండు రీతి సూర్యునిప్రకాశములో భూతతిమిరములు అణఁగియుండునటుల జ్ఞానమనెడు పెద్దకండ్లనుమూయబడిన యావరణమనెడు పొరతొలగును. అపుడునామరూపాత్మకమైన సకలదేహాదిప్రపంచములు తనలోలయమైతానేతానుగాప్రకాశించును. దీనికి అనేక శృతులలోఁ బ్రమాణములున్నవి.

ప్రశ్న. సకలప్రారబ్ధ భోగములున్నదనియు జ్ఞానమువచ్చినను అనుభవించే తీర్చవలెనన్ని సకల శృతిస్మృతులు చెప్పుటయేగాక మనకున్ను అనుభవముగానుండుటవలన వస్తుద్వయము లేదని చెప్పుటయేలాగు చెప్పవచ్చును ?

ఉత్త. ప్రారబ్ధభోగము అజ్ఞానదృష్టిచేత నభ్యాసకాలములో నున్నది. తత్త్వజ్ఞానోదయములో లేదని అభ్యాసికే ప్రారబ్ధముతప్ప ఆరూఢికి లేదనియు శృతిస్మృతులుచెప్పుచున్నవి. మాయనుభవమున్ను. యిదియే.

ప్రశ్న. అది యేలాగు?

ఉత్త. మేలుకొన్న వారికి స్వప్నము అసత్తయినటుల యదార్థజ్ఞానమ్మే లో దేహాదులు అసత్తుగాపోవుటవలన ఆయూథికి ప్రారబ్ధము లేదు. వానికి నతీతమైన బ్రహ్మప్రకాశ మొకటియే, యేకముగా ప్రకాసిం చునుగనుక ఆస్వరూపమే నీవు అయినావు అనుటలో సందేహవిప రీతములు లేక అద్వైతచిన్మాత్రస్వరూపముగానుందువుగాక, యిం దుకు ప్రమాణము లనేక శాస్త్రములలో జెప్పబడి యుండుటవలన యీలాగు తానుగా ప్రకాసించుస్థితిలో కించత్తైనను అసంభావన మైనది గురువుచేతను శాస్త్రములచేతనుదీరదు. యీయసంభా వనయుండు నతనికి స్వానుభవములో సందేహముకలిగి దీర్ఘస్థితిని బొందక తప్పిపోవుటవలన ఆత్మద్రోహియనియు బ్రహ్మద్రోహి యనియు చెప్పుటయేగాక దీనినిబోగొట్టుకొటకు యిందుకుపైన వేఱు అనుభవములున్ను శాస్త్రములున్ను లేనిచేత యీద్రోహ ము దేనిచేతను తొలగదని నాలుగుఉపనిషత్తులు జెప్పుచున్నవి. ఇందుకు చతుర్థోపనిషత్తు ప్రమాణము.

శ్లో॥ సత్యంసత్యంపునస్సత్యం । నాస్తిసంశయినాంగతిః ।
అధోగతిస్తువిజ్ఞేయా । నిర్హానాస్తితత్రైవచ ॥౧॥
సంశయోహిగతిస్తేషాం । రౌరవంయాంతిసర్వదా ।
యిహస్వర్గేసుఖంనాస్తి । నాస్తిసంశయతఃఫలం॥౨॥

అనిచెప్పియుండుటచేత అసంభావనకలుగుటకు యితర శాస్త్రములు చూడరాదు. అట్లుచూచెనేని దనయదార్థమైన స్వానుభవదృష్టి యెడ తెగకయుండి పూర్వపక్షముగాదలచి సావధానముగా విచారించి తెలుసు కొనవలెను. యీలాగు అనేకశాస్త్రములలో చెప్పియుండుటవలన అ సంభావన, సంశయభావన, విపరీతభావనలువిడిచి తానే తానుగా స్వయం ప్రకాశముగా, సత్యస్వరూపముగా, నిర్మలముగా, నిత్యతృప్తిబొంది అంతర్ము ఖనిష్ఠమైన నిర్వికల్పసమాధికలవారే పక్వనిష్ఠులుగా ప్రకాసించినారు. ఇం దుకు సంశయము లేదు. నిశ్చయము.

—(౦) ఉపశాంతిప్రకరణము సంపూర్ణము. (౦)

నిర్వాణప్రకరణము.

---:o:---

పూర్వము చెప్పిన అయిదుప్రకరణములవల్లను సర్వముతానుగా ప్రకాశించు భ్రుపశమనము పొందిన జీవన్ముక్తిసాక్షాత్కారతుర్యానుభవస్థితిలో స్థిరమైయుండు శిష్యునికిపై అసిపదలక్ష్యార్థమైన అఖండానంద తుర్యాతీత స్వానుభూతిమాత్రము లభించియుండు విదేహముక్త్యనుభవము సిద్ధించుటకు నిర్వాణప్రకరణమును జెప్పుచున్నారు.

శ్లో॥ శైవంపాశుపతంవామం । కళాముఖమహావ్రతే ।
షడంతభైరవంప్రోక్తా । స్సమయాద్వైతసమ్మతాః ॥౧॥
లోకాయుతంచమీమాంసా । బౌద్ధంచమనమేవచ ।
మాయావాదంపాంచరాత్రం । షడ్బాహ్యాఃపరికీర్తితాః ॥౨॥
ఏతేషాంద్వాదశానాంచ । శాస్త్రాణ్యుక్తాన్యథిత్యదై ।
వనశ్రుతిన్నృణాంభ్రాంతి । స్స్వజ్ఞానధ్వంసినిసదా ॥౩॥
యేనభ్రాంత్యాదయోనష్టా । జ్ఞాత్వావేదాంతముత్తమం ।
విమృశ్యాధీయతేయేత । త్తేత్యజంతిభ్రమాదికం ॥౪॥

—(*) పీటికి వివరం. (*)—

ప్రశ్న. సమను వాస్త్రవ్యములో నిలిచియుండు సమయములకు ముక్తి కలుగా ?

ఉత్త: శైవం, పాశుపతం, కళాముఖం, మహావ్రతం, వామం, భైరవం ఈ యారును అంతరసమయములనియు, లోకాయుతం, మీమాంసము, బౌద్ధం, శమనం, పాంచరాత్రం, మాయావాదం, యీయారున్ను బాహ్యసమయములనియు చెప్పబడును. వాటిలో అంతర

సమయములలో శైవమనునది యీశ్వరుకలిగినజ్ఞానము. శివుడు దెలుపగా జీవుడు దెలుసుకొనువాడనిన్ని శేషత్వము నీచత్వము గానుండవలెనని జెప్పును. పాశుపతనమనగా, పరమాణు ఉపాదానముగానిలిచివాటిసంయోగమే కారణముగా ప్రపంచసృష్టిచేయబడినదనియు ఈశ్వరుడు నిమిత్తకారణముగానుండుననియు జీవకోట్లంతయు త్రిమలములచేత గట్టబడినవారుగా జెప్పుటయేగాక ఆగమములు ఘోషించుమేరకు అవాహనముచేసి యర్చించి బంధములనుత్యజించి అణువైనజీవుడు శివమయమైన పతినికూడుననిచెప్పును. కళాముఖం, మహావ్రతం, అను యీరెండున్ను అత్యంత జడలుమొదలైన గురుతులుగొని భక్తితోను శివుని అర్చించినియమము చెడకయుండునట్లయిన కర్మశరీరము విడుచునపుడు శివలోకమును బొందవచ్చును. అదియే మోక్షమని చెప్పును. వామమనగామధుమాంసము గొనిశక్తియైనస్త్రీలనుబూజించివారలశేషముభుజించి ఆఖోనసమాంసములోనుండుటయే మోక్షమనిజెప్పును. భైరవమనునది స్మశానములో నుండుటయుముకలు ధరించి బూడిదెబూసి వృషవాహనముగానుండి యాభైరవమును హోమముచేసి నరబలియిచ్చి ఆనరమాంసమును, మధువును కపాలములోనుంచి హోమములో ఆహూతిచేసి మధువునుమాంసమును మరుసటిదినము భుజించునది యేపారణమనిన్ని యిట్లుచేసి ముగించినదే నిర్వాణమైనమోక్షమని చెప్పును. మీమాంసమనునది పశుయాగముచేసి ఆయాగబలముచేత దేవతలుగాస్వర్గములోనుండుటయేమోక్షమనిన్ని వేదాధ్యయనముచేసిన శబ్దమే బ్రహ్మమని చెప్పును. బౌద్ధమన్ననది యింద్రియములకొక్క తెలివి

యేజ్ఞానమనియు భూతాకాశమే ఆత్మయని చెప్పును. శమమను నది యింద్రియనిగ్రహుడుగా కామములో ప్రవేసించక రాత్రుల యందు భుజించుటవదలి దేహమునురోసి వెండ్రుకలు పెంచియుం డుటయు సూర్యునితో కలయుటయని చెప్పును పాంచరాత్రు మనునది అదిమూలమైన విష్ణువేతన మాయచేత ప్రపంచము జీ వులనుసృజించినాడనిన్ని ఆమాయయే అతనికి రూపమనిన్ని, వ సుదేవుడు మొదలగుగాగల నలుగురి సమారాధనముచేతను జీవు లుబంధమునువిడిచి పరమపదమును బొందుచున్నారని జెప్పును. మాయావాదమనునది నేనను అహంకారమే బ్రహ్మము అతనికి నొక వికారములేదు వారిసన్ని ధ్యానవిశేషముచేత మాయచేష్టిం చినదై ప్రపంచముజీవులను సృష్టిచేసినదని బంధమోక్షములు లేద నిచెప్పును. ఈపండ్రెండులో (శైవం, వైష్ణవం, శాంగ్తేయం, సౌరవం) (పాషండములు) విరోచనము, చార్వాకము, ఉపాసక ము, క్షణికవాదము, అంతరాళము, ఆగమము, దిగంబరం, ప్ర భాకరం, తార్కికం, భట్టం, సాంఖ్యం, యోగం, పతంజలియం, వి శ్వరూపం, ప్రజాపత్యం, గాణాపత్యం, కౌమారకం, పౌరాణికం, కర్మశాస్త్రం, అనిచెప్పబడు అనేకమతములున్నవి. వారలందరు వారివారి మతాభిమానమే హెచ్చుగాదలచి మంత్రవాదం, రస వాదం, మొదలయినశాస్త్రములు నారంభించి భ్రాంతులై వసించిర ని పంచదశప్రకరణములలో ప్రమాణములుండుటచేత సన్యాసుల కుముక్తిలేదు.

ప్రశ్న. శివవాదములతోను ఈశ్వరుడునుగూడ భ్రాంతులు అనిచెప్పవచ్చునా?

ఉత్త. స్వప్నములో భిక్షమెత్తువానికంటె రాజుగానుండువాడు అధి

కుపుగాయుండినను మేలుకొన్నతరువాత ఈరెండు స్వప్నములు మిథ్యయైనరీతి ద్వివిధవాదులుకల్పితేముచేత తారతమ్యముగానుం డినను జ్ఞానమువచ్చినవానినిగురించి ద్వివిధవాదులున్ను భ్రాంతులేయని చెప్పవచ్చును

ప్రశ్న. ఈలాగు వేదాంతవిచారముచేత వస్తునిర్ణయముచేయుట వలన ఆవాదులకంతయు విరోధమువచ్చునా?

ఉత్త. ఒకటేవస్తువని చెప్పేవేదాంతికిన్ని దానినే గృష్టివాదుడేనుగనుచూచినచందంబుగా జూచివుండుమతవాదులకుకొంచమైనను విరోధేలు లేదు.

ప్రశ్న. ఒకటే వస్తువనిచెప్పే వేదాంతమునకున్ను ఇకయుండు మతము లంతయుమాయామయమని చెప్పుటకు ప్రమాణములున్నవా?

ఉత్త. ముప్పదిరెండు ఉపనిషత్తులే ప్రమాణమని పంచదశప్రకరణములో నిరూపించియుండుటయే ప్రమాణనిశ్చయము.

ప్రశ్న. విచారజ్ఞానముచేత వస్తునిర్ణయముచేయుటయెట్లు?

ఉత్త. షడ్లింగతాత్పర్యముతో వేదాంతవిచారముచేసిన. శ్రవణఫలము చేతవస్తునిర్ణయముచేయవలెను.

ప్రశ్న. అదియెలాగు

ఉత్త. శ్లో॥ ఉపక్రమోపసంహార। త్వభ్యాసోపూర్వతాఫలం।
అర్థవాదోపపత్తీచ। షడ్లింగాన్యర్థసంగ్రహే॥

టీక॥ ఉపక్రమము, ఉపసంహారము అనివకటి. అభ్యాసము, అపూర్వత, ఫలం, అర్థవాదము, ఉపపత్తియని ఆరువిధములు.

ప్రశ్న. ఉపక్రమమేది?

ఉత్త. అఖండపరిపూర్ణ సచ్చిదానంద బ్రహ్మమునందు రజ్జువునందు సర్పము అగుపడినభంగి సకలబ్రహ్మాండపిండములయిన జగత్తుకలిగినది. ఈసృష్టికిముందు బ్రహ్మం సత్తామాత్రముగాయుండినదని ప్రతిపాదించుటయే ఉపక్రమము.

ప్రశ్న. ఉపసంహారమేది ?

ఉత్త. ఉత్పత్తియైన సకలజగత్తు అపవాదక్రమముగాలయమగుటచేత బ్రహ్మాండపిండములను ఉపాధిలోకూటస్థునికి బ్రహ్మమునకు ఉండు ప్రపాధులనుదొలగించి ఐక్యత్వమును జెప్పుటయే ఉపసంహారము. ఈ రెండును ఒకలింగము.

ప్రశ్న. అభ్యాసమనునదియేది ?

ఉత్త. ప్రత్యగాత్మయైనబ్రహ్మము నీవేయని తొమ్మిది విధములుగా నుపదేసించుట ఛాందోగ్యోపనిషత్తులో తత్వమసిమహావాక్యమును, ఉద్దాలకమహాఋషి తనకుమారుడైన శ్వేతకేతువునకు తొమ్మిది విధములుగానుపదేసించినారు. వాటినిచూడ యిష్టముగలవారు ఆయుపదేశము చేతనునిగూర్చి చెప్పుటచేత చేతనునికే అద్వైతఆత్మతత్వముబోధించుటవలన నదియే అభ్యాసము.

ప్రశ్న. తొమ్మిది విధములుగానుపదేశించు ప్రపదేశములుయేవి ?

ఉత్త. స్థూలశరీరములో వాత, పిత్త, శ్లేష్మములను భేదములవలన మూడుదోషములుగలవు. అవిరోగములకు కారణములయినవి వాటినినివర్తించుటకొరకు ధన్వంతిరిఅయినవారు ఆయుర్వేదమును జేసియున్నారు. అదేలాగున అంతఃకరణమునందు మలము, విక్షేపము, ఆవరణము అనుభేదములవలన మూడుదోషములువున్నవి. అవిసంసారబంధమునకు కారణముగావున్నవి. వాటిని

నివర్తించుటకై శ్రీసచ్చిదానందపరమకారుణ్యమైన పరమేశ్వరుడు నాలుగువేదములను అగ్నినుండిపొగయేలాగు కలుగుచున్నదో ఆలాగునవాయాసముగా ప్రకటించియున్నారు. వాటియందుకర్మకాండ, ఉపాసనకాండ, జ్ఞానకాండయనుమూడు కాండములున్నవి. మలములనెడు పాపమును కర్మకాండమునందుచెప్పబడిన కర్మానుష్ఠానమువలన నివర్తియగుచున్నది. విక్షేపమనెడి చంచలత్వము ఉపాసనకాండలో చెప్పబడిన సగుణనిర్గుణోపాసనలవలన నివర్తి కలుగుచున్నది. ఆవరణమనెడి అజ్ఞానము జ్ఞానకాండలోచెప్పబడిన ఆత్మజ్ఞానమువలన నివర్తియగుచున్నది. ఈకారణముచేత యీజన్మమునకైనను, పూర్వజన్మమునకైనను చేసిన కర్మోపాసనవలన యెవనికిమలవిక్షేపములు నివర్తియైయున్నవో దీనివలన యెవనివివేకము వైరాగ్య షట్కసంపత్తి, ముముక్షుత్వమనియను నాల్గుసాధనములనుపొందియుంటున్నాడో అటువంటివానికి ఆవరణదోషమొకటిమాత్రము శేషమైయుంటున్నది అటువంటి అధికారి ఉపనిషత్తైన జ్ఞానకాండ బ్రహ్మనిష్ఠాపరుడగు గురుద్వారా శ్రవణముచేసి ఆలాగు శ్రవణముచేసిన పరమాత్మైక్యమైన అర్థమును మననిదిధ్యాసనముజేసి స్వరూపసాక్షాత్కారమువలన సకలమైన అనర్థములునివర్తిజేసి పరమానంద ప్రాప్తియగుమోక్షమునుపొందుచున్నాడు పైచెప్పబడిన ఉపనిషత్తులు అనేకవిధములుగా నుండినను వాటిలో శ్రేష్ఠమైనవి పది ఆపదింటిపైకి నాల్గుఉపనిషత్తులలో జెప్పబడిన నాల్గుమహావాక్యములే అమృతసారముగా నున్నది వాటిలోసామవేదములోచెప్పబడిన ఛాందోగ్యోపనిషత్తులో ఆరవఅధ్యాయమునందు ఏడవశ్లోకమునందు. చికడావాకు-నానావిధయుక్తులతో తొమ్మిదివిధములుగా నుపదేశింపబడినతత్త్వమసి మహావాక్యమేశివామృతరసమనబడును. ఇదిసంస్కృతభాషలో కేవలవిస్తారముగా శంకరాచా

ర్యులు వ్యాఖ్యానముచేసియున్నారు. వాటినిపరిశోధించుటకు యోగ్య ముగలవారు దుర్లభమైయుండుటనుబట్టి సమస్తమైనవారల కనుకూలముగా యుండునటుల యిందులో వ్రాయబడినది. లోనెన్మిదివిధములుగా చెప్ప బడిన యీయుపదేశముయొక్క అర్థము చిత్తశుద్ధియును, ఏకాగ్రచిత్తముగల వారికే గ్రహింపబడును; యితరులకు గ్రహింపబడదు. అటువంటిచిత్తశుద్ధి యున్నుగలుగుటకనేక సాధనములుండినను యీకలియుగమునందు నామ ధ్యానమే మేలైనసాధనమని శృతిలోచెప్పబడుచున్నది. దానిమీదమో క్షాపేక్షగలవారు వెనకచెప్పబడు పది అపరాధములువిడిచి ఈశ్వరనామ ములను అర్థముతోసదాచింతించవలెను. పదియపరాధములు యేవియ నిన (1) సాధువునింద. (2) అసాధువులయందు ఈశ్వరనామ మహిమచె ప్పుట (3) శివకేశవులయందుభేదబుద్ధి (4) శృతివాక్యములయందు అశ్రద్ధ (5) శాస్త్రవాక్యములయందు అశ్రద్ధ (6) గురువాక్యమునందు అశ్రద్ధ (7) ఈశ్వరనామార్థవాదము (8) అనేకపాపములను పోగొట్టుమంత్రంనా యందున్నదని విశ్వాసముచేత నిషిద్ధకర్మలను జేయుట (9) ముందుజెప్ప బడ్డ విశ్వాసముచేత హితకర్మములను విడుచుట (10) ఈశ్వరనామ మితర ధర్మముతో సమముగాజూచుట.

— తత్వమసిమహావాక్యము. —

తత్వమసియనుమహావాక్యముసామవేదమునందు ఛాందోగ్యోపనిషత్తు లోచెప్పబడిన మహావాక్యము తొమ్మిదివిధములుగా నుపదేశింపబడి యు న్నది. వాటిలోప్రారంభమున స్వేతకేతువుకున్నుతండ్రియైన ఉద్ధాలకమ హాఋషికిన్ని జరిగినసంవాదరూపమైన బోధకథసంగ్రహముగావ్రాయబో వుచున్నాము. ఆకథయేమనగా,ఉద్ధాలక మహాఋషికిస్వేతకేతువు అనుపు త్రుడుగలడు. ఇతడుతగునైన విద్యాభ్యాసముచేయుటకుతగినయోగ్యుడని తలచియితనికి ఉపనయనముజేయవలయుననితలచినవాడై చెప్పుచున్నాడు,

ఓ శ్వేతకేతువా! మనకులమునకు తగినగురువువద్దకు వెళ్లి బ్రహ్మచర్యవ్రతముబూని విద్య అభ్యసించుటకుబోవలెను, సౌమ్యా! (ప్రియపుత్రా) మనకులమునగలిగినపురుషుడైనవాడు విద్యాభ్యాసము జేయక తానుమూర్ఖుడుగాతనకడపాత్రముకొరకు బ్రాహ్మణులబంధువులుగాదలచియుండుటధర్మముగాదు. ఏకారణమునన్నైనను తండ్రి గుణవంతుడుగానుండినను తనయొక్క పుత్రునకు పనయనముజేసి సతనికి చదివింపకయుండినయడల ఆకారణమునుబట్టి పుత్రుడైనవాడు తండ్రినివిడిచి యితరదేశములకువెళ్లియైనను విద్యఅభ్యసించవలసినది. ఈలాగు తండ్రిచెప్పెడికాలముందు శ్వేతకేతువునకు పండ్రెండు సంవత్సరములవయస్సు గలవాడుగా నుండెను. ఉపనయనముజేసుకొని తనయొక్క గురువునొద్దకు వెళ్ళితనకు యిరువైనాల్గుసంవత్సరముల వయస్సుగలవాడయ్యేవరకు నాలుగువేదములను అభ్యసించి వాటియొక్క అర్థమును గ్రహించి తనకు సమానులెవ్వరును లేరని మదించితనయింటికివచ్చెను. తండ్రి తనకుమారుని జూచి ముందుజెప్పబోవుప్రకారమే వానిగుణములున్నవని చెప్పుచున్నాడు.

— ఉద్దాలక ఉవాచ. —

శ్వేతకేతువా! నీవుయిటువంటి గొప్పమానసము గలవాడవై విద్వాంసుడవనిగర్వించి కైంకర్యము లేకయుండే స్వభావముకలిగిన దానికి మీాఆచార్యులగుండాగ్రహించిన అతిశయమైనపదార్థమేది? ఏబ్రహ్మోపదేశమువలన వినబడినకార్యరూపమైన జగత్తువినబడినదో, యేవస్తువుమననముజేయబడనిదో, దేనిగుండామననముజేయబడుచున్నదో, యేవస్తువునిశ్చయింపబడనిదో దేనిచేత నిశ్చయించబడుచున్నదో అటువంటివుపదేశమును మీాఆచార్యులవల్లవినివున్నావా? అనితండ్రిఅడిగెను.

— శ్వేతకేతు ఉవాచ. —

భగవాన్ ఆయుపదేశము ఏలాగుననున్నది ?

— ఉద్ధాలక ఉవాచ —

ఓపుత్రా ! ఒకమృత్తికపిండము వలనఘటముగాగలకార్యములు మృత్తికయనియే నిశ్చయింపబడుచున్నది. నామమమాత్రమైనది. మృత్తికయే యదార్థము. మన్ను, బంగారు, యినుము, యనిచెప్పబడును. యీమూడుదృష్టాంతములు తనకుమారునికి జెప్పిఆయుపదేశము యీలాగుననున్నదని తండ్రిచెప్పెను.

—శ్వేతకేతు ఉవాచ.—

పూజితుడైననాయొక్కగురువు నిశ్చయముగా తాముచెప్పినయుపదేశమును తెలిసినవారుకారు. అట్లావారికి తెలిసియుండిన యెడలసద్గుణము భక్తి వారివెంబడి నీడవలెపరిచర్యలు మొదలైన గుణములుగలిగిన నాకు యెందుకు జెప్పకయుందురు. దానివలన ఆయుపదేశమును తామే అనుగ్రహించవలయునని వినయపూర్వకముగా నడిగెను.

—ఉద్ధాలక ఉవాచ.—

సౌమ్యా ! చెప్పుచున్నాను ఏకాగ్ర చిత్తముతో వినుము మొదటనుదిలి ద్వితీయసత్తుగానే యుండినది. అని ప్రారంభించి సత్తనాపబ్రహ్మమునుంచి జ్ఞానపూర్వకముగా అగ్ని జలము పృథివి (అన్నము) చెప్పబడు మూడుభూతభౌతికములయొక్కయుత్పత్తిచెప్పి వెనుక జీవబ్రహ్మములయొక్క ఐక్యము తెలుపు తత్వమసియనెడు మహావాక్యమును తొమ్మిది విధములుగానుపదేశము చేసిరి. ఆతొమ్మిది విధములైన పుదేశములను తెలియపరుచుచున్నాను. అరుణిమహాఋషి పుత్రుడైన ఉద్ధాలకమహాఋషి తన పుత్రుడైన శ్వేతకేతువునకు నుపదేశించినచెప్పుచున్నారు.

మొదటిభాగపుపదేశము. ఉద్దాలక ఉవాచ.

(1) పృథ్వి,జలము,అగ్ని అనుమూడుభూతములను నొకటొకటికలిగిన సంబంధములను విషయముచేయు అవాంతరప్రకరణములను గురించి బ్రహ్మమునువిషయము చేయుమహా ప్రకరణమును చెప్పవలసినవాడై సుషుప్తిలోమానసులయముకాగానే జీవుడు సత్తుతో పొరలుచున్నాడు. అనిచెప్పుటకుముందు చెప్పబడిన మనోవుపాధి యిటువంటిది అని తేటపరచుచున్నారు. ఓసౌమ్యా! నావల్ల తెలుసుకొనుము. పురుషుడు నిద్రించుకాలమందు ఆపురుషునను నిద్రబోవుచున్నాడని పేరుగలుగుచున్నది అప్పుడు సత్తుతో (బ్రహ్మముతో) నేకరూపము అగుచున్నాడు. అనగా పారమార్థ సత్యరూపమైన తనను బొందుచున్నాడు. దేనివలన తనను తాను బొందుచున్నాడో దానివలన పురుషుడు నిద్రించుచున్నాడని చెప్పబడుచున్నాడు అదియేదనగా చిదానందాదిగుణములయొక్క సిద్ధివలన స్వాత్మప్రాప్తిపొందుచున్నది (2) జాగ్రత్స్వప్నములలో పడిన విషయాక్రమమును నివర్తిచేయుటకు బ్రహ్మమును పొందుటసుషుప్తి. ఆసుషుప్తిలో తెలియబడుచున్నది ఏలాగనిన; పక్షియనగా డేగతాడుతో కట్టబడి దశదిశలు యెగిరి వేరుస్థలము ఆశ్రయించక తనను కట్టబడిన స్థలమందు యేలాగువచ్చి చేరుచున్నదో అదేలాగున మనోవుపాధి కలిగిన జీవుడుజాగ్రత్స్వప్నములలో సుఖదుఃఖములను దిశాదిశలనుతిరుగ (అనగా అనుభవరూపమైన గమనముచేసి) వేరుస్థలమును ఆశ్రయించక ప్రాణరూపబంధము నిశ్చయముగా ఆశ్రయించును. దేనివలన మనోపాధి గలిగినజీవుడు ప్రాణబంధముగా కలిసియున్నదో దానివలన అదిప్రాణమును ఆశ్రయించుచున్నది, (3) ఈలాగు నిద్రబోవుచున్నాడు అనునది విశేషాంతమునుబట్టి జీవుడు సత్యస్వరూపమైన జగత్తుయొక్క మూలమును పుత్రునకుజూపియుపుడు

అన్నము మొదలైన కార్యకారణములయొక్క పరంపరముగా జగత్తుకు మూలమైన సత్తునుజూపుచున్నాడు. ఓసౌమ్యా! నావల్ల ఆకలిని దప్పిని తెలుసుకో. ఏకాలములో పురుషుడుభోజనముచేయుటకుకోరుచున్నాడో అప్పుడు ఆపురుషునకుభోజనముచేయకోరుచున్నాడను పేరుఅశనికి కలుగుచున్నది. అప్పుడువాడు భోజనముచేసిన అన్నమునువానితో త్రాగబడిన జలముతోకూడి లోపల బోవుచున్నది. అనగాకఠినమైన అన్నమును మృదువుగా జేసిరసము మొదలైనరూపముగామారి దేహమునకు వ్యాపింపజేయుచున్నది. గోపశుపరిపాలన జేయువాడుగోపాలుడని, గుఱ్ఱములను పరిపాలన చేయువాడు అశ్వనాయకుండనిన్ని, పురుషులనుపరిపాలన చేయువాడు పురుషనాయకుడని యేలాగు చెప్పబడుచున్నాడో అదేలాగునభుజించిన అన్నమును పక్వముచేయునదుదయములో త్రాగినజలము అన్నముపానము జేయుటవలన అశనాయకుడనిపేరుగలిగినది. ఆలాగు భోజనము చేసిన అన్నమును భాగముచేయుచున్నది. అప్పుడుమాంసము మొదలయిన వాటితో యీశరీర కార్యము కలుగుచున్నది. ఓసౌమ్యా! ఆకార్యమును తెలుసుకొనుము. ఈశరీరమయినకార్యమూలములేనిది కాదు. యీశరీర కార్యమునకు అన్నమును వినహా వేరేమూలము యెక్కడయున్నది. గనుక అన్నమే మూలము. (4) ఓసౌమ్యా! ఈలాగుననే అన్నమైన కార్యమువలన జలమైన మూలమును తెలుసుకో. జలమైనకార్యమువలన తేజస్సయిన మూలము తెలుసుకో. తేజోరూప కార్యమువలన సత్తురూపమూలమును తెలుసుకో. సత్తుఅన్నిటికిమూలకారణముగా యున్నదో అటువంటి సత్తుస్థావర జంగమరూపమైనసర్వజగత్తు అనియెరుగుము. ఈసత్తుస్థితి కాలముతో దేనికి ఆశ్రయముగాయుంటూయున్నదో దేనికిప్రతిష్ఠగా యుంటూయున్నదో అదియేసి

కలప్రజలు. (5) ఏకాలములో పురుషుడునీళ్లను త్రాగుటకుకోరుచున్నా డో ఆకాలములో ఆపురుషునికి నీళ్లుత్రాగెడి వాడనిపేరు కలుగుచున్నది. అప్పుడుశరీరములో యుండేఅగ్ని అరిగినట్టైన తేజస్సు పానము చేసినఆజల మునుతీసుకొనిపోవుచున్నది. అదియేలాగనిన త్రాగినజలమును రక్తము మొదలైన ఆకారముగాజేయుచున్నది. ఏలాగున గోపాలకుండు అశ్వపాల కుడు,పురుషపాలకుడు అనునామాంతరములు కలిగినవో అదేలాగునఆతే జస్సు జలమును తీసుకొనిపోవుటవలన ఉదకపాలకుడు అనిచెప్పబడుచు న్నాడు. అక్కడ జలమునకుశరీరరూపకార్యమే కలుగుచున్నది. ఈశరీర రూపకార్యము ఆకారణముకాదు అని తెలుసుకో (6) ఆశరీరమునకు జల మునువిడిచి వేరేయొక్కడ కారణమగును. జలమేకారణము. జలరూప కార్యమువలన తేజోరూపకారణమును తెలుసుకొనుము. ఈస్థావరజం గమమైన సకలప్రజలు సత్తురూపమూలమని తెలుసుకొనుము. సత్తు రూపక్రియ ఆశ్రితమైనది. సత్తురూపప్రతిష్టలుకలదియై ప్రసిద్ధమైన తేజ స్సు, జలము, అన్నమునను మూడుదేవతలను అధిష్టానమైన బ్రహ్మము నుపొంది ఒక్కొక్కటి మూడేసివిధములుగానున్నది. వాటిని ముందు వుపదేశములోనే చెప్పబడియున్నది. తేజస్సు ఈలాగున జలము, అన్న ము అనుకార్యరూపమైన శరీరకార్యద్వారా సత్తేసత్యములో నారోపణ చేయబడినది. ఇపుడు మరణముద్వారా ఆయొక్కసత్తు నిరూపణచేయు టకు ప్రారంభించుచున్నాను. ఓసౌమ్యా! చచ్చువానియొక్క వాక్కు మనస్సులోను, మనస్సుప్రాణములోను, ప్రాణముతేజస్సులోను, ఆ తేజ స్సుపరదేవతలోలయమాచున్నది. (పరదేవత అనగా బ్రహ్మము) అ టువంటి సత్తురూపము అతిసూక్ష్మమైన అణువు. అది యీజగత్తుకు కారణరూపమై అతిసూక్ష్మముగావుంటూవున్నది, ఆయొక్క సత్తురూ

ప్తమైన ఆత్మస్వరూపముకలిగిన సర్వజనులు అదినే సత్యము, అదియే ఆత్మ ఓశ్వేతకేతువు అదియే తత్త్వమసి, అదియే నీవు.

— శ్వేతకేతు రువాచ. —

ఓభగవాన్! ప్రతిదినము సకలప్రాణులును సుషుప్తిఅవస్థలో సత్తునుపొందుచున్నారని తాము శెలవిచ్చితిరి. అది నాకుసందేహముగానున్నది యెందుకనగా దేనివలనసత్తునుపొందియుంటున్నానో అదియెందుకు తెలుసుకోలేను ఆహేతువుచేత నాకుసందేహము కలుగుచున్నది. భగవంతులైన తామునాకుదృష్టాంతముతో తెలుపవలయునని మనవిచేసుకొనుచున్నాను. నాయందుదయయుంచి అనుగ్రహించవలెను. మంచిది ఓసౌమ్యా! అదేలాగున చెప్పుచున్నానువినుము.

రెండవదృష్టాంతరుపదేశము. ఉద్ధాలకరువాచ.

(1) ఓసౌమ్యా! తేనెటీగ తేనెనుకలుగచేయుచున్నది నానావిధచెట్లయొక్క రసమునుచేర్చి ఆరసములో మధువనెడి ఐక్యమును సంపాదించుచున్నది. (2) ఆరసము ఆతేనెలో ఉన్నతరువుయొక్క రసమని భేదజ్ఞానమునుపొందుటలేదు అదేలాగున ఓసౌమ్యా! నిశ్చయముగా యీసకలప్రజలును సుషుప్తి, మరణ, ప్రళయమనుకాలములో సత్తులో ఐక్యముచుపొందియు నేనుసత్తునుపొందియున్నాననితెలుసుకోవడంలేదు (3) ఆయాత్మయీప్రపంచములో వ్యాఘ్రముచులేక సింహములేక తోడేలులేక పందిలేక పురుగులు లేక మిడతపురుగులులేక యీగలేక దోమలేక యేదేదిగాగలుగుచున్నదో అదే ఉత్పత్తికాలములోయుండగా యున్నది (4) అది అణురూపము, సూక్ష్మము, అదియే ఆత్మ, అదియే యీజగత్తు, అదియేసత్యం, అదియేతత్త్వమసి, అదియేనీవు.

— శ్వేతకేతు రువాచ. —

లోకములో తనగృహములోనిద్రించుపురుషుడు అన్యగ్రామానకుపోయినవాడు తనయింటినుంచి వచ్చినాడని తెలుసుకొనుచున్నాడు.

అదేలాగున సుషుప్తినుంచి లేచినజంతువులకు నేనుసత్తునుంచివచ్చినానని విశేషజ్ఞానము పొందుకలుగలేదు ? దానివలన భగవంతులైనతాము నాకు తెలుపవలెనని కోరినాను. ఓసౌమ్యా! అలాగే తెలుపుచున్నాను వినుము.

మూడవభాగ ఉపదేశము.

— ఉద్దాలక ఉవాచ. —

(1) ఓసౌమ్యా! పూర్వదిశనువీక్షించిబోవదగిన గంగ మొదలగు నదులు తూర్పుదిశనేబోవుచున్నవి. పశ్చిమతట్టుపొయ్యేసింధు మొదలగు నదులు పశ్చిమతట్టేపోవుచున్నవి. ఆనదులు మొదట సముద్రజలమే వర్షముగాకురిసి ప్రవాహరూపమై ఆసముద్రములోనే కలసి తద్రూపమౌచున్నది. ఆసముద్రజలములో యిదిగంగ, యిదియమున, యిదిసింధూయని విభజించి తెలుసుకొనుటకువీలులేదు. (2) ఓసౌమ్యా! ఈలాగుననే నిశ్చయముగా యీసకలప్రజలున్ను సుషుప్తిమొదలైనవాటినుండి లేచుకాలమందు సత్తునుంచివచ్చినామని తెలుసుకోవడంలేదు. ఆజీవుడు ఈప్రపంచములో పులిలేక, సింహములేక, పందలేక, కీటకములేక, పక్షిలేక, ఈగలేక, దోమ మొదలైనవి సుషుప్తిఆదిగాగల సత్తునుబొందియున్నవో ఆపులిమొదలైనవి అప్పుడులేచేకాలమందు సత్తునుంచివచ్చినవి. అటువంటి అణురూపమైనఅతిసూక్ష్మము అదియేసర్వజగత్తు, అదియే సత్యం, అదియేఆత్మ, అదియేతత్వమసి అదియేనీవు.

— శ్వేతకేతు ఉవాచ. —

సముద్రజలమునందుతరంగములు, అలలు, నురుగులు, బుగ్గలు, తుంపురులు, మొదలైనవిబుట్టి భేదాభేదరూపముగాపరిణమించి అందులోనే లయించుచున్నవి. అదినేనుచూచినాను. జీవకోట్లు సుషుప్తి, మరణ

ప్రళయకాలములలో ప్రతిదినము అసత్తురూపకారణమును పొందుచున్నవి. అట్లయినను నాశనమగుటలేదు, అందువల్ల భగవంతుడైన తాము మరల దానిని తెలుపకోరుచున్నాను. అట్లనే తెలిపెదను.

నాలుగవభాగ వుపదేశము.

— ఉద్దాలక ఉవాచ. —

ఓసౌమ్యా ! ఎదురుగావుండే వక పెద్దచెట్టును ఒకపురుషుడు గొడ్డలితో అడుగుభాగమునరికినాడు, అపుడు ఆచెట్టు యెండిపోలేదు. అయితే జీవించుతు నేయున్నది. ఆయుధముయొక్క దెబ్బవలన దానియొక్క రసముకారుచున్నది. మధ్యనరికినను జీవించేయున్నది, రసముమాత్రముకారుచున్నది. కొనలలో నరికినను జీవించేయున్నది, రసముమాత్రంకారుచున్నది. ఆచెట్టుయొక్క జీవాత్మవలన వ్యాపకమైమిగిలి, జలమును భూమినుంచి యేదిస్థిరముగాయుంటున్నది? మరియును ఆనందమును బొందిస్థిరముగాయుంటున్నది. (2) యెప్పుడు ఆచెట్టుయొక్క శాఖనుంచి జీవుడువిడుస్తున్నదో (ఉపాధివలన చెట్టుయొక్క శాఖ) అపుడు యెండినట్టుగాయుంటూయున్నది. యెపుడు రెండో శాఖ యెండుచున్నదో అప్పుడు ఆకొమ్మయొక్క జీవత్వము వియోగమౌచున్నది. ఆలాగుననే ప్రతికొమ్మయొక్క జీవత్వము వియోగమౌచున్నదో అప్పటికి చెట్టుయొక్క సమూలముగా యెండుచున్నది. (అనగా ఆచెట్టుయొక్క జీవత్వము సమూలముగా అణగిపోవుచున్నది) అదేలాగుననిశ్చయముగా తెలుసుకోయని తండ్రిచెప్పెను. (3) ఏలాగునజీవత్వముతో కూడిన వృక్షముజీవిస్తూయున్నదో, జీవత్వములైన వృక్షము యెండిపోవుచున్నదో, జీవుడు చచ్చుటలేదు ఆలాగుననే జీవునినుంచివియోగముబొందిన ప్రసిద్ధమైన యీశరీరము నిశ్చయముగా చచ్చుచున్నది. జీవుడుచచ్చేవాడుకాడు. అటువంటిది యేదియో అది యే అణుస్వరూపం, అది యే సత్యం, అది యే ఆత్మ, అది యే తత్వమసి, అది యే నీవు.

— శ్వేతకేతు ఉవాచ. —

ఈపృథివిమొదలగు నామరూపములుగల జగత్తుయేదియో అది అత్యంతసూక్ష్మమైన సత్తురూపము, నామరూపములేనియాసత్తునుంచి యే లాగునగలిగినది, దానిని దృష్టాంతపూర్వముగా భగవంతులైన తాము దయచేసిచెప్పవలయును అనినతండ్రిచెప్పుచున్నాను వినుమనెను.

— ఐదవభాగ ఉపదేశము. ఉద్ధాలక ఉవాచ. —

ఓసౌమ్యా! యెదురుగాగనుపడేమఱ్ఱిచెట్టునుంచి వకపండుతీసుకొనిరమ్ము.

శ్వేత:—ఓభగవాన్! అలాగుననేతీసుకవచ్చినాను.

ఉద్ధాలక:—ఆపండును రెండు వ్రెప్పలుగాజేయుము.

శ్వేత:—అలాగుననేచేసినాను.

ఉద్ధాలక:—ఆపండులోయేమి ఉన్నదిచూచితివా?

శ్వేత:—ఓభగవాన్! ఆపండుయొక్క అతిసూక్ష్మమైన విత్తనమును జూచినాను.

ఉద్ధాలక:—ఓప్రియా! ఆవిత్తనమునుదీసి రెండుగాజీల్చిచూడుము.

శ్వేత:—ఆర్యా! అలాగుననేచూచినాను.

ఉద్దా:—వాటిలోయేమి అగుపడినది.

శ్వేత:—ఒకటి అగుపడలేదు.

ఉద్ధా॥ ఓసౌమ్యా! ఏఅతిసూక్ష్మమైన బీజములోప్రసిద్ధిగా కనుపడలేదో అటువంటి యీఅతిసూక్ష్మమైన బీజముయొక్క ప్రసిద్ధికార్యరూపమైన మఱ్ఱివృక్షముయెంతస్థిరముగా నిలబడియున్నది. ఓసౌమ్యా! వీటిలోశ్రద్ధజేయుము. అదేలాగున అటువంటి ఆయొక్కసత్తురూపము అదియే అతిసూక్ష్మము, అదియే బ్రహ్మము, అదియేజగత్తు, అదియే ఆత్మ, అదియేనీవు.

శ్వేత॥ అటువంటిసత్తుయీజగమునకుకారణమైనది. అయితే అదియెం

దుకు కనబడలేదు. తాము వాటిని మరల దృష్టాంతపూర్వకముగా తెలుప కోరెదను. అలాగుననే చెప్పుచున్నాను.

— ఆరవభాగ ఉపదేశము. —

ఉద్దా॥ ఓ సౌమ్యా! ఈ ఉప్పును తీసుకపోయి ఘటములో వుండె నీళ్లలో వేసి మరుదినం వుదయం నావద్దకు తెమ్ము అదేలాగున శ్వేతకేతువు చేసెను తనయొక్క పుత్రునిచూచి ఓ పుత్రా! ఉప్పును నీళ్లలో వేసినావా? ఆ ఉప్పును తీసికొనితెమ్ము. ఆలాగున తండ్రి చెప్పగా శ్వేతకేతువు ఆ ఉప్పు జలము లో కనపడలేదని చెప్పెను,

ఉద్దా॥ ఓ ప్రియపుత్రా! ఆ వుప్పు నీళ్లలో కరిగిపోయినను ఆ నీళ్ల పైభాగమును త్రాగుము. అలాగుననే కొమారుడు త్రాగెను. అప్పుడు తండ్రి చెప్పినదేమనగా పుత్రుడా! నీళ్ల రుచి యేలాగున వున్నది?

శ్వేత॥ ఓ స్వామీ! ఆ నీళ్ల రుచి ఉప్పుగానున్నది.

ఉద్దా॥ ఆ నీళ్ల మధ్యభాగములో మళ్లీ రుచిచూడుము? అలాగుననే పుత్రుడు రుచిచూచెను. ఆ నీళ్ల రుచి యేలాగుననున్నది?

శ్వేత॥ తండ్రీ! అదికూడా వుప్పుగానే వున్నది.

ఉద్దా॥ పుత్రా! ఆ నీళ్లయొక్క అడుగుభాగమును త్రాగుము?

శ్వేత॥ అలాగుననే పుత్రుడు చేసెను.

ఉద్దా॥ ఆ నీళ్లయొక్క రుచి యేలాగుననున్నదో చెప్పుము?

శ్వేత॥ అదియును ఉప్పుగానే యున్నదని చెప్పెను.

ఉద్దా॥ ఓ సౌమ్యా! ఈలాగున ఆ వుప్పు ప్రథమములో దర్శన స్పర్శనములకు అగుపడుచుండెను. పిదప జలములో కలసిన కాలములో దర్శన స్పర్శనములకు అగుపడలేదు. అయితే ఉప్పు యున్నట్లుగానే దేనివలన దెలిసికొంటివనగా అన్యవుపాయమువలన తెలుసుకొంటివి అనగా జిహ్వలో తెలుసు

కుంటిని. యిదేలాగున ఈ తేజస్సు, జలము, అన్నము, మొదలుగాగలకార్య మైన దేహములో ఆచార్యులవుపదేశమువల్ల ప్రసిద్ధమైన సత్తువున్నది. తేజస్సు, జలము, అన్నము మొదలైన కార్యములకు, కారణమేదియో అది యీమఱ్ఱిచెట్టుయొక్క సూక్ష్మమైన బీజమునతెయుండినట్టుయుండినిన్ని యిం ద్రియములకుండా తెలుసుకొనబడలేదు. జిహ్వతో వుప్పును ఏలాగున గ్ర హించినానో అదేలాగున కనపడుజగత్తుకు కారణమైన ఆయొక్క సత్తును అన్యవుపాయములచేత తెలుసుకొనుము. అటువంటిది అతిసూక్ష్మము, అటువంటిది జగత్తు, అదియేఆత్మ, అదియే "తత్వమసి" అదియేనీవు.

శ్వేత॥ ఈలాగునజగత్తుకుకారణమైన అసత్తువుప్పువలె ఇంద్రియములకు కనబడకయుండినను వేఱువుపాయములచేత తెలుసుకోతగినదిగాయున్నది. దేనిని తెలియుటవలన నేను కృతార్థుడ నాదునో దేనిని తెలియనందున కృ తార్థుడుకాకపోదునో అటువంటి సత్తును తెలియుటకుపాయమేది? భగవం తులైన తాము మరలజెప్పవలయును. ఆలాగుననే చెప్పుచున్నాను అని తండ్రి చెప్పుచున్నాడు.

ఏడవభాగవుపదేశము. ॥ ఉద్దాలక ఉవాచ,

ఓసౌమ్యా! ద్రవ్యమును అపహరించేవారుంగలు ఒకపురుషునిపట్టు కొని కండ్లుకట్టిగాంధార దేశమునుంచి తీసుకొనివెడలి నిర్మానుష్యమైన ఒకదేశములోవిడిచిపోతురు. విమ్మటఆపురుషుడు అచ్చటదిగ్భ్రమగలిగినవాడై వాడు పశ్చిమోత్తర, పూర్వాదిశలయందు తిరిగి ఈలాగు చెప్పుచున్నాడు. కండ్లుకట్టబడినవాడుగా యిక్కడయుంటూయున్నాను, నాకండ్లుకట్టియిక్కడనే తెచ్చి విడిచివారని, అరచినాడు. వానిని ఒక దయగల పురుషు డు వానికండ్లకట్టువిప్పి పుత్తరపుదిక్కు గాంధారిదేశమున్నది, అదిశను పోనిన్నాపోమ్మని చెప్పినాడు. ఆదయగాపువలన చెప్పబడిన గ్రామములో

ప్రవేశించిమార్గమును నిశ్చయించుటకు సామర్థ్యమున్ను, పండితుడు న్ను, యుక్తిపరుడుగానున్న గాంధారపు దేశపువాసముగల పురుషుడు ఒకఊరినుంచి మరియొక ఊరికి విచారించుకొంటూ గాంధారి దేశము చేరినాడు. అదేలాగున యిక్కడి దృష్టాంతములో జీవుడు అను పురుషుడు జగస్స్వరూపమయిన సత్తుయొక్క స్వరూపమునుంచి తేజస్సు, జలము, అన్నము, మొదలగురూపములున్ను వాత, పిత్త, కఫ, రక్త, క్రొవ్వు, మాంస, యెముక, మజ్జ, శుక్ల, క్రిమి, మూత్ర, మల, వీట్లతోకూడుకొని శీతము, ఉష్ణము, మొదలగు అనేకద్వంద్వరూపమగు దుఃఖముకలిగిన ఈశరీరమనేవనములో మోహమనెడు గుడ్డతో కండ్లుకట్టబడినవాడై భార్య, పుత్ర, పశు, మిత్ర మొదలగు దృష్టాదృష్టమైన విషయములలో ఆశయనెడు త్రాడుతో కట్టబడినవాడై పుణ్యపాపములు మొదలగు కర్మయనెడు దొంగలచేత బ్రయాసపొందినాడు. నేనుయిటువంటి వారియొక్క పుత్రుడను, నేను యిటువానియొక్క స్నేహితుడను, సుఖిని, దుఃఖిని, మూఢుడను, పండితుడను, ధర్మిష్టుడను, బంధముగలవాడను, పుట్టినవాడను, శోచకుడను, తగ్గినవాడను, పాపిగాయున్నాను, నాయొక్కపుత్రుడుచచ్చినాడు, నాద్రవ్యమునష్టమైనది, అయ్యో నేనుచెడిపోయినాను, నేనెట్లుజీవింతును, నాకుయేగతినాను, నాకురక్షణచేశేవాడు యెవడు, నేను అనేకవిధములుగా సంకటముతోయేడ్చినాను, అకాలములో అకస్మాత్తుగా నాపుణ్యోదయముచేత పరమదయాళువుగా సత్తురూపబ్రహ్మయనెడు ఆత్మస్వరూపమును తెలిసినవారైన బంధములేని ఒకపరమనిష్టపురుషునిజేరినాను, ఆబ్రహ్మవిదుడు కరుణతోనాకు సంసారములో గలిగిన విషయదోషములను జూచుమార్గమును చూపగాదానివలన సంసారవిషయమునుంచి విరక్తిజెందిననాకు ఆచార్యులు చెప్పుచున్నారు.

యేమనగానీవు సంసారియో యిటువంటి వానియొక్క పుత్రాదులను మొ
దలగు ధర్మములుగలవాడవు కావు. అయితే సత్తుయేదియో ఆదేనీవు, ఆ
వ్వుడు అవిద్యతో కలిగిన మోహమనెడు గుడ్డబంధమునుంచి విడువబడి గాం
ధారదేశపు పురుషునివలె తనసత్తురూప ఆత్మనుబొంది సుఖమైయేతీని, ఎవ
నికి ఆచార్యుడు గలిగియుంటాయున్నాడో ఆపురుషుడు యీభావమును
తెలుసుకొనుచున్నాడు. అటువంటి జ్ఞానికి యెదివరకు దేహముపడకుం
డాయున్నదో అంతకాలము ఆత్మనిష్టగలిగి యుంటాయున్నాడు. యె
ప్పుడువానియొక్క దేహమువదులుచున్నదో అప్పుడు సత్తునుబొందుచున్నా
డు. అటువంటిసత్తు, అతిసూక్ష్మం, అటువంటిసత్తువేజగత్తు, అదియేసత్యం,
అదియేఆత్మ అదియే "తత్వమసి," అదియేనీవు.

శ్వేత॥ ఆలాగైతే యీశరీరము విడిచిన తర్వాత సత్తుప్రాప్తి
రూపమేసంసారియొక్క మరణక్రమముగా యుంటాయున్నది. విద్వాం
సునియొక్క సత్తుపొందేక్రమము కాను. మరణము బొందేవానియొక్క
సత్తుప్రాప్తిబొందినవారున్ను, జీవన్ముక్తులున్ను, యేకమైన సత్తునుబొంది
యుండగా యీరెంటికిగల తారతమ్యమును జెప్పవలసినది. అవశ్యకమై
తే ఆచార్యుని బొందినపురుషునివలె మరణమునుబొందిన పురుషుడు యే
క్రమముచేత సత్తునుబొందుచున్నాడో ఆక్రమమును దృష్టాంతముతో మ
రలనాకు దెలుపవలయునని తండ్రినిమిక్కిలివేడుకొనుచున్నాడు. తండ్రి
యైన ఉద్దాలకమహాఋషి ఆలాగేచెప్పుచున్నాడు.

— ఎనిమిదవభాగ ఉపదేశము. —

ఉద్దా॥ ఓసౌమ్యా! జ్వరము మొదలగురోగములనుబొందిన పు
రుషునిబంధువులుచుట్టుకొని నేనుయెవరైనది మీకు తెలుసునా, నేనుయె
వరు చెపుమా యనియడుగుచున్నారు. అప్పుడుమరణమునుబొంద సిద్ధమై

యున్న పురుషునియొక్క వాక్కుమనస్సులోను, మనస్సుప్రాణములోను, ప్రాణముతేజస్సులోను, తేజస్సుసత్తులోను యెంతవరకులయముకాలేదో అంతవరకు ఆపురుషుడుతెలుసుకొనుచున్నాడు. యెప్పుడు మృతిబొందుటకు తయారుఅయిన పురుషునియొక్క వాక్కు మనస్సులోను, మనస్సుప్రాణములోను, ప్రాణముతేజస్సులోను, తేజస్సుసత్తులోను, లయమౌచున్నదో అప్పుడు తెలుసుకొనుటలేదు. అటువంటి స్థితియేదియో, అతిసూక్ష్మము, ఆసత్తురూపమే యీజగత్తు,అదియేసత్యం, అదియే ఆత్మ, అదియే "తత్వమసి," అదియేనీవు.

శ్వేత॥ ఎప్పుడుమరణముజెందేవానికిన్ని, మోక్షముబొందిన వానికిన్ని, సత్తును బొందుట సమానమగుచున్నదో, అప్పుడు యీయిరువురిలో విద్వాంసుడు సత్తునుబొందిజన్మము మొదలగు వృత్తులనుబొందుటలేదు. జ్ఞానిపునరా వృత్తినిబొందుచున్నాడో. వీటికికారణమేమో దృష్టాంతపూర్వకముగా మరలజెప్పవలయునని వేడుకొనుచున్నాడు. తండ్రిఆలాగేచెప్పుచున్నాను వినుమనియిట్లనియె.

తొమ్మిదవభాగఉపదేశము.

ఉద్దా॥ ఓసౌమ్యా!, ఒకచోరుని వానినిచేతులకు సంకెళ్లువేసి రాజభటులు పట్టుకొనిరాగా అప్పుడుకొందరు వీనినయెందుకు పట్టుకొనిపోవుచున్నారు అనిఅడుగగా రాజభటులుచెప్పుచున్నారు. వీడుద్రవ్యమునుఅపహరించినదొంగయని చెప్పిరి. వానికియితరులు చెప్పినదియేమనగా వీనిని పరీక్షచేయుటకుగాను పెకయినువగడారు అగ్నిలోవేసియెఱ్ఱగాకాల్చుడు. ఆపురుషుడు దొంగతనముచేసియుండినయడల దానివలనే తన్నుతానే అబద్ధునిగా చేసుకొనుచున్నాడు యిటువంటి అబద్ధప్రజ్ఞగలిగినవాడై అబద్ధముతనను కప్పబడి ఆకాలినయినుముముట్టుచున్నాడు దానివలన వాడు

కాల్పబడుచున్నాడు. పిమ్మట ఆరాజభటులవల్ల చంపబడుచున్నాడు. ఆపురుషుడు దొంగతనముచేయనివాడుగా యుండినయెడల ఆయినుమువలన యదార్థసుఖము బొందుచున్నాడు. యిటువంటి సత్యప్రజ్ఞగలిగినవాడు సత్యముతో తననుకప్పబడికాల్చివుండబడిన యినుము నెత్తుచున్నాడు. దానివలన వీడుదహింపబడలేదు. అబద్ధమైన దొంగతనముతో ఆరోపింపబడిన పురుషునివల్ల తానువిడువబడుచున్నాడు. అటువంటిసత్యప్రజ్ఞగలిగినపురుషుడు యేలాగునదహింపబడుటలేదో అదేలాగునసత్తయినబ్రహ్మముయొక్క సత్యప్రజ్ఞగలిగినవాడును అబద్ధప్రజ్ఞగలిగినవానియొక్క శరీరముపడిపోవుకాలమందు సత్తునుబొందుట సమముగాయుండినను విద్వాంసుడుసత్తునుబొంది మరల పులిమొదలగుదేహములను యెత్తుటకు జన్మము ప్రాప్తినిబొందుటలేదు. అజ్ఞానియుయేలాగు కర్మముల చేసియున్నాడో ఆకర్మముయొక్క ఫలమునకు తగుమైనశరీరములుమరలబొందుచున్నాడు, దానివలన దేనియొక్క స్వరూపము ప్రతిజ్ఞ ఆప్రతిజ్ఞచేయుటవలన మోక్షబంధమగుచున్నవో యేదిజగత్తుకుమూలము సర్వజగము దేనియందు ఆశ్రయమో దేనియందులయింపుచున్నదో యది అమృతము, అభయము, శివము, అద్వితీయము, గానుంటున్నదో అటువంటిదేసత్తు, అదియే జగత్తు, యిదియేపారమార్థసత్తు, యిదియేసీఆత్మ, యిదియే "తత్వమసి," యీలాగున తండ్రివలనచెప్పబడ్డ సత్తయినబ్రహ్మమును పుత్రుడైనశ్వేతకేతువు అదియే నేనుఅనితెలుసుకున్నాడు. ఓం. తత్. సత్. ఓం॥

—ఉద్ధాలక మహారుషిచెప్పబడిన నవవిధమహావాక్యసంపూర్ణం.—

ప్రశ్న. అపూర్వతయేది?

ఉత్త. అష్టప్రమాణములలో ఉపనిషత్ప్రమాణముచేత ప్రత్యగాత్మలక్షణమును దెలుసుకొనవలసినదేతప్ప వేరేప్రమాణములచేత దెలుసుకొనకూడదనుటయే.

ప్రశ్న. అష్టప్రమాణమేది ?

ఉత్త. ప్రత్యక్ష్యము, అనుమానము, ఉపమానము, ఆగమము, అర్థాపత్తి అభావము, ఐతిహ్యము, సంభవము అని యెనిమిదివిధములు?

ప్రశ్న. వాటిలో ప్రత్యక్షప్రమాణముయేది ?

ఉత్త. ప్రత్యక్షములో సందేహప్రత్యక్షము, విపరీతప్రత్యక్షము, యదార్థప్రత్యక్షమని మూడువిధములు. వాటిలోదారువునుజూచి దారువోలేక దొంగయోయని సంకల్పించినది సందేహ ప్రత్యక్షము. దొంగయని కల్పించినది విపరీతప్రత్యక్షము దారువుయని దెలుసుకొన్నది. యదార్థప్రత్యక్షమని చెప్పబడును.

ప్రశ్న. వీటిలో స్వరూపాభిప్రాయమేది ?

ఉత్త. యదార్థప్రత్యక్షమునకు వక ప్రమాణము అవశ్యకములేదు. సందేహవిపరీతబుద్ధి నివర్తికే ప్రమాణములు అవశ్యము గనుక ఆచార్యులు ప్రజ్ఞానము బ్రహ్మమని ఋగ్వేదమహావాక్యమును ఉపదేశించగ శిష్యుడు, జ్ఞానము ప్రత్యక్షములో ప్రకాసించి నట్టిన దేహాదిజగత్తంతయు ప్రత్యక్షముగాకనపడుటవల్ల నేనుదేహమిూజ్ఞానమో యనునదియే సందేహప్రత్యక్షము. నేనుదేహమని నిశ్చయించినదే విపరీతప్రత్యక్షము నేను బ్రహ్మమనినిశ్చయించినదే యదార్థప్రత్యక్షము. ఈయదార్థప్రత్యక్షమునకు వేరుప్రమాణములు అనావశ్యము. సందేహవిపరీతబుద్ధి నివర్తికే అనుమాన ప్రమాణము విచారించవలెను.

ప్రశ్న. అనుమానప్రమాణమేది ?

ఉత్త. అనుమానములో ప్రతిజ్ఞ, హేతు, దృష్టాంతముయని మూడువిధములు వాటిలో పర్వతములోనగ్ని యుండుననుటయే ప్రతిజ్ఞధూమ

ముండినది కారణమనుటయే హేతువు అడవియందు అగ్నివున్న దనుటయే దృష్టాంతము.

ప్రశ్న. వీటిలో ప్రతిజ్ఞకుస్వరూపాభిప్రాయమేది ?

ఉత్త. భూతములైనవి స్థాపించి భౌతికచరాచరమైన ఒక దేహమును గురించి ఈదేహములోని జ్ఞానమైన బ్రహ్మమున్న దని నిశ్చయించుటయే ప్రతిజ్ఞ.

ప్రశ్న. హేతువుకు స్వరూపాభిప్రాయమేది ?

ఉత్త. దేహేంద్రియాదులలో జ్ఞానమునిలిచి భజించి తెలుసుకొనునది దేహేంద్రియాదులు జడమగుటవలన తెలుసుకొనుశక్తిలేదు. దేహేంద్రియాదులే తెలుసుకొన్న యడల, సుషుప్తి, మూర్ఛ, సమాధి, వీట్లలో తెలుసుకొనవలెను. ఆలాగు తెలుసుకొనలేమిచేత నింద్రియములలో విభజించుజ్ఞానము యుండునది. ఈజ్ఞానమునకు ఆధారమైన బ్రహ్మము వకటియున్న దనేదే హేతువు.

ప్రశ్న. దృష్టాంతములో స్వరూపాభిప్రాయమేది ?

ఉత్త. ఒక దేహములో జ్ఞానమైన బ్రహ్మముండుటవలన ప్రపంచభూతభౌతికమైన సకలచరాచరదేహములో నుజ్ఞానమైనబ్రహ్మముండునని తెలుసుకొనుటయే దృష్టాంతము.

ప్రశ్న. అయితే యిందుకుముఖ్యప్రయోజనమేది ?

ఉత్త. ప్రత్యక్షములోలేచినధూమమునుగని అప్రత్యక్షమైన అగ్నివుండునని తెలుసుకొన్న రీతివలె దేహేంద్రియాదులలోనుండి తెలుసుకొన్నజ్ఞానమును బ్రత్యక్షములోకని యెవరిచేత తెలుసుకొనగూడనిదిగా అవాఙ్మానసాతీతమైన బ్రహ్మమొకటియున్న దని తెలుసుకొనుటయే ముఖ్యప్రయోజనము అని చెప్పబడును. భూతభౌతికచరా

చరములలోను జ్ఞానమైనబ్రహ్మమున్న దని యనుమానములోగనుబడినదేతప్ప ప్రత్యక్షములోగనబడలేదు. ఆబ్రహ్మము యేలక్షణముగలదిగాయున్నదో యేమోయనుబుద్ధినివృత్తిపరిహరించుకొనుటకు వుపమానప్రమాణము విచారించవలెను.

ప్రశ్న. ఉపమానప్రమాణమేది ?

ఉత్త. గవయ మృగము ఒకటియున్నదని వినినవాడు ఆమృగమును తెలుసుకొనవలయునని యిష్టపడి తెలుసుకొన్నవారిని అడుగగా వారలు నేకదేశ దృష్టాంతముగా యీపశువువలెయున్నదని నుడువుటయే ఉపమానప్రమాణము.

ప్రశ్న. ఇందులోస్వరూపాభిప్రాయమేది ?

ఉత్త. బ్రహ్మమును దెలుసుకొనకోరినవాడు బ్రహ్మస్వరూపము ఏలాగున్నదని పెద్దలనువినయముతో నడుగవారలు దానికి వక ఉపమానముచేతను ఏకదేశదృష్టాంతముచేతను తెలుపించవలసినదిగానుండుటచేత ఆబ్రహ్మము సచ్చిదానంద స్వరూపలక్షణముగా నీభూతాకాశమువలె వ్యాపించియున్నదనిచెప్పగా ఆకాశలక్షణమేమనియడుగ ఆకాశము నాలుగుభూతములకు ఆధారముగా తానొకటితో చేరకయుండుటవలన నాలుగుభూతములకు ఆకాశము తప్ప వుండుచోటు లేమిచేత నాలుగుభూతములకు ఆకాశమే ఆధారముగానుండుటవలన ఆయాకాశమునే ఘటాకాశ, మఠాకాశ, జలాకాశ, మహాకాశము అని ఉపాధివశముచేతగని చెప్పబడునప్పుడున్ను ఆయాకాశమునకు ఈనాలుగు భూతములనుగురించి వచ్చిన యుపాధులుకొంచమైనను లేక ఈనాల్గుభూతములనుమ్రింగి యతిక్రమించి అవయవమ్ములేక నిరవయవముగా నుండుననివిని

ఈబ్రహ్మమ్ము ఈలక్షణముతోనుండునని పరోక్షముగా దెలుసుకొ నడమే అభిప్రాయము. ఈలక్షణముకలిగిన బ్రహ్మమైనదివుండు చోట్లుతెలియలేదేయనుబుద్ధి వృత్తిపరిహరించుకొరకు ఆగమ ప్రమాణమువిచారించవలెను.

ప్రశ్న. ఆగమ ప్రమాణమననేమి ?

ఉత్త. స్వర్గలోకములో అమృతమున్నదనియు కాసిలో హరిశ్చంద్రుడు స్మశానములో కావలియుండినమంచకాలు ఇంకయున్నదనియు ఆగమముచెప్పగావిని దానిలో నిశ్చయబుద్ధివచ్చినదే ఆగమ ప్రమాణము.

ప్రశ్న. ఇందులోస్వరూపాభిప్రాయమేది ?

ఉత్త. ఏకమేవాద్వితీయం బ్రహ్మయను శృతివాక్యమున్ను దేహబహిరంతరములయందును, తూర్పుపశ్చిమములయందును, ఆకాశము భూమియందును, నేనులేనిస్థళములేదు. అను శృతివాక్యమున్ను ప్రకాశముతానుగానుండిన బ్రహ్మమేయదియను ఉపనిషత్తు వాక్యము ప్రమాణములుగాచెప్ప శ్రోత్రవిషయముగావిని తనవద్ద సచ్చిదానంద స్వరూపలక్షణమున్నదాయని విచారించునపుడు జన్మాంతరకర్మముచేత నీశరీరము యిప్పుడువచ్చినదనిన్ని, యిపుడు చేయుకర్మములవల్ల యికముందువచ్చుకాలములో, దేవ, మనుష్య, తిర్యగాదిజన్మములువచ్చునని యనుభవముయుండుట వలన సత్తుఅయినది. మరియు త్రికాలములోనుత్పత్తియైన శరీరములు మొదలగునవి నసించుటయు వాటివల్ల సుఖదుఃఖమానాభిమానము హానియు వృద్ధియు లాభాలాభములు జ్ఞానముగానుండి తెలుసుకొనుటవలన చిత్తుఅయినది. మరియు సత్తువేరు, చిత్తువేరుకాని

విభజించిచూచినప్పుడు రెండుగా లేమిచేత నానందమైనది. మరియు బంధము లేకయుండగా దేహేంద్రియాది కరణములకు జ్ఞానముతప్పవుండు-చోటు వేరు లేమిచేత జ్ఞానమేవాటికి ఆధారభూతముగానుండుటవలన యీ దేహేంద్రియాది కరణములకు అజ్ఞానమే ఆధారముగానుండినదిగనుక అజ్ఞానమే కూటస్థుడని, జీవుడని, ఈశ్వరుడని వుపాధివశముచేతభిన్నముగాను ఖండమువలెను పరిచ్ఛిన్నమువలె కనబడినను అజ్ఞానమైన బ్రహ్మమునకు దేహేంద్రియాదులను గురించివచ్చు వుపాధులు లేక దేహేంద్రియాది కరణజీవునిగ్రమింగి అతిక్రమించి అవయవము లేకనిరవయవముగానుండుటవలన ముందు పరోక్షముగా దెలుసుకొనబడిన సచ్చిదానంద స్వరూపమునుదానని అపరోక్షముగా దెలుసుకొన్నదే ఆగమప్రమాణ నిర్ణయము. ముందుచెప్పిన మూడుప్రమాణములచేతను వస్తునిశ్చయముకూడదు. ఈ ప్రకారము యెప్పుడున్ను సచ్చిదానందస్వరూపముగానుండగా ముందు అజ్ఞానదశలో యీలక్షణము దెలియక పోయినదేమి యనవచ్చు బుద్ధివృద్ధిపరిహరించుకొరకు అర్థాపత్తిప్రమాణము విచారించవలెను.

ప్రశ్న. అర్థాపత్తిప్రమాణమేది ?

ఉత్త. దృష్టార్థాపత్తియనిన్ని వినకడియర్థాపత్తియనిన్ని రెండువిధములు యుండులోనిత్య ఉపవాసియని పేరుపెట్టబడ్డ ఒకనిదేహాపీనమును చూచి వీడు ఏకాంతములో భుజించువాడని తెలుసుకొనుటయే దృష్టార్థాపత్తి.

ప్రశ్న. ఇందులో స్వరూపాభిప్రాయమేది ?

ఉత్త. ముందుఅజ్ఞానదశలో సచ్చిదానందమనియెఱిగియు తన్ను దెలియ

పరుచుకొనక మరుగుపడ్డదే అర్థాపత్తిప్రమాణము. అందుకు నకలప్రాణులు అనుభవముగా నేను పూర్వజన్మములో జేయబడిన పుణ్యఫలముచేత నీజన్మములో మంచిజాతికులగోత్ర వర్ణ దేహరూపైశ్వర్యగృహాదులు మొదలైనసంపత్తులుగలిగినవనిన్ని యిపుడుచేయు పుణ్యకర్మములచేత నికముందు దేవమనుష్యులుగా జన్మించుదుననిన్ని ముందుజన్మములోయిచ్చి పెట్టని పాపియైనందున యిప్పుడు దరిద్రుడుగానున్నాననిన్ని యీజన్మములో నెవరికిన్ని దానముచేయుటకు శక్తిలేదని దరిద్రుడుగానుండుటవలన యికముందువచ్చుజన్మములో దరిద్రుడుగాజన్మించుదుననిన్ని యిట్టిసంవత్సరము, యిట్టినెల, యిట్టితిథి, నక్షత్రము, యోగము, కరణము, వారము, లోజన్మించినాననిన్ని, యింతమట్టుకు సౌఖ్యము అనుభవించితిననిన్ని, యికచెడ్డకష్టములు రాబోవుచున్నవనిన్ని, కష్టమునకు బిదప యీశరీరము నిలువదనిన్ని, యిట్లుత్రికాలములో గలిగిన హానివృద్ధి సుఖదుఃఖలాభాలాభ మానాభిమానములు తెలిసికొనియుండుటచేత దానుసచ్చిదానంద లక్షణముగానుండియు తెలియలేదనియనుటయేయజ్ఞానము. అదియే అజ్ఞానమైతే యిది తెలియలేదను వివేకమువచ్చుటకు గారణములేదు. యిటువంటివివేకముతాననినయెడల తెలియవలసిన అజ్ఞానమువచ్చుట కారణములేదుగాన యీఅర్థాపత్తియేశుద్ధమైన తన్ను తెలిపించక యుండుటబట్టి యీమరుపే ప్రధానమైన యజ్ఞానము. నిత్యోపవాసి యనువానియొక్క శరీరము శుష్కించకయుండుటనుబట్టి రహస్యములోభుజించువాడని తెలుసుకొనుటవలె తానుసచ్చిదానంద లక్షణము అనునది కనబడకయుండినను తనయనుభవముచేత [దక్షు]

ముగా విచారించి తెలుసుకొన్న యెడల తానే సచ్చిదానంద స్వరూపమౌను. యిదియే దృష్టార్థాపత్తి ఈలాగు సచ్చిదానంద స్వరూపము నని యనుభవముగా దెలిసియుండియు మునుపవలెనే నామరూపాదులు కనుబడు టెట్లు ఆలక్షణము యుండే కనబడదా యని వచ్చు బుద్ధివృత్తి పరిహరించుకొనుటకు వినకడి యర్థాపత్తి ప్రమాణము విచారించవలెను.

ప్రశ్న. వినకడి యర్థాపత్తి యేది?

ఉత్త. ఒకపురుషుడు ప్రక్క గ్రామము నుండి ఒకనికి చూడవలెనని వచ్చి వాని యింటిద్వారమునందు నిల్చి యీగృహవాసి యున్నాడా యని యాగృహమందుండు వారిని అడుగ అతడు లేడని చెప్పిన యభావశబ్దము విని అతడు మరణము పొందలేదు గాని అన్యస్థానమునకు పోయియుండునని తెలుసుకొన్నదే వినకడి యర్థాపత్తి.

ప్రశ్న. యిందుకు స్వరూపాభిప్రాయమేది?

ఉత్త. నామరూపాత్మకములోను ఆత్మ లేదని తెలుసుకొన్న జ్ఞానము మాత్రము శేషముగా నున్నదని కనుగొన్నదే లేదనిన వినకడి యర్థాపత్తి ప్రయోజనము. జ్ఞానమే రూపముగా నుండు ఆత్మ నైతే తెలుసుకొనబడిన పదార్థమును గురించి జ్ఞానమని పేరు ఉండుటవలన తెలుసుకొనబడిన వస్తువులైన జీవేశ్వరజగత్తు వానికి కారణమైన మాయయును అనాదిగా నుండవలెను. అప్పుడు వాటికి నిత్యత్వ వచ్చునేయను బుద్ధివృత్తి పరిహరించుకొనుటకు అభావప్రమాణము విచారించవలెను.

ప్రశ్న. అభావప్రమాణ మేది?

ఉత్త. ప్రాగభావము. ప్రధ్వంసాభావము. అన్యోన్యాభావము. అత్యంతాభావము అని నాలుగు విధములు.

ప్రశ్న. వీటిలో ప్రాగ్భావమేది?

ఉత్త. కులాలుడు చక్రములోనుండు మృత్తికాపిండమునుచూచి దీనిలో ఘటములేదనుట ప్రాగ్భావము.

ప్రశ్న. దీనికిస్వరూపాభిప్రాయమేది?

ఉత్త. ఘటములేదనిన యభావమునకు అనాదిత్వం అనంతకల్పములుగానుండియు నిత్యత్వంసిద్ధించలేదు. యేలాగనిన? కులాలుడు చక్రమునుచుట్టి మృత్తికాపిండములో చెయిపెట్టినప్పుడు ముందు లేనిఘటము యుత్పత్తియైనది. గనుక ముందులేదనిన అభావమునకు అనాదిత్వముయుండియు అనిత్యత్వంసిద్ధించినది. దానివలెమాయయు దానికార్యమైన జీవేశ్వరజగత్తున్ను అనాదిత్వమని కొన్ని శాస్త్రములలో జెప్పబడియుండినను విచారజ్ఞానమైన వృత్తిజ్ఞానముచేత దహింపబడి అనిత్యమౌననుటయే ప్రాగ్భావప్రయోజనముఅయినది. వృత్తిలో ప్రతిఫలించువృత్తిజ్ఞానముచేత దహింపబడ్డ మాయయు దానికార్యమైన జీవేశ్వరజగత్తు వృత్తిజ్ఞానము లేనియెడల ముందువలె ప్రత్యక్షముగా గనబడునేయను బుద్ధివృత్తిపరిహరించుకొనుటకు ప్రధ్వంసాభావమును విచారించవలెను.

ప్రశ్న. ప్రధ్వంసాభావముయేది?

ఉత్త. ఒకదరిద్రుడైన భిక్షుకుడు ఒకఘటమే ఆసక్తిగాగొని పాపవశముచేత ఇల్లిల్లు భిక్షమెత్తి భుజించుకాలమందు ఆయిండ్లలోనుండు బాలుర అజ్ఞానశ్రేష్ఠోత్సాహముచేత రాళ్లురువ్వ, ఆభిక్షుకుడుఘటవాంఛచేత నారాళ్ల దెబ్బలంతయు తనశరీరమును ఆపుచేసుకొని సహించజాలక వానికే విరక్తిగలిగి ఆఘటమును వకబండమీదవేయ నాఘటముపగిలిపెంకులై చెదరిపోయెను. పిదపఘటవాంఛ

చేత పాడుపొర్లి పొర్లి యేడ్చినను పగిలిన ఘటము రాచాలదనేదే ప్రధ్వంసాభావము.

ప్రశ్న. దీనికి స్వరూపాభిప్రాయమేది ?

ఉత్త. ముందువిచారజ్ఞానముచేత దహింపబడ్డమాయయు దానికార్యమైన జీవేశ్వరజగత్తున్ను పిదప కల్పకాలములోనుకలుగనేరదని తెలుసుకొనుటయే అభిప్రాయము. ఘటముపగిలియు దానికార్యముమరుగుపడి కారణముకాకుండాఘటము పెంకనికార్యోపాధి కనబడునటువలె వృత్తిజ్ఞానముచేత నసించినమాయయు దానికార్యమైన జీవేశ్వరజగత్తున్ను కారణమైనబ్రహ్మమాత్రముగాగనబడక మాయాకార్యమైన జీవేశ్వరజగత్తని వివేకములోగనబడియుండుటను తెలుసుకొనబడి యుండుటచేత నామాయయు వస్తుద్వయముగానుండునుగనుక బ్రహ్మములో మాయయున్నది. మాయలోబ్రహ్మమున్నదనుబుద్ధివృత్తి పరిహరించుకొనుటకు అన్యోన్యభావము విచారించవలెను.

ప్రశ్న. అన్యోన్యభావమేది ?

ఉత్త. పటములోఘటము, ఘటములోపటము, కాలత్రయములో లేదని తెలుసుకొనుటయే అన్యోన్యభావము.

ప్రశ్న. దీనికి స్వరూపాభిప్రాయమేది ?

ఉత్త. అద్వైతము, అవినాశము, ఉపమానరహితము, అవాఙ్మానసగోచరము, మానాతీతము, అస్తిభాతిప్రియలక్షణము అయిన ఈగుణములుకలిగినదియే బ్రహ్మస్వరూపము. ద్వైతము, దృశ్యము, మనోవాక్కు, గోచరము, అనిర్వచనము అయినయీగుణములు కలదియేమాయాస్వరూపము. ఆమాయా స్వరూపములోబ్రహ్మ

స్వరూపము లేదు. బ్రహ్మ స్వరూపములో మాయా స్వరూపము లేదని తెలుసుకొను దృఢము వచ్చినదే యభిప్రాయము. ఇది నామరూపమని మాయయని మనస్సులో గనబడుచున్నది. ఆమాయ లేనియెడల మనస్సునందు అగపడదు. గనుక మాయయున్నదనురాబసుబుద్ధివృత్తి పరిహరించుకొరకు అత్యంతభావము విచారించవలెను.

ప్రశ్న. అత్యంతభావమేది ?

ఉత్త. ఒకపురుషుడు దనస్వప్నములో దానుచచ్చుటయు తన్ను దహనము చేయుటయు మరునటిదినము అస్తులు యెత్తి కుంభములో వేసి గంగలో విడుచుటయు కని మేల్కొని జాగ్రతలో మనస్సులో దలచి వాక్కులో జెప్పవచ్చియు నిశ్చయముగాక మిథ్యయని తెలుసుకొనుటయే అత్యంతభావము.

ప్రశ్న. దీనికి స్వరూపాభిప్రాయమేది ?

ఉత్త. మాయయనియు, జీవేశ్వరులనియు, నామరూపములుగా జెప్పినను తలచినను వట్టిమిథ్యయేలాగనిన ఆకాశములో దామరవికసించినదని మనస్సులో గనెనేని అదియేలాగు లేదో దానివలె మాయయని మనస్సులో వచ్చెనేని కాలత్రయములోను లేదని ధృఢము వచ్చినదే యభిప్రాయము. మాయయనునది కాలత్రయములో లేక యుండియు సకలదేహములను నానావిధములుగాను ప్రసిద్ధముగానుండుటవలె తోచుటకు కారణమేదను రాబసుబుద్ధివృత్తిపరిహరించుకొరకు ఐతీకప్రమాణము విచారించవలెను.

ప్రశ్న. ఐతీకప్రమాణమేది ?

ఉత్త. ఒకడు ఒకవటవృక్షముపైనెక్కి పత్రములు కాష్టములు కావలసి

నంతమట్టుకు యేర్పరుచుకొని క్రిందికి దిగుసమయములో వేరొక డువచ్చి యెవరురా పైత్యకాడ! యీచెట్టులో మహాయక్షుడను పిశాచియున్నదే దీనివద్ద ఒకడున్ను చేరడములేదే, నీవుదీనిపైకా లుపెట్టి యెక్కనచ్చునాయను శబ్దమును విన్నతోడనే మనస్సు లోభయము శరీరకంపముకలిగి విరిచినకట్టలను యేర్పరచిన ఆసు లనుపారవేసి చెట్టునుండి దిగకాళ్లుతట్టుపడిక్రిందపడి మూర్ఛఅయి నదే ఐతిహ్యప్రమాణము.

ప్రశ్న. దీనికి స్వరూపాభిప్రాయమేది ?

ఉత్త. మాయయుమాయాకార్యములు కాలత్రయములోలేవి వట్టిమిథ్య యైనను ప్రత్యక్షముగాచూడనియక్ష విషయము అన్యులు చెప్పిన మాటవిన్నతోడనే వున్నదని సత్యబుద్ధివచ్చునటువలె ఆమాయా కార్యమైన జీవేశ్వరజగత్తులు ప్రసిద్ధముగానుండుటవలె అసంధాన మైన భ్రాంతిమూలభ్రమచేత నగబడునని కనుగొనుటయే యభి ప్రాయము మాయయనునది లేనియడల మాయ కార్యమైన నామరూపజగత్తనియు శబ్దస్పర్శరూపరసగంధకరణమనియు అనే కవిపరీతము అగపడుటకుకారణమేమనురా బుద్ధివృత్తిపరిహరించు కొరకు సంభవప్రమాణము విచారించవలెను.

ప్రశ్న. సంభవ ప్రమాణమనునదియేది ?

ఉత్త. వేయియనులెఖలోఒకటి, రెండు, ఐదు, పది, నూరు, యనులెఖలు వున్నవని తెలుసుకొనుటయే సంభవప్రమాణము.

ప్రశ్న. దీనికి స్వరూపాభిప్రాయమేది ?

ఉత్త. శబ్దమని తెలుసుకొన్నప్పుడు అజ్ఞానమేశబ్దరూపముగానుండునేతప్ప స్పర్శరూపరసగంధకరణదేహములులేవు. స్పర్శమని తెలుసుకొన్న

పడును అజ్ఞానమే స్పర్శరూపముగానుండు నేతప్ప శబ్దరూపరసగంధ కరణదేహములు లేవు. రూపమని తెలుసుకొన్నప్పుడు అజ్ఞానమే రూపముగానుండు నేతప్ప శబ్దస్పర్శరూపగంధకరణదేహములు లేవు. రసమని తెలుసుకొన్నపుడు అజ్ఞానమే రసరూపముగా నుండు నేత ప్ప శ బ్ద స్ప ర్శ రూ ప గ ం ధ క ర ణ దే హ ము లు లే వు. గనుక యింద్రియసహితమై శబ్దస్పర్శరూపరసగంధములుగా కనబడినదంతయు అజ్ఞానమైన బ్రహ్మమే అది, యిదిగా కనబడినది. గనుక జ్ఞానమైన బ్రహ్మములోననేకములువలె జ్ఞానమైనతన కేయగపడును. ఇదిగాక సర్వశక్తిగలవాడౌటచేత ననేకములుండవచ్చును. అట్లుండుటచేత సర్వాధారభూతమైన నిరుపాధిక బ్రహ్మమే యున్నదని తెలుసుకొనుటయే యభిప్రాయము. ఇదియే అపూర్వత.

ప్రశ్న. ఫలమనునది యేది?

ఉత్త. ఈజగద్వస్తువులో నొకవస్తువును తెలుసుకొన్నమాత్రమే సకలము ఈప్రకారమే యుండునని తెలుసుకొనుటవలె ఆత్మజ్ఞానము తెలుసుకొన్నమాత్రమే సకల బ్రహాండ పిండములోను తానుగాబ్రకాసించు బ్రహ్మమేతామని తామేఆత్మస్వరూపముగా బ్రకాసించుటనియు ఈదేహేంద్రియాది సకలజగత్తు ప్రారబ్ధముండువరకు మిధ్యముగా నగపడుచున్నదనియు ప్రారబ్ధ నాశములో సర్వాత్మకముగా గనుబడక అద్వైతాత్మస్వరూప మాత్రముగా బ్రగాసించునని ప్రతిపాధించ బడుటయేఫలము.

ప్రశ్న. అర్థవాదమేమి?

ఉత్త. ఏవస్తువును విన్నమాత్రములో వినబడనివస్తువు వినబడుటయు, ఏ వస్తువుమననము చేసినమాత్రములో మననము చేయబడనివస్తువు

మననము చేయబడుటయు, ఏవస్తువును తెలుసుకొన్న మాత్రములో తెలుసుకొనబడనివస్తువు తెలుసుకొనబడుటయు అదియేపంచకృత్యములకు ఆధారభూతమైన కర్తృత్వముగా ప్రకాశించునని ప్రతిపాదించుటయే అర్థవాదము.

ప్రశ్న. ఉపపత్తియేది?

ఉత్త. ఘటమునకుమన్ను తంతువునకు పటమున్ను ఆయుధమునకు యినుమున్ను కారణమగునటువలె నగపడునామరూప జగములకు బ్రహ్మమే కారణమని జగమునకున్ను బ్రహ్మమునకున్ను, అభిన్నత్వ ప్రతిపాదించుటయే ఉపపత్తి. ఈఆర్ప్రమాణషడ్లింగ తాత్పర్యములను సద్గురువలన శాస్త్రములను వినబడుటయేశ్రవణము.

ప్రశ్న. మననమనునదియేది?

ఉత్త. వేదాంతశాస్త్రములచేత శ్రవణముచేసి నద్వైతమైన ప్రత్యగాత్మస్వరూపమును అనుకూలమైన బుద్ధివృత్తిచేత యూహించినిశ్చయించుటయేమననము.

ప్రశ్న. నిధిధ్యాసము యేది?

ఉత్త. విజాతీయమైన దేహేంద్రియాదులును స్వజాతీయమైన యఖండాకారవృత్తితోజేర్చి కొండశిఖరమునందు విడిచిన తైలధారలవలె నెడతెగక అఖండాకారవృత్తి చేతసదాధ్యానించినిల్చుటయే నిధిధ్యాసము. ఈలాగుషడ్లింగ తాత్పర్యముతో వినబడిన శ్రవణములో యెవనికియెంతవరకు అజ్ఞానబుద్ధితొలగలేదో అంతవఱకున్ను శ్రవణముచేయవలయును. ఇట్లు శ్రవణముచేసి నిశ్చయము చేసిన వస్తువుతో నెంతవరకు సంశయబుద్ధి తొలగలేదో అంతపరియంతము యుక్తితర్కానుమానసహాయములచేత మననము చేయవ

లయును. ఈప్రకారము మననముచేసి దృఢమైన వివేకములో నెం
తవరకునేను నాదియని విపరీతబుద్ధి తొలగలేదో అంతవరకు మం
త్రయోగము మొదలగు అయిదువిధములయిన యోగాభ్యాస స
హాయములచేత నిధిధ్యాసముచేయవలెను.

ప్రశ్న. అది యేది?

ఉత్త. అపరోక్షసాక్షాత్కారశ్రవణములో గుతర్కములతో జేరి దృశ్య
మైనది. ఎంతకాలమూ నాశము పొందలేదో అంతకాలము అజ్ఞా
నముపోచాలదుగనుక మోక్షాపేక్షగలవాడు ధ్యానసమాధులన
వశ్యముచేయవలయును.

ప్రశ్న. అధ్యానసమాధులు యెన్నివిధములు?

ఉత్త. సవికల్పసమాధి, నిర్వికల్పసమాధియని రెండువిధములు.

ప్రశ్న. సవికల్పసమాధి యేది?

ఉత్త. జ్ఞాతృ, జ్ఞాన, జ్ఞేయమన్నిత్రిపుటివున్నవి; వాటిలో దేహమే తాను
అనునది అశుద్ధజ్ఞాతృ తెలివియే; తాననునదిశుద్ధజ్ఞాతృ. ఈజ్ఞాతృవే
జ్ఞానములోజేరి జ్ఞానేంద్రియములగుండా యిచ్ఛఅయిచ్ఛయని తె
లుసుకొనడము అశుద్ధజ్ఞానము; యింద్రియములద్వారా తెలుసు
కొను తెలివియైన అశుద్ధజ్ఞానమును, అబద్ధ తెలివియని తెలుసుకొన
డమేనిశ్చయమైన జ్ఞానతుర్యమేశుద్ధజ్ఞానము. భూతములయినిది
చేరి భౌతికములై యెదురుగా శబ్దాదివిషయములుగా గనబడుట
అశుద్ధజ్ఞేయము. ఈశబ్దాది విషయములన్నియు స్వరూపమాత్ర
ముగా జూచుటయే శుద్ధజ్ఞేయముగనుక ఈయశుద్ధత్రిపుటిలనుల
యముచేసి శుద్ధత్రిపుటిలకులయము రాకుండునట్లు జ్ఞేయముగా
నుండు కేవలపరబ్రహ్మవస్తువుయందు మనస్సునునిలిపితాను బ్ర
హ్మాకారముగానుండుటయే సవికల్పసమాధి.

ప్రశ్న. అది యేలాగు ?

ఉత్త. మట్టిచేత చేయబడిన భాండము మన్నుగానుండియు చూచువారికండ్లకు భాండమని యేలాగు అగుపడుచున్నదో అటువలె జ్ఞాతృజ్ఞానజ్ఞేయములయిన శుద్ధత్రిపుటియైన మనస్సును సత్తైన చిన్మాత్రబ్రహ్మమునందు చిన్మాత్రముగా ప్రకాశించుటవలన సవికల్పసమాధియని పెద్దలు చెప్పుచుందురు.

ప్రశ్న. నిర్వికల్పసమాధి యేది ?

ఉత్త. జ్ఞాతృ, జ్ఞాన, జ్ఞేయములైన శుద్ధత్రిపుటిలను మనోవాసనలువదలి జ్ఞేయమాత్రమయిన పరబ్రహ్మస్వరూపము తానైనదే నిర్వికల్పసమాధి ?

ప్రశ్న. అది యేలాగు ?

ఉత్త. నీరులో కరిగినవుప్పు వుప్పని వేరుగాక నీళ్లవలెయుండునట్లు బ్రహ్మాకారమైన మనస్సు బ్రహ్మమాత్రముగానిల్చి త్రిపుటిమొదలైనసంకల్పవికల్పములులేక సత్తామాత్రమైన బ్రహ్మస్వరూపముగా ప్రకాశించుటవలన నిర్వికల్పసమాధియని పెద్దలు చెప్పుదురు. ఈ రెండువిధములయిన సమాధులలో మనోభేదముండుటవలన సమాధినుషుప్తిలో యీ రెంటిలో మనోనాశము సమముగా లేనందున సుషుప్తిలో అజ్ఞానముగనపడుటవలనను సమాధిలో నజ్ఞానము అగపడకుండుటవలనను అజ్ఞానము, అజ్ఞానకార్యమైన సందేహావిపరీతము తొలగి బ్రహ్మజ్ఞానమునకు ఒక విఘ్నములేక సదా స్వరూపానందముకలుగు కొఱకు మోక్షదాసీ అయినవాడు. బహిరంతరములనెడు భేదముచేత నారువిధములుగానుండబడు షడ్విధసమాధులను అవశ్యము అభ్యాసముచేయవలయును.

ప్రశ్న. షడ్విధసమాధు లేవి?

ఉత్త. అంతర్ద్వశ్యానువిత్తం, అంతసప్తానువిత్తం, అంతర్నిర్వికల్పము, బాహ్యదృశ్యానువిత్తం, బాహ్యసప్తానువిత్తం, బాహ్యనిర్వికల్పము అని యారువిధములు.

ప్రశ్న. అంతదృశ్యానువిత్తమేది?

ఉత్త. తెలివికానేదృశ్యములైన కామక్రోధాదివృత్తులలోగూడి వాటికి సాక్షిగానుండి స్వరూపసంధానము చేయుటయే అంతర్దృశ్యానువిత్తము. మఱియు నేను నాకు ఇది యనెడు ఈకామక్రోధాదివృత్తులను ఏతెలివిలో దెలుసుకొనబడుచున్నదో అద్రుగ్రూపిమైన తెలివికి అహంకారము మొదలయిన కామాదులే దృశ్యములు. ఈకామాదులవృత్తులను అధికారిగాజూచు సాక్షియైన తన్ను చూచునట్టివాడు నిష్క్రియుడుగానేయుండును. ఈకామాది వృత్తులకంతయు నేనుసాక్షి నావల్ల ఈవృత్తులు అగుపడుచున్నవని తన్ను సాక్షిగాజూచినవాడే సాక్షిగానుండుగనుక దృశ్యముగానుండుదేహాదిజగత్తును ఆత్మగానుండుతనవద్దలయము చేయవలయును.

ప్రశ్న. లయముచేయుట యెటువలెను?

ఉత్త. నేనుదేహము, ప్రాణాదివాయువులు అహంకారము, మనస్సు, బుద్ధి, చిత్తము, జ్ఞానేంద్రియములు, కర్మేంద్రియములు యివి అంతయుకాను. వీట్లకంతయు సాక్షిగాను నిత్యముగానుయుండు ప్రత్యగాత్మస్వరూపమే నేను. నేను స్థూలము, సూక్ష్మము, పెరిగినవాడను, వృద్ధుడను, మూగివాడను, కుంటివాడను, ముక్కుపోయినవాడను, వచ్చినవాడను, పోయినవాడను, చంపినవాడను, చంపబడనివాడను, కర్తయును, భోక్తయును, చెప్పువాడను, చెప్పబడువాడను

సుఖియును, దుఃఖియును, యోగియును, నియోగియును, రోగియును, విరాగియును, కామియును, క్రోధుడను, లోభియును, బద్ధుడను, ముక్తుడనుకాదు. వీట్లకంతయుసాక్షిగాను, నిత్యముగానుండు ప్రత్యగాత్మస్వరూపమే నేను. నేనుఅంతఃప్రజ్ఞయును, బహిఃప్రజ్ఞయునుకాదు. తెలుసుకొనబడువాడను, తెలుసుకొనబడనివాడనుకాదు. ఈదేహేంద్రియాదులయొక్క చెరికెసంబంధములేదు. పుణ్యపాపములునాకులేవు. ఆకలిదప్పియు మొదలైనషడ్రసములకు దూరముగా సదావిముక్తమైన కేవలచిద్రూపమే నేననితనస్వరూపమును తానే తెలుసుకొని అగబడు దృశ్యములంతయుతనలోలయముచేస్తూయుండవలెను. భ్రాంతివల్ల అగపడువిపరీత భావములను వివేకివదలియుండును

ప్రశ్న. అది యేలాగు?

ఉత్త. జగద్విపరీతభావమువదలి స్వయంప్రకాశమైన ఆత్మస్వరూపమైనదే ముక్తియని శృతిస్మృతి చెప్పుటవలన సదామనస్సును నిలుపువానికి ఈసమాధిసిద్ధించును. లేనియడల సిద్ధించదుగనుక సదామనస్సునునిలుపవలయును. యిదియుతప్ప వక వేషముతోడను భాషతోడను ఈ అఖండసచ్చిదానందానుభవము సిద్ధించదు. ఇద్ధి సిద్ధించుకొరకు అస్తిభాతిప్రియమైన తనయందు అహంకారాదులను వానివికారములను లయముచేయవలయును. ఎవడు ఆత్మతత్వమును అపేక్షించి ప్రకృతినినాశముచేయుచున్నాడో వాడేముక్తుడు. యిదియునుగాక, కోటిసత్కర్మములు చేసినను ముక్తుడుకాచాలడని యజుర్వేదములోను శ్వేతాశ్వతరోప నిషత్తులో జెప్పబడియున్నది; మరియు స్వయంప్రకాశమైనయాత్మను తెలుసుకొన్న

వాడు సకలజ్ఞానభావనలు మఱచి జననమరణసంసారమైన క్లేశము లనుంచివిముక్తుడగునని సకల వేదాంతశాస్త్రములును చెప్పుట వలన సకలక్లేశములనువిడిచితొలగుటయే జన్మముతొలగును. అట్టి స్థితియే జన్మరహితమైనముక్తి.

ప్రశ్న. సకలక్లేశములను దొలగించువిధమెట్లు?

ఉత్త. ఆత్మనిష్టచేత దొలగించవలయునుగనుక మోక్షాపేక్షగలవాడు సదాకాలమునిష్ఠచేయవలయును. జన్మవాసనతప్ప పురుషునికివేరే విరోధులులేరుగనుక సకలవాసనలను సమాధినిష్ఠమైన జ్ఞానాగ్ని చేతదహించినట్లైతే మళ్లిజన్మమునకు హేతువుకాదు.

ప్రశ్న. అదియేలాగు?

ఉత్త. అగ్నివలన వేపబడిన విత్తులుమొలచుటకు హేతువుకానటుల జ్ఞానాగ్నిచేత దహింపబడ్డ వాసనారూపమైన క్లేశములుమరుజన్మమునకు హేతువుకానేరదు. గనుక ముముక్షులు ఆశేషవాసనాక్షయము విపరీతభావనివృత్తియుకలుగుటకొరకు ప్రయత్నముచేసి యైనను సజ్జ్ఞానసమాధులనభ్యసించవలయును. ఇటువంటి జ్ఞాననిష్ఠగలవానికి కర్మములవశ్యములేదు. కర్మమునకు జ్ఞాననిష్ఠకు యేకమైనకూటమిసిద్ధింపదు.

ప్రశ్న. అది యేలాగు?

ఉత్త. దేహాత్మ బుద్ధితోగూడిన కర్తృత్వభావనయిచ్చునదికర్మము. ఆకర్తృత్వభావనను చెడుపునది జ్ఞానముగనుక ఒకటికొకటివిరోధమైన జ్ఞానకర్మలకు యెట్లుఐక్యమునుబొందును. తేజస్సుకు తిమిరమునకు యెట్లుసంబంధములేదో పశ్చిమముఖముగా జూచువానికిన్ని యెట్లు ఒకరినొకరు చూచుకొనుటకు సంబంధములేదో

ఇలాగే అంతర్ముఖ దృష్టిగలిగిన జ్ఞాననిష్ఠాపరునకు బాహ్యకర్మము లకున్ను సంబంధము లేదు. గనుక నిష్ఠాపరుడుగా నుండువానికి కర్మతంత్రభేదములలో నవకాశము లేదు.

ప్రశ్న. మఱియు దేనివలన నుండును ?

ఉత్త. త్రికరణములచేత మనోవాక్కాయము సాధించబడు కర్మములంతయు అసత్తగుటవలన వట్టిమిథ్యయేయని సకల దృశ్యములను వదలి దృక్కైన చిత్స్వరూపములో నిల్చియుండుటవలన ఆస్థితియే సంధ్యావందనము, అనుష్ఠానము, వ్రతము, రమించడము, గనుక కేవల సత్యమైన పరమార్థమును బొందియుండు సత్పురుషులకు సకలము జ్ఞాననిష్ఠ తప్ప వేరు లేదు. సకలమును త్యజించి జ్ఞాననిష్ఠాపరులుగా నుండు సన్యాసులకు వేరే క్రియా సాధనములు వకటిన్ని లేవు. గనుక క్రియాంతరంగములైన పనులనంతయు వదలి నిష్ఠాపరుడుగా నేయుండవలెను. జ్ఞానమేడ నెక్కవలెనని యపేక్షించియుండు ముముక్షువు ఆత్మనిష్ఠయైన కర్మము చేసికొని చంచలరహితుడుగా సదా ఆత్మపరాయణుడుగా ఆత్మస్వరూపములో నిల్చియుండవలెను. జ్ఞానమేడ నెక్కుటకు అపేక్షగల అభ్యాసికి జ్ఞాననిష్ఠా సాధనములే కర్మములు. యోగమేడలో నెక్కు ముముక్షువుకు యోగము తప్ప వేరు క్రియాంతరంగములు తమాత్రము లేవు. ఒకడు యోగిగా నుండి వేరు క్రియాంతరంగములను తలచినేని చెట్టుపై నెక్కి తప్పి క్రిందపడు వానివలె అధోగతిలో పడిపోవును. జ్ఞానమేడ నెక్కియుండు కృతకృత్యుడైన వివేకికి బాహ్యమందు చేయు కార్యములు యేమియు లేవు. ఇదియే అంతర్దృశ్యానువిద్ధ సవికల్పసమాధి.

ప్రశ్న. అంతశ్శబ్దానువిద్ధము యేది ?

ఉత్త. కేవలచిన్మాత్రముగా చెప్పించబడ్డ శబ్దములతో గూడి తాను అసంగుడు, స్వయంప్రకాశుడు, అద్వైతుడు అనుశబ్దములుకలిగి ఆశబ్దములు తానవిభాసించినభావనయేదియో అదియే అంతర్ శబ్దానువిద్ధము.

ప్రశ్న. ఇందుకు అనుభవము ఎటువలె?

ఉత్త. నేనుశుద్ధుడను, శాంతుడను, అనంతుడను, ముందు వెనక తుదలు లేనివాడను, బహిరంతరములయందునిండినపరిపూర్ణుడను, ఆనందుడుగానుండువాడను, జననమరణములులేనివాడను, నిత్యానందమైన అద్వైతుడనని ప్రత్యేకాభిన్నమనియు, అఖండమనియు, సచ్చిదానందలక్షణమనియు, శుద్ధమనియు స్మృతులలో చెప్పబడు పరంజ్యోతియైన బ్రహ్మమెయేదియో అదియే నేననియనెడి సత్తామాత్రముగానుండు వృత్తితోగూడి సత్తాసామాన్యమైన శబ్దమును పొంది చంచలములేక, సమాదిదృశ్యములను స్వరూపములో లయముచేసి శుద్ధోహం మొదలయిన శబ్దములతోడ దృక్ప్రధానమైన భావనగా సాధించవలెను. ఇదియే అంతశ్శబ్దానువిద్ధసవికల్పసమాధి.

ప్రశ్న. అంతర్నిర్వికల్పమనునదియేది?

ఉత్త. దృశ్యానువిద్ధము, శబ్దానువిద్ధము, ఈరెంటినువదలి మనోవ్యాపారములనుబొత్తిగావిడిచి పెట్టుటయే అంతర్నిర్వికల్పము. ఎవడొకడుముందు చెప్పిన సవికల్పసమాధిని భక్తితో నెడతెగక బహుకాలము అభ్యాసముచేయుచున్నాడో, వానికివాసనాక్షయము చిత్త, లయము, భంగములేనినిరతిశయానందము సిద్ధించును. ఈ లక్షణముగలయోగియైనవాడు బహిరంతరములు చూడక [illegible]

దామృత సముద్రములో మునిగినవాడై తానుతప్పఅన్యములేదని వుండునుగనుక నిర్వికల్పమైనపరబ్రహ్మస్వరూప నిష్ఠగలవారలేజీవన్ముక్తులు. వారలే జీవస్వభావముగలిగియుండియు కలగనినవారలని తెలుసుకొనవలెను. ఒకడు ఈమూడువిధములైన సమాధులను అంతర్ముఖమందు అభ్యసించినటువలె బహిర్ముఖములో ద్వివిధనివర్తికలుగుటకుగాను బాహ్యదృశ్యానువిద్ధము, సత్తానువిద్ధము, నిర్వికల్పమను మూడువిధ సమాధులను అభ్యసించవలెను.

ప్రశ్న. బాహ్యదృశ్యానువిద్ధమేది ?

ఉత్త. అధిష్ఠానముగా సచ్చిదానందమైన పరబ్రహ్మవస్తువులో కల్పితమైన నామరూపాదిజగత్తు ప్రకాశించుచున్నది. ఏలాగనిన ? శీతలము, తెలుపు, మృదుత్వము, నురుగులు, తుంపురులు, అనుపేరువకట్టిగా జేరిన జలమును అలలనునటువలె సచ్చిదానంద నామరూపములు అయిదు వకటిగాకూడిన స్వరూపమును ప్రపంచమని జెప్పబడుచున్నది. ఆరోపితములైన నామరూపములు రెండును త్యజించి యధిష్ఠానమైన సచ్చిదానంద స్వరూపమాత్రముగా జూచుటయే బాహ్యదృశ్యానువిద్ధము. మఱియు సచ్చిదానంద బ్రహ్మముతప్ప నామరూపములులేదనియు నామరూపములను వేరుపరచి యధిష్ఠానస్వరూమునందు ఆరోపితములను లయముచేసి అద్వైతవస్తువేతానని సదాభజనచేయవలయును.

ప్రశ్న. ఇందుకు అనుభవమువెట్లు ?

ఉత్త. ఈపంచభూతములు పంచభూతకార్యములునేనుకాదు వీటికంతయు అధిష్ఠానముగాను, విశుద్ధముగాను, సత్తామాత్రముగానుండు బ్ర

హ్మము యేదియో అదియే నేను. అగపడు పదార్థములు, గుణము లు, క్రియలు, జాతియు, శబ్దాదిపంచవిషయములు, ఇంద్రియము లు, ప్రాణము, మనస్సు, బుద్ధియు, అహంకారాదులు నేను కాదు, వీటికంతయు యధిష్ఠానముగాను, ఏకముగాను, విశుద్ధముగాను, సత్తుగాను, పరమాత్మగానుండు బ్రహ్మమే నేను; దృశ్యమైన నామ రూపములంతయు మిథ్య. ఇందుకు అధిష్ఠానమైన బ్రహ్మమే సదా స త్యమని భావించి నడచునపుడు, ఉండునపుడు, సదా ధ్యానించుచుం డవలెను. ఇదియే బాహ్యదృశ్యాను విద్ధసవికల్పసమాధి.

ప్రశ్న. బాహ్యసత్తానువిద్ధమనునది యేది?

ఉత్త. అధిష్ఠాన సచ్చిదానందములో కల్పితమైన నామరూపములను ల యముచేసి నిర్మలముగాను అద్వైతముగాను బ్రహ్మానందముగాసుం డు బ్రహ్మమే నేనని భావనపొంది నిల్చుటయే బాహ్యసత్తాను విద్ధము.

ప్రశ్న. ఇందుకు అనుభవము యేలాగు?

ఉత్త. నిర్వికారముగాను, నిరాకారముగాను, నిరంజనముగాను, అనామయ ముగాను, ఆద్యంతరహితముగాను, సత్యముగాను, శుద్ధముగాను, బుద్ధముగాను, శుద్ధచిత్తముగాను, పరముగాను, ప్రత్యేకాత్మగా ను, అఖండముగాను, స్వప్రకాశముగాను, చిదాకాశముగాను, అ త్యంతసూక్ష్మముగాను, నిర్వికల్పముగాను, కేవలముగాను, పర మాత్మగానుండు బ్రహ్మమే నేను. ఇందుకు సందేహము లేదని ని ర్వికారాది మొదలగు శబ్దములతో జేరి కేవలమైన వస్తులక్ష్యములో మనస్సు నిల్పి ధ్యానము చేయవలయును. ఇదియే బాహ్యసత్తాను విద్ధసవికల్పసమాధి.

ప్రశ్న. బాహ్యనిర్వికల్ప సమాధి యేది?

ఉత్త. బ్రహ్మానందపరవశము చేత స్వరూపముతో నేకముగా జేసి బాహ్యమందు సకలక్రియలువదలి నిశ్చలముగానుండుటయే బాహ్య నిర్వికల్పము. ఇటువంటియోగి లేచునప్పుడును, ఉండునప్పుడును, మఱియెల్ల యింద్రియనిగ్రహుడై సావధానముగా ఈసమాధులు ఆరును చేయవలయును.

ప్రశ్న. ఎంతకాలము చేయవలయును?

ఉత్త. ఎంతకాలము విపరీతభావన తొలగలేదో అంతకాలము చేయవలయును. మరియు మోక్షదాహిఅయినవాడు అంతర్బాహ్యమైన షడ్విధసమాధులను ఏకాలమునును మఱచియుండకూడదు. మఱి యేలననిన సూర్యుడు లేనిచోట తిమిరముకప్పునటువలె స్వరూపమైన తత్ప్రకాశమును మాయయనుతిమిరము కప్పుకొనునుగనుక భంగములేని స్వరూపానుభవ ప్రకాశమైనది యెంతకాలము సిద్ధించలేదో అంతకాలము ఈఆరువిధసమాధులందు నిరంతరము కాలము గడుపవలయును. పెద్దలైనవారు స్వానుభవమునువిడిచి క్షణమైన తొలగియుండుటలేదు. స్వానుభవమునుమఱచియుండుటయే మృత్యువు. ఇదితప్ప వేరేమృత్యువులేదు. అని శ్రుతిస్మృతులలో చెప్పుచున్నవిగనుక ఈఆరువిధ సమాధులను ఎవరు అభ్యసించునో వానిమనస్సులో నొకవికల్పముతోచదు. ఈయభ్యాసము చేతసర్వాత్మ భావముసిద్ధించును. యిదియే కైవల్యము. సర్వాత్మభావము పొందినదే బ్రహ్మ విద్యాఫలమని పెద్దలు చెప్పుదురు. జీవన్ముక్తునికి సకలముతానుగానుండు ఆనందానుభవమే ప్రయోజనము; నేను, వారు, యిదిఅను మొదలైనవి అనిత్యమును గ్రహించుచు

యేహృదయ గ్రంథియైనదిసమాధిలో వాసనతోనసించి పోయినట్లయితే బ్రహ్మమేతానుగానుండు స్వానుభవము భంగములేక ప్రకాసించును. అదియేమోక్షమునకు నేదైనమార్గ మనిపెద్దలుచెప్పుదురు. ఇదిశుద్ధాంతఃకరణములుగానుండువారికి సదాకాలము అగపడును. ఇతరులకుఅగపడదు. గనుకమరుపులేక సదాకాలము ఆరువిధసమాధులను చక్కగానభ్యసించి హృదయగ్రంధిని జ్ఞానాగ్నిచేతదహించి నిరంతరముబ్రహ్మానందామృతసముద్రములోముణిగితేలుకొనుచు సంతోషకరముగా వృత్తిసంచలములేక తధాకారముగానుండుటయే నిర్వికల్పసమాధి. ఈనిర్వికల్పసమాధిలోనుండునతడే గుణత్రయములనుదాటినవాడు. ఇదిలేనివాడుయోగిగానుండినను గుణత్రయవశుడుగాసంసారములోచుట్టితిరుగువాడు.

ప్రశ్న. గుణత్రయములను దాటుటయెట్లు?

ఉత్త. నేత్రము, కంఠము, హృదయమైన జాగ్రస్వప్నసుషుప్తియైనఅవస్థాత్రయవిలక్షణుడుగానుండుటయిట్లు గుణాతీతమయినసుఖసమాధియైనదిజీవన్ముక్తునికేసిద్ధించును, మరియెవరికిన్ని సిద్ధింపదు. అసత్తయినవిషయములనుఅనుసంధానముచేయువాడుబంధుడనియు, సత్తుగానుండువస్తుస్వరూపానుసంధానముచేయువాడు ముక్తుడనియు, శ్రుతులుచెప్పుచున్నవి. గనుక మోక్షాపేక్షగలవాడు ప్రయాసపడియైన సదాప్రయత్నముచేసినిర్వికల్పసమాధి పొందవలయును. దీనిని పొందినవాడే భవబంధమనుసుడిలోనుంచి విడుపబడినవాడు.

ప్రశ్న. భవబంధమేది?

ఉత్త. అవిద్య, అహం, కర్మము అయిన ఈమూడును జీవులకు భవబంధమనిచెప్పబడును. ఇదినిర్వికల్పసమాధివల్లతప్ప వేరేదేనివలనను పోలగదు. ఇందుకు నాలుగువిరోధములుకలవు.

ప్రశ్న. నాల్గువిరోధములేవి?

ఉత్త. లయము, విక్షేపము, కాషాయము, రసాస్వాదము అనునవి.

ప్రశ్న. లయము యేమి?

ఉత్త. అఖండాకారవృత్తి మాయాగుణములతో గూడి అఖండవస్తువునందు చేరక నిద్రవచ్చుటే లయము.

ప్రశ్న. ఇందుకు నివృత్తి యేమనవలెను?

ఉత్త. ఊహాబుద్ధిచేత లయమును బోగొట్టి వృత్తిని నిర్మలము చేసి ప్రత్యే కాత్మాభిముఖముగా నిల్పవలయును.

ప్రశ్న. విక్షేపమనగా యేమి?

ఉత్త. అలాగున వృత్తి నిల్వనప్పుడు అఖండాకారవృత్తి రాజసగుణముతో సముచేత [illegible] విక్షేపము.

ప్రశ్న. ఇందుకు నివృత్తి యేమనవలెను?

ఉత్త. అఖండాకారవృత్తిచేత [illegible] వానిని ప్రత్యేకాత్మ [illegible].

ప్రశ్న. కాషాయమనగా నేది?

ఉత్త. అఖండాకారవృత్తియైనది రాజసతామసగుణములచేత [illegible] స్వరూపమైన పరతత్త్వములలో నంటక [illegible], స్తంభము వలె వృత్తి [illegible].

ప్రశ్న. ఇందుకు నివృత్తి యేమిగాను?

ఉత్త. [illegible]

ప్రశ్న. రసస్వాదమనగానేది?

ఉత్త. అఖండాకారవృత్తియైన తానునిల్చినచోటునయుండక పూర్వవాసనబలముచేత జగద్వికల్పమైన విషయరసమును భుజించుటకుపోవుటయే రసస్వాదము.

ప్రశ్న. ఇందుకు నివృత్తియెటువలెను?

ఉత్త. వైరాగ్యబుద్ధిచేత విషయములలో నభిముఖముపడిన వృత్తిని త్రిప్పి ప్రత్యేకాత్మాభిముఖముగా నిల్పవలయును. ఈవిరోధములుత ప్పమరియే విరోధములువచ్చినను ధ్యానసమాధులచేతనా విఘ్నములనుపోగొట్టి నిర్వికల్పసమాధిని అభ్యసించవలయును, విషయములలో నింద్రియములజొరనివ్వక మనోనిగ్రహముచేయువాడే ధీరుడు. అతడే తీవ్రతరమోక్షాపేక్షకుడున్ను సకల యిచ్ఛాయిచ్ఛ లేనివాడుగానుండును. వానినిదర్శించినమాత్రమే తాపత్రయాదిశోకమోహములంతయు దూరమైపోవును. పిదప సకలవిఘ్నములుపోగొట్టిరక్షించువాడుగానుండు పరమేశ్వరుడు అతనివద్ద యెల్లప్పుడును ఉన్మన్యుడుగానిల్చి అతనిచేతనర్చించబడి ప్రకాసించునుగనుక మోక్షాపేక్షకుడు సకలవిఘ్నములనువిడిచి ఈశ్వరుని పరముగానెంచి ఈశ్వరసహాయముచేత నిర్వికల్ప సమాధిచేయవలయును. ఇటువంటి రాజయోగియైనవాడు బహిరంతరములయందు స్వరూపముతప్ప అన్యములేని పరబ్రహ్మస్వరూపము తానై సకలకర్మలువిడిచి వూరకయుండును. ఇదియేముక్తిసాధన నిలకడ; దీనినివున్మన్యావస్థయని పెద్దలుచెప్పుదురు.

ప్రశ్న. ఉన్మన్యావస్థయేది?

ఉత్త. నిర్వికల్పముగానుండు ఆత్మవద్ద ఆత్మాకారముగానేకరూపముగా

నుండు అఖండాకారవృత్తి జ్ఞానమే ఉన్మన్యావస్థయని పెద్దలు చె
ప్పుదురు. ఈప్రకారము అద్వైతపరబ్రహ్మప్రకాశముచేత న
జ్ఞానాంధకారమున వృత్తిమైతానేపరబ్రహ్మసాక్షాత్కార స్వ
రూపమై ప్రకాసించునపుడు దేహేంద్రియాదులలో నేను నాది య
ని కలిగే హృదయగ్రంధియు స్వరూపమును తెలియకుండు నటుల
మరుగుపరచియుండిన సంశయములు సకలకర్మములు అజ్ఞానదుఃఖ
ము గనుక, దానినిమూలముతో నాశముచేసినవాడే బ్రహ్మవేత్త.
అతడే శ్రేష్ఠుడు, అతడే సకలబంధములనువిడిచినవాడు. ఈనిర్వి
కల్పసమాధిచేత ద్వైతభావములు లేశమయినను లేక విడువబడి
కేవల స్వరూపానంద మాత్రముగా నెరుకమరపులయిన త్రిపుటి
కనబడక యుండుటయే అపరోక్ష సాక్షాత్కారస్థితి. ఈస్వాను
భూతిమైన మధ్యస్థితిలో విషయములు లేవు. భుజించువాడు లేడుగ
నుక దీనినే ప్రతిజ్ఞానమని, పరజ్ఞానమని, స్వరూపజ్ఞానమని చెప్పుదురు.

ప్రశ్న. ఇంకయు పలువిధములుగా జెప్పబడు ముక్తినిశ్చయములు యేవి ?

ఉత్త. చలనములేక యుండుస్థళము ముక్తియనియు, మున్మలము వదలిన
స్థళమే ముక్తియనియు, జాగ్రాతీతమే ముక్తియనియు, తలంపులు లే
క పరమాణువుగానువిశేషప్రకాశముగానునిల్చిన స్థళమేముక్తియ
నియు, జాగ్రత్స్వప్న సుషుప్తిగడిచినస్థళమే ముక్తియనియు, శుద్ధ
త్రిపుటివదలినస్థళమేముక్తియనియు, కేవలమైన యెరుకమరపులు
లేనిస్థళమే ముక్తియనియు, మనోలయమైనస్థళమే ముక్తియనియు,
సుఖాతీతమేముక్తియనియు, కామము, క్రోధము, మత్సరయను త్రి
విధదుర్గుణములను వర్జించిన స్థళమే ముక్తియనియు, అనేకజ్ఞానశా
స్త్రములలో జెప్పబడుచున్నది. యివియంతయు అపరోక్షసా

క్షాత్కారానందానుభవమునకు సమముగానుండును. ఇదియు నుగాక వేద బాహ్యములైన యితరమతములలో స్త్రీసంయోగ మేము క్తియనియు, గంధములు అయిదు తెలుసుకొనుటయే ము క్తియనియు, త్రిగుణములు లయమౌటయే ము క్తియనియు, పా షాణముగానుండుటయే ము క్తియనియు, వివేకముగలుగుటయే ము క్తియనియు, జీవత్వము చెడుటయే ము క్తియనియు,అనేకవిధ ములుగా జెప్పుటంతయు ము క్తికాదని పెద్దలుజెప్పుదురు. అపరో క్షస్వరూప సాక్షాత్కారమైన బ్రహ్మానందపరవశముచేత స్వస్వరూ పవ్యాపకములో నేకభావముగా బాహ్యములోని కార్యములంత యువదలి నిశ్చలానందముగా నుండుటయే మానాతీతముగా ప్రబ కాసించు నిర్వికల్పమైన విదేహము క్తియని తెలుసుకొనవలయును. సిద్ధముమోక్షాపేక్ష కలిగిన అతితీవ్ర పక్వమైనవాడు నిష్కామ్య ముగా శివపుణ్యములు చేయుటవలన పక్వముకలిగి మలపరిపాక ముద్భవించి అందుచేత శ క్తినిపాదముకలిగి సద్గురుదర్శనాపే క్షకలుగునట్టికాలములో వానికి ప్రాణాధీనుడుగానుండు ఆనందా తీతమైన బ్రహ్మమేకృపచేత దృశ్యమై ఆచార్యమూ ర్తిగా విజయ ముచేసి బ్రహ్మోపదేశమైన జ్ఞానదీక్షనుచేసి జ్ఞానశాస్త్రార్థముల నుబోధించి కృపచేయును. దానినివిని మననముచేసి నిధిధ్యా సముపొంది జ్ఞాననిష్ఠతోగూడి నిర్వికల్పసమాధినిపొంది మోక్ష శాంతికలిగితాను పొందినపేరు ప్రపంచము పొందవలయునని ఇచ్ఛ తోడప్రపంచములో సదానిష్ఠ పరుడుగాను జీవన్ముక్తుడుగాను వ సియించివుండును. ఆమహానుభావునిచేత వెనుకయుండు ముము క్షులకు వుపదేశము మొదలైనదికలుగును. యిం దుకుసందేహము లేదని తెలుసుకొనవలెను.

ప్రశ్న. జ్ఞానచతుష్టయములు అనగా యేవి?

ఉత్త. అవి నిశ్చయజ్ఞానం, సమాధిజ్ఞానం, సహజజ్ఞానం, సాక్షాత్కార జ్ఞానం అని నాలుగువిధములు.

ప్రశ్న. నిశ్చయజ్ఞానమనగా నేమి?

ఉత్త. గురుముఖముగా ఉపనిషత్తులు వాక్యాలాగున వేదాంతములను తెలుసుకొనుట శ్రవణం. ఆలాగు శ్రవణం చేసిన పదార్థములను విక్షేపములు లేక పరిశోధించి మనస్సుకు తెచ్చుకొనివాచా ప్రసంగము చేయుటమననం. ఆలాగుమననమైన దానిని అసంభావన లేక నిశ్చయమైన పదార్థంతో నీనసి నిశ్చయముగలుగుటనిధిధ్యాసము. ఇవిఅన్ని చేరుటయే నిశ్చయజ్ఞానము.

ప్రశ్న. ఈమూడింటికి కలవిఘ్నములు యేవి?

ఉత్త. శ్రవణానికివిరుద్ధంఅశ్రద్ధ, మననానికి విరుద్ధం విచారములేనిది, నిధిధ్యాసమునకు విరుద్ధంనిశ్చయములేనిది.

ప్రశ్న. వీటికినివృత్తియెట్లు?

ఉత్త. అశ్రద్ధనివృత్తి ఆచార్యునివల్ల, అవిచారమునకు దేవోపాసనవల్ల, అనిశ్చయానకుసాదుసాంగత్యమువల్ల, యీమూడు కలిగినవాడే పరోక్షమైన నిశ్చయజ్ఞాని.

ప్రశ్న. సమాధిజ్ఞానమనగానేమి?

ఉత్త. త్వం, తత్, అసి, అది, నిజ అని అయిదుపదములు; వాటిలోఒక్కొక్కపదానికి కేవలం, సకలం, శుద్ధం, అనిమూడు అవస్థలుగలవు, వాటిలోఒక్కొక్కదానికి మూడు మూడుఅవస్తలుమొత్తం తొమ్మిది. అవిమూడుకలుపుకొనగా పంధ్రెండు అవస్తలు గనుకఅయిదుపదములకు అవస్తలుఅరవై.

ప్రశ్న. త్వంపదములో మూడుఅవస్థలుయేవి?

ఉత్త. మనోనాశ అంధకారమే కేవలం, మనోనాశ చంచలమే త్వంపదస కలం, ఈ రెంటినియెరిగే యెరుకే త్వంపదశుద్ధం.

ప్రశ్న. త్వంపద కేవలములో మూడుఅవస్థలుయేవి?

ఉత్త. అంధకారం, తానుగానుండుటయే త్వంపదమైన కేవలజాగ్రము, అంధకారమువిడిచియుండుటయే త్వంపద కేవలస్వప్నం, అంధకారలయమే త్వంపద కేవలసుషుప్తి.

ప్రశ్న. త్వంపదసకలములో మూడవస్థలుయేవి ?

ఉత్త. చిత్తచంచలనము తానుగానుండడమే త్వంపదసకలజాగ్రం, చిత్తచంచలనము విడిచియుండినదే త్వంపదసకలస్వప్నం, చిత్తచంచలనములయమైనదే త్వంపదసకలసుషుప్తి.

ప్రశ్న. త్వంపదశుద్ధములో మూడవస్థలుయేవి?

ఉత్త. జీవుడుతానుగానుండుటయే త్వంపదశుద్ధజాగ్రం, జీవునివిడిచియుండుటయేత్వంపదశుద్ధస్వప్నం, జీవత్వలయమే త్వంపదశుద్ధసుషుప్తి.

ప్రశ్న. తత్ పదములో మూడుఅవస్థలుయేవి?

ఉత్త. మాయాంధకారమే తత్పద కేవలం, సర్వజ్ఞత్వసామర్థ్యమేతత్పద సకలం, బ్రహ్మస్వరూపమేతత్పదశుద్ధం.

ప్రశ్న. తత్పద కేవలములో మూడవస్థలుయేవి?

ఉత్త. మాయాంధకారము తానుగానుండడమే తత్పద కేవలజాగ్రం, ఆ మాయాంధకారమువిడిచి యుండుటయేతత్పద కేవలస్వప్నం, మాయాంధకారలయమే తత్పద కేవలసుషుప్తి.

ప్రశ్న. తత్పదసకలములో మూడవస్థలుయేవి?

ఉత్త. సర్వజ్ఞత్వ సామర్థ్యంతానైనదే తత్పదసకలజాగ్రం, సర్వజ్ఞత్వసా

ర్వజ్ఞత్వమువిడిచినదే తత్పదసకలస్వప్నం, సర్వజ్ఞత్వలయమేతత్పదసకలసుషుప్తి.

ప్రశ్న. తత్పదశుద్ధములో మూడవస్తలు యేవి?

ఉత్త. ఈశ్వరత్వము తానైనదేతత్పదశుద్ధజాగ్రం, ఈశ్వరత్వమువిడిచినదేతత్పదశుద్ధస్వప్నం, ఈశ్వరత్వములయమేతత్పదసకలసుషుప్తి.

ప్రశ్న. అసిపదములో మూడవస్తలు యేవి?

ఉత్త. ఆనందపరవశమే అసిపదకేవలం, చిత్ రూపవిలాసమే అసిపదసకలం, సర్వసాక్షియే అసిపదశుద్ధం.

ప్రశ్న. అసిపదకేవలములో మూడవస్తలు యేవి?

ఉత్త. ఆనందపరవశము తానుగానుండడమే అసిపదకేవలజాగ్రం, ఆనందపరవశమువిడిచియుండడమేఅసిపదకేవలస్వప్నం, ఆనందపరవశలయమే అసిపదకేవలసుషుప్తి.

పశ్న. అసిపదసకలములో మూడవస్తలు యేవి?

ఉత్త. చిద్ రూపవిలాసము తానుగానుండడమే అసిపదసకలజాగ్రం, చిద్ రూపవిలాసము విడిచియుండడమేఅసిపదసకలస్వప్నం, చిద్ రూపవిలాసలయమే అసిపదసకలసుషుప్తి.

ప్రశ్న. అసిపదశుద్ధములో మూడవస్తలు యేవి?

ఉత్త. పరబ్రహ్మముతాననేదే అసిపదశుద్ధజాగ్రం, పరబ్రహ్మమువిడిచియుండునదే అసిపదశుద్ధస్వప్నం, పరబ్రహ్మములయమే అసిపదశుద్ధసుషుప్తి.

ప్రశ్న. అదిపదములో మూడవస్తలు యేవి?

ఉత్త. స్వభావమే కేవలము, సర్వశూన్య నిరాలంబమే సకలం అతీతసాక్షియే శుద్ధం.

ప్రశ్న. ఆదిపద కేవలములో మూడవస్తలుయేవి ?

ఉత్త. స్వభావముతానైనదే ఆదిపద కేవల జాగ్రం, స్వభావము విడిచినదే ఆదిపద కేవలస్వప్నం, స్వభావలయమే ఆదిపద కేవల సుషుప్తి.

ప్రశ్న. ఆదిపదసకలములో మూడవస్తలుయేవి ?

ఉత్త. సర్వశూన్యనిరాలంబము తానుగానుండుటయేఆదిపదసకలజాగ్రం, సర్వశూన్య నిరాలంబము విడిచియుండునదేఆదిపదసకలస్వప్నం, సర్వశూన్య నిరాలంబలయమే ఆదిపద సకలసుషుప్తి.

ప్రశ్న. ఆదిపద శుద్ధములో మూడవస్తలుయేవి?

ఉత్త. సచ్చిదానంద రహితముతాననేదిఆదిపదశుద్ధజాగ్రం, సచ్చిదానంద రహితమువిడిచియుండునదే ఆదిపదశుద్ధస్వప్నం, సచ్చిదానంద రహితలయమే ఆదిపదశుద్ధ సుషుప్తి.

ప్రశ్న నిజపదములో మూడవస్తలుయేవి?

ఉత్త. ముగింపే కేవలం, యదార్థఅనుభవమేసకలం, మౌనమేశుద్ధం.

ప్రశ్న. నిజపద కేవలములో మూడవస్తలుయేవి ?

ఉత్త. ముగింపుతానైనదే నిజపద కేవలజాగ్రం, ముగింపువిడిచి యుండినదేనిజపద కేవలస్వప్నం, ముగింపులయమే నిజపద కేవలసుషుప్తి.

ప్రశ్న. నిజపదసకలములో మూడవస్తలుయేవి ?

ఉత్త. యదార్థఅనుభవం తానుగానుండుటయే నిజపదసకలజాగ్రం, యదార్థఅనుభవము విడిచియుండుటయే నిజపదసకలస్వప్నం, యదార్థఅనుభవలయమే నిజపదసకలసుషుప్తి.

ప్రశ్న. నిజపదశుద్ధములో మూడవస్తలుయేవి ?

ఉత్త. మౌనముతానైనదే నిజపదశుద్ధజాగ్రం, మౌనమువిడిచియుండునదే నిజపదశుద్ధస్వప్నం, మౌనములయమే నిజపదశుద్ధసుషుప్తి.

పదములు అయిదింటికి అవస్తలు అరవై.

ప్రశ్న. సమాధిజ్ఞానములో త్వంపదదృష్టాంత మేది ?

ఉత్త. త్వంపదవాచ్యార్థములైన స్థూలశరీరాది త్రయములున్ను, జీవుడున్ను నిషిద్ధజేసి లక్ష్యార్థమైనసాక్షియే తానుదీనికిదశమువు దృష్టాంతము.

ప్రశ్న. తత్పదదృష్టాంత మేది ?

ఉత్త. తత్పదవాచ్యార్థములైనవిరాట్, హిరణ్యగర్భ, మాయయైన శరీరత్రయములును ఈశ్వరుడున్ను విడిచి వీటికి లక్ష్యార్థమైన బ్రహ్మమే తాను దీనికి దృష్టాంతము రజ్జు, సర్పము.

ప్రశ్న. అసిపదదృష్టాంత మేది ?

ఉత్త. అసిపదవాచ్యార్థములైన సచ్చిదానంద వుపాధిత్రయమున్ను, పరబ్రహ్మమునువిడిచి లక్ష్యార్థమైన సర్వసాక్షియేతాను. ఇందుకుజాతి, వ్యాప్తి, దృష్టాంతము.

ప్రశ్న. అదిపదదృష్టాంత మేది ?

ఉత్త. అదిపదవాచ్యార్థములయినశుద్ధం, శూన్యం, స్వభావం, యీత్రయమున్ను విడిచి లక్ష్యార్థఅతీతసాక్షియేతానుగానుండుట దీనికినానామదృష్టాంతము.

ప్రశ్న. నిజపదమునకు దృష్టాంత మేది ?

ఉత్త. నిజపదవాచ్యార్థములైనయథార్థం, రహస్యం, ముగింపు, ఈత్రయమువిడిచి లక్ష్యార్థమైన మౌనముగానుండుట దీనికియథార్థం దృష్టాంతము.

ప్రశ్న. సహజజ్ఞానం అనగానేమి ?

ఉత్త. ఒకవిషయాన్ని బహిర్ముఖమందును, అంతర్ముఖమందున్ను, విశేషమోహములో అనుభవించేటప్పుడు మహాభయము చెందుటాల

మందును తనయొక్క స్వానుభూతి వినువకుండుట సహజజ్ఞానం. అదియేలాగంటె, అతీతమైనయీజ్ఞానమేబహిర్ముఖముగా మాన ముగానుండేకాలమందు మానజ్ఞానమనిన్ని, రహస్యముతో చేరేటప్పుడు రహస్యజ్ఞానమనిన్ని, యదార్థం చేరేకాలములో యదార్థ జ్ఞానమనిన్ని, అతీతముతో చేరేటప్పుడు అతీతజ్ఞానమనిన్ని, యిటువంటిజ్ఞానం యెప్పుడున్ను తననువిడచియుండనందున యిదియే స్థిరజ్ఞానమని శ్రీదక్షిణామూర్తి సనకాదులకువుపదేశించి, చిన్ముద్రనుజూపి కటాక్షమొసగెను. ఆలాగున ఓయీ నైమిషారణ్యమందునుండు ఋషులుజ్ఞానమునుజూచి యీజ్ఞానోపదేశమును క్రమముగాపొందిన శిష్యునికిజ్ఞానియనిజెప్పిరి గనుక ఈజ్ఞానమే సహజజ్ఞానము.

ప్రశ్న. సాక్షాత్కార జ్ఞానమనగానేమి?

ఉత్త. సర్వోదయములుగా వుదయాస్తమానరహితముగ నిత్యప్రకాశమై అసంభావన విపరీతభావనలేక నిత్యనిరతిశయ సుఖముగాప్రకాశించును. దీనిలో నిశ్చయజ్ఞానమువల్ల సత్తునుమూసే ఆవరణాన్ని, సమాధిజ్ఞానమువల్ల చిత్తునుమూసే ఆవరణమున్ను, సహజజ్ఞానమువల్ల ఆనందమునుమూసే ఆవరణమున్ను చెడిపోవును. ఈరామక్క ఆనందం వుదయమయిగాకనుండును. సాక్షాత్కారదశలో యెప్పుడున్ను వదలక నిత్యానందం గంభీరముగానుండును. అదియేలాగంటె మిక్కిలిదరిద్రునకు రాజ్యాధికారమువస్తే యెవ్విధముగాసంతోషపడునో నవ్విధముగానున్ను, గుడ్డివానికి కండ్లువస్తే నెవ్విధముగాసంతోషపడునో నవ్విధముగానున్ను, వుత్తమస్త్రీకి భర్తవస్తే నెవ్విధముగాసంతోషపడునో నవ్విధముగానున్ను, నీటి

లోమునిగెడి యోడదరిజేరగా వాటిలోనుండువారు నెవ్విధము గా సంతోషపడుదురో నవ్విధముగానున్ను, వుపాసనునికి యిష్టదే వత ప్రసన్నమయితే యెంతసంతోషపడునో నవ్విధముగానున్ను వుండును.

ప్రశ్న. త్వంపద వాచ్యమునుదీసి లక్షమయిన సాక్షిజ్ఞానమొకటి వుంటే చాలదా?

ఉత్త. చాలదు. యెందుకనగా అఖండజ్ఞానంసిద్ధించదు. దృక్కు అంతదృ శ్యముగాజూచుటవల్ల తత్పదము తెలుసుకోవలెను.

ప్రశ్న. తత్పదవాచ్యార్థమునుదీసి లక్షమైనబ్రహ్మంప్రకాసిస్తేచాలదా?

ఉత్త. చాలదు. యెందుకంటే బ్రహ్మనికి సచ్చిదానంద లక్షమువుండుట వల్ల లక్షణాన్ని విడిచి లక్షవస్తువును దెలియవలెనుగనుక అసిపదము ను దెలుసుకోవలెను.

ప్రశ్న. అసిపదవాచ్యాన్ని విడిచి లక్షమయిన సర్వసాక్షిజ్ఞానం ప్రకాసిస్తే చాలదా?

ఉత్త. చాలదు. యెందుకంటే స్వయం అనేపేరుసచ్చిదానంద స్వరూప మునకునువున్నదిగనుక దీనికి సాక్షిగానుండుటవల్లనున్ను, తెలును కానే దీన్ని తెలుసుకోబడేదిన్ని వుండుటవల్ల అదిపదాన్ని తెలుసు కోవలెను.

ప్రశ్న. అదిపదవాచ్యాన్ని దీసి లక్షమయిన అతీతసాక్షిప్రకాసిస్తువుంటే చాలదా?

ఉత్త. చాలదు. యెందుకంటే యీ అతీతసాక్షి శూన్యమువుటవల్ల యిది బుద్ధి మాత్రమైన శూన్యవాదము అవుటవల్ల నిజపదం తెలుసుకోవలెను.

ప్రశ్న. నిజపదవాచ్యాన్ని విడిచి మహాసము ప్రకాసిస్తువుంటే చాలదా?

ఉత్త. చాలదు. యెందుకంటే మౌనముమహాత్మ్యమవుటవల్ల మహాత్మ్యములోవస్తునిర్ణయము లేనందును మౌనాతీతమేవస్తువు అని కల్యాణసంభవరహస్యబోధ చెప్పుటవల్ల మౌనాతీతవస్తువును తెలుసుకోనవలయును. అదియెట్లంటే మౌనాన్ని దెలిసి దానివిడిచినవాడు తానుగదా తానేతానైనజ్ఞానస్వరూపము; అది సర్వానికిన్ని విలక్షణముగానుండవచ్చును. ముందుచెప్పినప్రకారం సకలవ్యాపారముచేసినను చేసును. యేకాలములో తలచినను యీవస్తువును విడిచి యితరవస్తువులను కనుపడకుండా యెప్పుడున్ను విడిచియుండుట వస్తువుగాక వుండుటవల్ల యిది వేదసమ్మతం. విలక్షణముగావుండుట వల్ల ఆగమసమ్మతం అయినప్పుడు యిటువంటిస్థితి వేదాగమ సమ్మతమని తెలుసుకోసుము. యిది సమాప్తము.

ప్రశ్న. వైరాగ్యత్రయమనగానేమి?

ఉత్త. మందవైరాగ్యము, తీవ్రవైరాగ్యము, తీవ్రతరవైరాగ్యము అని మూడువిధములు?

ప్రశ్న. మందవైరాగ్యమనగానేమి?

ఉత్త. గృహకృత్యములలోవుండి వాటికుండావచ్చేటటువంటి కష్టములయందు విసుగుజెంది సన్యాసముపుచ్చుకొనుట. ఈ సన్యాసము వల్ల జ్ఞానముకుదరదుగనుక యిదివ్యర్థము.

ప్రశ్న. తీవ్రవైరాగ్యమనగానేమి?

ఉత్త. శరీరమువుండేవరకు సంసారమున్ను వాటితోచేరిన వ్యాపారాదులున్ను బొత్తిగా విడుచుట.

ప్రశ్న. తీవ్రతరవైరాగ్యమనగానేమి?

ఉత్త. బ్రాహ్మణులు చెప్పిన కర్మకాండమంతయు కల్పితమనిన్ని ప్రపంచము మిథ్యయనిన్ని కామితార్థప్రదవృక్షయిదియన్నియు వమనాన్నమూత్రపురీషాదులవలెవిడుచుట.

ప్రశ్న. తీవ్రవైరాగ్యములోగల యిద్దరుసన్న్యాసులెవరు?

ఉత్త. కుటీచకసన్న్యాసి, ప్రకూతుకసన్న్యాసియను వారలు.

ప్రశ్న. కుటీచకసన్న్యాసి, యనగానేమి?

ఉత్త. దేహబలముడిగిసంసారముచెయ్యజాలక ఒకచోటునే వుండుటయే కుటీచకసన్న్యాసి.

ప్రశ్న. ప్రకూతుకసన్న్యాసియనగానేమి?

ఉత్త. దేహబలముదార్ఢ్యముగాగలిగి దేశములున్ను తీర్థయాత్రలున్ను తిరిగేవాడు ప్రకూతుకసన్న్యాసి.

ప్రశ్న. తీవ్రతరవైరాగ్యములోగల యిద్దరుసన్న్యాసులెవరు?

ఉత్త. హంససన్న్యాసి, పరమహంససన్న్యాసియనువారలు.

ప్రశ్న. హంససన్న్యాసియనగానేమి?

ఉత్త. ఈసన్న్యాసికి ఈలోకములోముక్తిలేదు. సత్యలోకములో ముక్తి యున్నదని పెద్దలు చెప్పుదురు.

ప్రశ్న. పరమహంస సన్న్యాసియనగానేమి?

ఉత్త. ఈలోకములోనే ఈసన్న్యాసికిజ్ఞానోదయమై ముక్తికలుగుతున్నదని పెద్దలు చెప్పుచున్నారు.

ప్రశ్న. పరమహంససన్న్యాసులు యెన్నివిధములు, వారెవరు?

ఉత్త. జిజ్ఞాసి, సుజ్ఞాని అని రెండువిధములు. ఈజిజ్ఞాసి మొదట ముముక్షువుల కధికారియనిపించుకొనును, సుజ్ఞాని, జీవన్ముక్తినిబొంది పరిశుద్ధప్రకాశుడైన పెద్దజిజ్ఞాసిసంసారమువిడిచినదైననుయుండురు లేక బ్రాహ్మణుడుగానున్ను, క్షత్రియుడుగానున్ను, వైశ్యుడుగానున్ను, శూద్రుడుగానున్ను, మ్లేచ్ఛుడుగానున్ను, స్వపచుడుగానున్ను, చండాలుడుగానున్ననైన యిన్ని విధములగు జాతులలోనైనయుండురు. ఈస్థితియంతటికి వైరాగ్యమువల్ల గలిగే శాంతమే కారణము గనుక యితరముకాదు

నిర్వాణప్రకరణము సంపూర్ణము.

కైవల్యనవనీతసారసంగ్రహము సమాప్తి.